



# సూర్య
జాతీయ తెలుగు దినపత్రిక
తెలుగు

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | ఆదివారం 23 ఫిబ్రవరి, 2025 | సంపుటి : 04 / సంచిక : 22/ పేజీలు : 8 / వెల : రూ.5/-




యావద్దేశం... ఒకే సమయం



## పూర్తి సహకారం అందిస్తాం..

### సురక్షితంగా తీసుకురండి..
### సీఎం రేవంత్‌కు ప్రధాని మోదీ ఫోన్..!

శ్రీశైలం ఎడమగట్టు కాలువ సొరంగం పనుల్లో అపశ్రుతి చేసుకుంది. టన్నెల్ పైభాగం ఒక్కసారిగా కృంగిపోయింది. ఈ ఘటనపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆరా తీశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఫోన్ చేశారు. SLBC లో ప్రమాదం ఎలా జరిగింది? ఆ సమయంలో టన్నెల్‌లో ఉన్న కార్మికులు ఎందరు? అందులో చిక్కుకుపో యిన వారెందరు? అడిగి తెలుసుకున్నారు.

శ్రీశైలం ఎడమగట్టు కాలువ సొరంగం పనుల్లో అపశ్రుతి చేసుకుంది. టన్నెల్ పైభాగం ఒక్కసారిగా కృంగిపోయింది. నాగర్ కర్నూల్ జిల్లా దోమలపెంట సమీపంలో ఎడమవైపు సొరంగం 14 కిలోమీటర్ దగ్గర ఈ ప్రమాదం జరిగింది. 42 మంది కార్మికులను సురక్షితంగా బయటకు రాగా.. 13 మందికి గాయాలయ్యాయి. మరో 8 మంది లోపల చిక్కుకున్నారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో జరిగిన ప్రమాదంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆరా తీశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రధాని మోదీ ఫోన్ చేసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. జరిగిన ఘటనకు సంబంధించి పూర్తి ..2వ పేజీలో

## అమరావతి ఓఆర్ఆర్ నిర్మాణంలో కీలక అడుగు

రాజధాని అమరావతికి వడ్డాణంలా భాసిల్లే.. మధ్య కోస్తా ప్రాంత సమగ్ర అభివృద్ధికి దోహదం చేసే అమరావతి ఔటర్ రింగ్‌రోడ్డు (ఓఆర్ఆర్) నిర్మాణం దిశగా కీలక ముందడుగు పడింది.

- ఐదు జిల్లాల్లో భూసేకరణ అధికారుల నియామకం
- 189.9 కి.మీ. పొడవున ఓఆర్ఆర్
- 23 మండలాలు.. 121 గ్రామాల మీదుగా నిర్మాణం
- రెండు అనుసంధాన రహదారులు కూడా..



**అమరావతి:** రాజధాని అమరావతికి వడ్డాణంలా భాసిల్లే.. మధ్య కోస్తా ప్రాంత సమగ్ర అభివృద్ధికి దోహదం చేసే అమరావతి ఔటర్ రింగ్‌రోడ్డు (ఓఆర్ఆర్) నిర్మాణం దిశగా కీలక ముందడుగు పడింది. ఓఆర్ఆర్ భూసేకరణ అధికారులుగా ఐదు జిల్లాలకు ఐదుగురు సంయుక్త కలెక్టర్లను ప్రభుత్వం నియమించింది. కృష్ణా, ఎన్టీఆర్, పల్నాడు, గుంటూరు, ఏలూరు జిల్లాల్లోని 23 మండలాల్లో, 121 గ్రామాల మీదుగా ఓఆర్ఆర్ వెళుతోంది. దీని మొత్తం పొడవు 189.9 కిలోమీటర్లు. ప్రస్తుతం ఉన్న కోల్‌కతా– చెన్నై జాతీయరహదారి నుంచి ఓఆర్ఆర్‌కి దక్షిణం, తూర్పు దిశల మధ్యలో రెండు అనుసంధాన రహదారులను నిర్మించను న్నా రు. 189.9 కి.మీ. ఓఆర్ఆర్‌కు ఇటీవల ఆమోదం తెలిపిన ఎలైన్‌మెంట్ అప్రూవల్ కమిటీ.. విజయవాడ తూర్పు బైపాస్ అవసరం లేదని తేల్చేసింది. దానికి ప్రత్యామ్నాయంగా రెండు లింక్ రోడ్ల నిర్మాణానికి అవకాశం కల్పించింది. హైదరాబాద్‌లో గచ్చిబౌలి వైపు నుంచి ఓఆర్ఆర్‌కి అనుసంధానం ఉన్నట్లే.. చెన్నై– కోల్‌కతా జాతీయ రహదారిలో విజయవాడ బైపాస్ మొదలయ్యే కాజ నుంచి తెనాలి సమీపంలోని నందివెలుగు వరకు 17 కి.మీ. మేర ఆరు వరుసల అనుసంధాన రహదారిని నిర్మించను న్నారు. దీని కోసం మూడు ఎలైన్‌మెంట్లను ఎన్‌హెచ్‌ఏఐ సిద్ధం చేసి, రాష్ట్ర ప్రభుత్వానికి పంపింది. గుంటూరు బైపాస్‌లో బుడంపాడు నుంచి నారాకోడూరు వద్ద ఓఆర్ఆర్ వరకు నాలుగు వరుసలుగా రహదారిని విస్తరిస్తారు. దీనికి మూడు ఎలైన్‌మెంట్లు సిద్ధం చేశారు.

**తదుపరి కార్యాచరణ ఏంటి?...** ఎన్‌హెచ్‌ఏఐ నుంచి వెళ్లిన ఓఆర్ఆర్ ఎలైన్‌మెంట్‌లో స్వల్ప మార్పుచేర్పులతో కూడిన ప్రతిపాదన, రెండు లింక్‌రోడ్ల ఎలైన్‌మెంట్‌ల ప్రతిపాదనలకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపాక, వాటిని కేంద్ర రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ (మోర్త్)కు పంపిస్తారు. అక్కడ తుది ఆమోదం తెలుపుతారు. ఓఆర్ఆర్ భూసేకరణకు సర్వే నంబర్ల వారీగా నోటిఫికేషన్ జారీచేస్తారు. 21 రోజులు గడువిచ్చి, అభ్యంతరాలు తెలిపిన వారితో జేసీ.. సమావేశాలు నిర్వహించి వారి వినతులు వింటారు. వాటిని జేసీ, ఎన్‌హెచ్‌ఏఐ స్థాయిలో పరిష్కరిస్తారు. అదే సమయంలో క్షేత్రస్థాయిలో జాయింట్ మెజర్‌మెంట్ సర్వే చేసి, పెగ్ మార్కింగ్ వేస్తారు. జేసీ వద్ద అభ్యంతరాలన్నీ పరిష్కారమయ్యాక 3డి నోటిఫికేషన్ జారీచేస్తారు. అంటే ఆయా సర్వే నంబర్లలో భూములు కేంద్రం అధీనంలోకి వెళ్లినట్లవుతుంది. ఆ తర్వాత 3జి3 నోటిఫికేషన్ ఇస్తారు. పరిహారం ఇచ్చేందుకు అవార్డు జారీచేస్తారు. ఏ సర్వే నంబరులో ఎంత భూమి ఉంది, ఎన్ని నిర్మాణాలున్నాయి, వాటి యజమాని ఎవరనేది అందులో ఉంటుంది. ..2వ పేజీలో



## ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు వైద్య పరీక్షలు..

### సయాటికాతో బాధపడుతున్న పవన్ కళ్యాణ్...
### అసెంబ్లీ సమావేశాలకు హాజరవుతారా?

పవన్ కళ్యాణ్ హైదరాబాద్‌లోని అపోలో ఆసుపత్రిలో వైద్య పరీక్షలు చేయించుకున్నారు. రాష్ట్ర రాజకీయాల్లో పవన్ కళ్యాణ్ కీలక పాత్ర పోషిస్తున్నందున, ఆయన ఆరోగ్య పరిస్థితిపై అందరి దృష్టి ఉంది. బడ్జెట్ సమావేశాల్లో ఆయన పాల్గొంటారని జనసేన పార్టీ కార్యాలయం ప్రకటించడం ఆయన అభిమానులకు కొంత ఊరట. పవన్ కళ్యాణ్ ఆరోగ్యం త్వరగా మెరుగుపడాలని అందరూ ఆకాంక్షిస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ హైదరాబాద్‌లోని అపోలో ఆసుపత్రిలో వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా, స్కానింగ్, సంబంధిత పరీక్షలు నిర్వహించగా, వైద్యులు కొన్ని సూచనలు చేశారు. మరికొన్ని వైద్య పరీక్షలు ..2వ పేజీలో



## రసవత్తరంగా మారిన ఎమ్మెల్సీ ఎన్నికలు..

### నువ్వా నేనా అంటున్న ఉపాధ్యాయ సంఘాలు

ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు ఆసక్తిగా మారాయి. మరి కొద్దిరోజుల్లో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలను అభ్యర్థులు ఎవరికి వారే ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. ఉపాధ్యాయ సంఘాలు సైతం తాము మద్దతిచ్చే అభ్యర్థుల తరపున ప్రచారం చేస్తున్నాయి. గతం కంటే ఈసారి ఓటర్ల సంఖ్య కూడా పెరిగారు. పోటీ చేస్తున్నవారి సంఖ్య కూడా పెరిగింది. దీంతో మొదటి ప్రాధాన్యత ఓటుపైనే అందరూ తమ దృష్టి సారిస్తున్నారు. పోటీ చేసిన వారికి మొత్తం పోలైన ఓట్లలో కనీసం 50 శాతం ఓట్లు రావాలి. లేకుంటే 2వ ప్రాధాన్యత ఓటుకు ఎంతో ప్రాధాన్యత ఉంటుంది. మద్దతు ఇవ్వని వారిని కూడా పోటీలో ఉన్నవారు రెండో ప్రాధాన్యత ఓటు వేయాలని అభ్యర్థిస్తున్నారు.

ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొత్తం పది మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. అయితే వారిలో ప్రధాన పోటీ మాత్రం పీడీఎఫ్ అభ్యర్థి కోరెడ్ల విజయ గౌరి, పీఆర్టీయూ అభ్యర్థి గాదె శ్రీనివాసులు నాయుడు, ఏపీటీఎఫ్ బలపరుస్తున్న అభ్యర్థి ప్రస్తుత ఎమ్మెల్సీ పాకలపాటి రఘువర్మల మధ్య కనిపిస్తుంది. విజయగౌరికి ఉత్తరాంధ్రలో బలమైన యూటిఎఫ్ సంఘాలు మద్దతు తెలిపాయి. ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోరు ముగ్గురు ప్రధాన అభ్యర్థుల మధ్యే సాగుతుందన్న ప్రచారంతో శ్రీకాకుళం జిల్లాకు ..2వ పేజీలో

## నేడు యథావిధిగా... గ్రూప్-2 మెయిన్స్

రాష్ట్రంలో ఆదివారం జరిగే గ్రూప్-2 ప్రధాన పరీక్షను వాయిదా వేయాలని కూటమి ప్రభుత్వం సూచించినా ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ మాత్రం యథావిధిగా పరీక్ష నిర్వహించేందుకే మొగ్గుచూపింది.

- వాయిదా వేయాలని ప్రభుత్వం లేఖ
- అలా చేస్తే ఎన్నికల కోడ్ ఉల్లంఘనే అన్న ఏపీపీఎస్సీ
- పలు ప్రాంతాల్లో అభ్యర్థుల ఆందోళన

**అమరావతి:** రాష్ట్రంలో ఆదివారం జరిగే గ్రూప్–2 ప్రధాన పరీక్షను వాయిదా వేయాలని కూటమి ప్రభుత్వం సూచించినా ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ మాత్రం యథావిధిగా పరీక్ష నిర్వహించేందుకే మొగ్గుచూపింది. అందుకు ఏర్పాట్లు పూర్తిచేసింది. పరీక్ష నిర్వహణ అభ్యర్థులకు శ్రేయస్కరం కాదని, హైకోర్టులో కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయాల్సినందున వాయిదా వేయాలని ఏపీపీఎస్సీ కార్యదర్శికి సాధారణ పరిపాలన శాఖ లేఖ రాసింది. పరీక్ష రాసే అభ్యర్థులు డిగ్రీ పూర్తిచేసిన వారని, వాయిదా వేస్తే అది శాసనమండలి ఎన్నికల కోడ్ ఉల్లంఘన కిందకు వస్తుందని ఏపీపీఎస్సీ కార్యదర్శి శనివారం సాయంత్రం ప్రభుత్వానికి లేఖ రాశారు. శాసనమండలి ఎన్నికలు నిర్వహించే కేంద్ర ఎన్నికల సంఘం పరిధిలోనే ఏపీపీఎస్సీ ఉన్న విషయాన్ని అందులో గుర్తుచేశారు. వాయిదా నిర్ణయం డిగ్రీ పూర్తిచేసిన అభ్యర్థులను ప్రభావితం చేస్తుందన్న విషయాన్ని అందులో పేర్కొన్నారు. అయితే ఏపీపీఎస్సీ వైఖరి పట్ల కొందరు అభ్యర్థులు మండిపడుతున్నారు.

**పరీక్ష నిర్వహణ... అభ్యర్థుల ప్రయోజనాలకు శ్రేయస్కరం కాదు..** అభ్యర్థుల ఆందోళనను పరిగణనలోకి తీసుకున్న ప్రభుత్వం ఏపీపీఎస్సీ కార్యదర్శికి శుక్రవారం రాత్రి లేఖ రాసింది. 'ప్రధాన వ్యాజ్యాలపై పదిరోజుల్లో కౌంటర్ దాఖలు చేయాలని ఈ నెల 20న హైకోర్టు ఉత్తర్వులిచ్చింది. పిటిషనర్లు లేవనెత్తిన అంశాలను ప్రభుత్వం పరిశీలించాలి. హైకోర్టులో కౌంటర్ వేయకముందే పరీక్ష నిర్వహించడం అభ్యర్థుల ప్రయోజనాలకు శ్రేయస్కరం కాదు. ఈ పరిస్థితుల్లో గ్రూప్–2 ప్రధాన పరీక్షను వాయిదా వేయాలి. ఈలోగా హైకోర్టు ఆదేశాల మేరకు కౌంటర్ అఫిడవిట్ దాఖలుచేస్తాం' అని లేఖలో సాధారణ పరిపాలన శాఖ ముఖ్యకార్యదర్శి పేర్కొన్నారు.

**175 కేంద్రాల్లో ప్రధాన పరీక్ష..**



రాష్ట్రవ్యాప్తంగా 175 కేంద్రాల్లో ఆదివారం గ్రూప్–2 ప్రధాన పరీక్ష జరగనుంది. ప్రిలిమ్స్ ద్వారా 92,250 మంది ప్రధాన పరీక్ష రాసేందుకు అర్హత సాధించారు. ఉదయం పేపర్–1, మధ్యాహ్నం పేపర్–2 పరీక్షలు ఉంటాయి. పరీక్ష తేదీని వాయిదా వేసినట్లు సామాజిక మాధ్యమాల్లో జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని ఏపీపీఎస్సీ ఖండించింది. దీనిపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు కమిషన్ కార్యదర్శి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు.

**నోటిఫికేషన్‌లో రోస్టర్ పాయింట్ల ప్రస్తావనే లేదు: ఏపీపీఎస్సీ...** ఆదివారం నిర్వహించనున్న గ్రూప్–2 ప్రధాన పరీక్షను వాయిదా వేయాలని సాధారణ పరిపాలనశాఖ రాసిన లేఖకు ఏపీపీఎస్సీ కార్యదర్శి (ఎఫ్ఏసీ) నర్సింహమూర్తి శనివారం సమాధానం రాశారు. అందులోని వివరాలు.. గ్రూప్ 2 ప్రధాన పరీక్ష ఇప్పటికే ఓసారి వాయిదా పడింది. ఇప్పుడు పరీక్ష వాయిదా వేయాలని కోరుతున్నవారిలో చాలామంది ప్రధాన పరీక్షకు అర్హత ..2వ పేజీలో

# అమరావతి ఓఆర్ఆర్ నిర్మాణంలో కీలక అడుగు

**(మొదటిపేజి తరువాయి)** అనంతరం భూసేకరణ నిధుల కోసం ఆ వివరాలు ఎన్‌హెచ్‌ఏఐకి పంపుతారు. ఆ సొమ్మును ఎన్‌హెచ్‌ఏఐ అందజేస్తే.. భూ యజమానులకు ఆన్‌లైన్‌లో చెల్లిస్తారు. తర్వాత భూములను జేసీ తమ ఆధీనంలోకి తీసుకొని, ఎన్‌హెచ్‌ఏఐ పేరిట మ్యుటేషన్ చేస్తారు. భూసేకరణ ప్రక్రియ జరుగుతుండగానే.. డీపీఆర్ సిద్ధం చేస్తూ, మరోవైపు వివిధ అనుమతులను ఎన్‌హెచ్‌ఏఐ ఇంజినీర్లు తీసుకోనున్నారు.

**ఓఆర్ఆర్ వెళ్లే జిల్లాలు, మండలాలు, గ్రామాలు.. ఎన్టీఆర్ జిల్లాలో..** కంచికచర్ల మండలంలోని కంచికచర్ల, పెరెకలపాడు, గొట్టుముక్కల, మున్నలూరు, మొగులూరు, కునికినపాడు వీరులపాడు మండలంలోని పొన్నవరం, జగన్నాథపురం, జుజ్జూరు, చెన్నారావుపాలెం, తిమ్మాపురం, గూడెం మాధవరం, అల్లూరు, నరసింహారావుపాలెం.. జి.కొండూరు మండలంలోని జి.కొండూరు, కుంటముక్కల, దుగ్గిరాలపాడు, పెట్రంపాడు, గంగినేనిపాలెం, నందిగామ, కోడూరు మైలవరం మండలంలోని మైలవరం, పొందుగుల, గణపవరం

**ఏలూరు జిల్లాలో..** ఆగిరిపల్లి మండలంలోని బొద్దనపల్లె, గరికపాటివారికండ్రిక, పిన్నమరెడ్డిపల్లి, నూగొండపల్లి, ఆగిరిపల్లి, చొప్పరమెట్ల, నరసింగపాలెం, సగ్గూరు, కృష్ణవరం, సురవరం, కల్లటూరు

**కృష్ణా జిల్లాలో..** బాపులపాడు మండలంలోని బండారుగూడెం, అంపాపురం గన్నవరం మండలంలోని సగ్గురు ఆమని, బల్లిపర్రు, బుతుమిల్లిపాడు ఉంగుటూరు మండలంలోని పెద్దఅవుటపల్లి, ఆత్కూరు, పొట్టిపాడు, తేలప్రోలు, వెలినూతల, వెల్దిపాడు, తరిగొప్పుల, వేంపాడు, బొకినాల, మానికొండ.. కంకిపాడు మండలంలోని మారేడుమాక, కోలవెన్ను, ప్రొద్దుటూరు, కొణతనపాడు, దావులూరు, చలివేంద్రపాలెం, నెప్పల్లె, కుందేరు తోట్లవల్లూరు మండలంలోని రొయ్యూరు, చినపులిపాక, బొడ్డపాడు, నార్త్ వల్లూరు, సౌత్ వల్లూరు

**గుంటూరు జిల్లాలో..** మంగళగిరి మండలంలోని కాజ, చినకాకాని తాడికొండ మండలంలోని పాములపాడు, రావెల మేడికొండూరు మండలంలోని సిరిపురం, వరగాని, మందపాడు, మంగళగిరిపాడు, డోకిపర్రు, విశదల, పేరేచర్ల, వెలవర్తిపాడు, మేడికొండూరు పెదకాకాని మండలంలోని నంబూరు, దేవరాయబొట్లపాలెం, అనుమర్లపూడి దుగ్గిరాల మండలంలోని చిలువూరు, కంఠంరాజు కొండూరు, ఈమని, చింతలపూడి, పెనుమూలి కొల్లిపర మండలంలోని వల్లభాపురం, మున్నంగి, దంతలూరు, కుంచవరం, అత్తోట తెనాలి మండలంలోని కొలకలూరు, నందివెలుగు, గుడివాడ, అంగలకుదురు, కఠేవరం, సంగం జాగర్లమూడి : చేబ్రోలు మండలంలోని గొడవర్రు, నారాకోడూరు, వేజెండ్ల, సుద్దపల్లి, శేకూరు వట్టిచెరుకూరు మండలంలోని కొర్నెపాడు, అనంతవరప్పాడు, చమళ్లమూడి, కుర్నూతల... గుంటూరు తూర్పు మండలంలోని ఏటుకూరు, గుంటూరు, బుడంపాడు : గుంటూరు పశ్చిమ మండలంలోని పొత్తూరు, అంకిరెడ్డిపాలెం

**పల్నాడు జిల్లాలో..** అమరావతి మండలంలోని లింగాపురం, ధరణికోట, దిడుగు, నెమలికల్లు.. పెదకూరపాడు మండలంలోని ముస్సాపురం, పాటిబండ్ల, జలాల్‌పురం, కంభంపాడు, తాళ్లూరు, లింగంగుంట్ల, కాశిపాడు గ్రామాలు.

### ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు

## వైద్య పరీక్షలు..

**(మొదటిపేజి తరువాయి)** అవసరం ఉన్నందున, ఈ నెలాఖరులో లేదా మార్చి మొదటి వారంలో ఆయన మిగతా పరీక్షలను చేయించుకోనున్నారు.

**సయాటికాతో బాధపడుతున్న పవన్ కళ్యాణ్...** పవన్ కళ్యాణ్ గత కొంతకాలంగా సయాటికాతో బాధపడుతున్నారు. అందుకే ఆయన ఇటీవల సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని దర్శిస్తే ఆరోగ్యం నమవుతుందని భావించే, కేరళ, తమిళనాడులోని సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయాలను సందర్శించారు. తాజాగా ప్రయాగరాజ్‌కు వెళ్లి పుణ్య స్నానం కూడా ఆచరించి వచ్చారు. అయితే ఒక్కసారిగా పవన్ కళ్యాణ్ అపోలో హాస్పిటల్‌కు వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకోవడంపై అభిమానంలో కొంత ఆందోళన నెలకొంది.

**అసెంబ్లీ సమావేశాలకు హాజరవుతారా?...** ఫిబ్రవరి 24వ తేదీ నుంచి ప్రారంభమయ్యే బడ్జెట్ సమావేశాలకు పవన్ కళ్యాణ్ హాజరవుతారని ఆయన కార్యాలయం ప్రకటించింది. అయితే, వైద్యుల సూచనల మేరకు ఆయన ఆరోగ్య పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, భవిష్యత్ కార్యాచరణను నిర్ణయించనున్నారు. పవన్ కళ్యాణ్ ఆరోగ్యంపై అభిమానులు, పార్టీ కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేసే అవకాశం ఉంది. అయితే, ఆయన కార్యాలయం విడుదల చేసిన ప్రకటన ప్రకారం, ప్రస్తుతం ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, పవన్ కళ్యాణ్ త్వరలోనే పూర్తి ఆరోగ్యంతో తిరిగి విధుల్లో పాల్గొంటారని తెలిపారు. రాష్ట్ర రాజకీయాల్లో పవన్ కళ్యాణ్ కీలక పాత్ర పోషిస్తున్నందున, ఆయన ఆరోగ్య పరిస్థితిపై అందరి దృష్టి ఉంది. బడ్జెట్ సమావేశాల్లో ఆయన పాల్గొంటారని ప్రకటించడం ఆయన అభిమానులకు కొంత ఊరట. పవన్ కళ్యాణ్ ఆరోగ్యం త్వరగా మెరుగుపడాలని అందరూ ఆకాంక్షిస్తున్నారు. అపోలో ఆసుపత్రిలో వైద్య పరీక్షలు చేయించుకున్న శ్రీ @PawanKalyan గారురాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఈ రోజు హైదరాబాద్ అపోలో ఆసుపత్రిలో పరీక్షలు చేయించుకున్నారు. స్కానింగ్, తత్సంబంధిత పరీక్షలు నిర్వహించారు. రిపోర్ట్స్ పరిశీలించిన వైద్యులు పలు సూచనలు చేశారు.

## పూర్తి సహకారం అందిస్తాం..

**(మొదటిపేజి తరువాయి)** వివరాలను ప్రధాని మోదీకి వివరించారు సీఎం రేవంత్ రెడ్డి. సొరంగంలో ఎనిమిది మంది కార్మికులు చిక్కుకున్నారని, వారిని కాపాడేందుకు



అవసరమైన సహాయక చర్యలు చేపట్టామని ప్రధానికి తెలిపారు. సహాయక చర్యలను మంత్రులు ఉత్తమ్ కుమార్? రెడ్డి, జూపల్లి కృష్ణారావు దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారని ప్రధానికి సీఎం రేవంత్ వివరించారు. పూర్తిస్థాయి సహకారం అందించేందుకు కేంద్రప్రభుత్వం సిద్ధంగా ఉందని హామీ ఇచ్చారు ప్రధాని మోదీ ఐదేళ్ల సుధీర్ఘ విరామం తరువాత తిరిగి ఈ మధ్యే ప్రాజెక్టు పనులు ప్రారంభమయ్యాయి. నాలుగు రోజుల కిందటే ఈ ప్రాంతంలో పనులు చేపట్టారు. అయితే ఉదయం 8.20 గంటల సమయంలో సొరంగమార్గం దగ్గర టన్నెల్ బోర్ మిషన్ బురదలో చిక్కుపోయింది. సుమారు మూడు మీటర్ల మేర సిమెంట్ సెగ్మెంట్స్ కుంగిపోయాయి. దీంతో కార్మికులు, సిబ్బంది లోపలే చిక్కుకుపోయారు. టన్నెల్‌లో రింగులు విరిగిపడడంతో విద్యుత్ సరఫరా నిలిచి పోగా అధికారులు దానిని పునరుద్ధరించారు. టన్నెల్ 14వ కిలోమీటర్ వద్ద నాలుగు అడుగుల మేర నీరు చేరింది. దీంతో సహాయక చర్యలకు ఆటంకం కలుగుతోంది. లోపల ఉన్నవారికి రక్షించేందుకు కేంద్ర ఆర్మీని సాయం కోరింది తెలంగాణ ప్రభుత్వం. దీంతో సహాయక చర్యల కోసం వెంటనే ఎన్డీఆర్ఎఫ్ బృందాలను పంపిస్తామని సీఎం రేవంత్ రెడ్డికి ప్రధాని మోదీ తెలిపారు. లోపల ఉన్నవారిని సురక్షితంగా బయటకు తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నారు.

### రసవత్తరంగా మారిన

## ఎమ్మెల్సీ ఎన్నికలు..

**(మొదటిపేజి తరువాయి)** చెందిన బహుజన సంఘాలు బలపరుస్తున్న అభ్యర్థి పోతల దుర్గారావు కూడా ప్రచారంలో స్పీడు పెంచారు. ప్రైవేటు పాఠశాలల నుంచి పోటీ చేస్తున్న సుంకర



శ్రీనివాసరావు కూడా ఈ ఎన్నికల్లో ప్రభావం చూపనున్నట్లు తెలుస్తుంది. ఈ ఇద్దరు కూడా ఈ ఎన్నికల్లో ఎంతో కీలకం కానున్నారు. మొదట ప్రాధాన్యత ఓటు శాతం ప్రధాన అభ్యర్థులకు భారీగా తగ్గే అవకాశం ఉందన్న చర్చ సాగుతోంది. అదే జరిగితే ఎన్నికల్లో రెండవ ప్రాధాన్యత ఓటు కీలకం కానుంది. ప్రధానంగా ఈ ఎన్నికల్లో ప్రస్తుత ఎమ్మెల్సీ ఏపిటిఫ్ బలపరిచిన ఎమ్మెల్సీ పాకలపాటి రఘువర్మకు అధికార టిడిపి మద్దతు ప్రకటించింది. దీంతో ఎమ్మెల్యేలు, మంత్రులు విస్తృత ప్రచారం చేస్తూ రఘువర్మను గెలిపించాలని కోరుతున్నారు. అయితే కూటమిలో కూడా కొంత చీలిక కనిపిస్తుంది. టిడిపి రఘువర్మకు మద్దతు ప్రకటిస్తే మిత్రపక్ష పార్టీ బీజేపీ నాయకుడు మాజీ ఎమ్మెల్సీ మాధవ్ మాత్రం తన మద్దతు గాదె శ్రీనివాసులు నాయుడు కి ప్రకటించారు. దీంతో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోరు పాకలపాటి రఘువర్మ, గాదె శ్రీనివాసులు నాయుడు, కోరెడ్ల విజయగౌరి మధ్య ఉందని ఉపాధ్యాయ సంఘాలు చెప్తున్నప్పటికీ ఇతర అభ్యర్థులు కూడా బలంగా గెలుపు కోసం పనిచేస్తున్నారు. గత కొద్ది రోజులుగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్ని కల ప్రచారం ఉత్తరాంధ్ర జిల్లాల్లో అభ్యర్థులు జోరుగా చేపడుతున్నారు. ఈ ప్రచారం నెల 25న సాయంత్రం 4 గంటలతో ముగియనుంది. ఈ నేపథ్యంలో బరిలో ఉన్న అభ్యర్థులు మరియు వారికి మద్దతు ఇస్తున్న ఉపాధ్యాయ సంఘాలు కూడా ప్రచారంలో స్పీడు పెంచాయి. పాఠశాలల్లో వివిధ సంఘాలకు చెందిన ఉపాధ్యాయులు ఉండడంతో రాజకీయాలు జోరందుకున్నాయి. ఈ నెల 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఎన్నికలు జరగనున్నాయి. ఏది ఏమైనా ప్రస్తుతం జరుగుతున్న టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలు ఉత్కంఠను రేపుతున్నాయి..

### బయటపడుతున్న అమరావతి రాజధాని

## నిర్మాణ సామగ్రి

**ఐదేళ్లుగా పిచ్చిమొక్కల మధ్యలోనే పాడైపోయిన సిమెంటు బస్తాలు**

వైకాపా హయాంలో అమరావతి రాజధాని నిర్మాణ పనులు ఎక్కడికక్కడ నిలిచిపోవడంతో ఈ ప్రాంతమంతా అడవిలా తయారైంది. దీంతో నిర్మాణ సామగ్రి, ఇసుక, సిమెంటు బస్తాలు పిచ్చిమొక్కల మధ్యలో ఐదేళ్లుగా కూరుకుపోయాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాజధాని పనుల్లో భాగంగా పిచ్చిమొక్కలు తొలగించారు. ఈ నేపథ్యంలో భారీగా నిల్వ ఉంచిన ఇసుక దిబ్బలు, పాడైన సిమెంటు బస్తాలు బయటకు కనిపిస్తున్నాయి. అమరావతి రాజధానిపై వైకాపా కక్షపూరిత వైఖరికి ఇవి సజీవ సాక్ష్యాలుగా కనిపిస్తున్నాయి. ఇప్పటికే నిర్మాణాల పునాదుల వద్ద చెరువును తలపించేలా ఉన్న వర్షపు నీటిని అధికారులు తోడించారు.

# నేడు యథావిధిగా గ్రూప్-2 మెయిన్స్

**(మొదటిపేజి తరువాయి)** సాధించలేదు. ఎలాగైనా నోటిఫికేషన్‌ను రద్దు చేయించి, భవిష్యత్తులో ఇవ్వబోయే నోటిఫికేషన్లో అవకాశం పొందాలని చూస్తున్నారు. శిక్షణ సంస్థలు సైతం తమ స్వప్రయోజనాల కోసం నిరసనల్లో భాగమవుతున్నాయి. గ్రూప్ 2 నోటిఫికేషన్లో ఎక్కడా రోస్టర్ పాయింట్ల ప్రస్తావనే లేదు. హైకోర్టు లోతుగా విచారణ జరిపాక.. ప్రధాన పరీక్షను నిలువరిస్తే పలువురు అభ్యర్థులకు పూడ్చుకోలేని నష్టం జరుగుతుందని అభిప్రాయపడింది. షెడ్యూల్ ప్రకారం ప్రధాన పరీక్ష నిర్వహించకపోతే అర్హులైన అభ్యర్థుల ప్రయోజనాలకు హాని జరుగుతుందని పేర్కొంది. ఈ అంశాలను దృష్టిలో పెట్టుకొని నోటిఫికేషన్ ఆధారంగా జరిగే తదుపరి ప్రక్రియను నిలువరించడానికి హైకోర్టు నిరాకరించింది. ప్రధాన పరీక్షను వాయిదా వేస్తే హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకున్న 84,921 మంది నిజమైన అభ్యర్థుల మానసిక, శారీరక స్థితిపై ప్రభావం చూపుతుంది. హైకోర్టు ఈ వ్యవహారాన్ని లోతుగా పరిశీలించాక ప్రధాన పరీక్షను నిలువరించడానికి నిరాకరించింది. ఈ దశలో



పరీక్షను వాయిదా వేయడం ఎంతో కష్టపడి చదివిన, భారీసంఖ్యలో ఉన్న అభ్యర్థుల ప్రయోజనాలకు విరుద్ధమవుతుంది.

**రోజంతా ఉత్కంఠ..** పరీక్ష నిర్వహణపై శనివారం రోజంతా తీవ్ర ఉత్కంఠ నెలకొంది. గ్రూప్-2 నోటిఫికేషన్‌లో మహిళలు, దివ్యాంగులు, మాజీ సైనికోద్యోగులు, క్రీడాకారులకు ప్రత్యేక రోస్టర్ పాయింట్లను నిర్ధారించడాన్ని అభ్యర్థులు వ్యతిరేకిస్తున్నారు. ఆదివారం నాటి ప్రధాన పరీక్షను వాయిదా వేయాలన్న పిటిషనర్ల అభ్యర్థనను హైకోర్టు తిరస్కరించింది. ప్రధాన వ్యాజ్యాలపై విచారణను వచ్చే నెలకు వాయిదా వేసింది. అయినా అభ్యర్థులు మాత్రం పరీక్షను వాయిదావేయాలని శుక్రవారం నుంచి నిరసనలు వ్యక్తం చేస్తున్నారు. అవి శనివారం కూడా కొనసాగాయి. ప్రభుత్వమే కమిషన్ కార్యదర్శికి లేఖ రాయడంతో వాయిదా ప్రకటన వెలువడుతుందని శనివారం రాత్రి వరకు అభ్యర్థులు ఎదురుచూశారు. అయినా స్పందన లేకపోవడంతో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో నిరసనలకు దిగారు. చివరివరకు వాయిదా పడుతుందన్న ఆశతో ఉన్నవారు.. దూరప్రాంతాల్లో ఉన్న పరీక్ష కేంద్రాలకు చేరుకునేందుకు ఇబ్బంది పడ్డారు.

## యావద్దేశం... ఒకే సమయం

**ఆధునిక సాంకేతికతలు విస్తరిస్తున్న నేపథ్యంలో సమయ పాలన ఆవశ్యకతను కేంద్రం గుర్తించింది. ఒకే దేశం-ఒకే సమయం అన్న భావనతో సమస్త వ్యవహారాల్లో భారతీయ ప్రామాణిక కాలాన్ని ఉపయోగించేలా విధివిధానాలు రూపొందించింది. లీగల్ మెట్రాలజీ (భారత ప్రామాణిక కాలమానం-ఐఎస్‌టీ)- 2024 పేరుతో జారీ చేసిన నిబంధనలను మేలిమి ముందడుగుగా నిపుణులు అభివర్ణిస్తున్నారు.**

ఆధునిక సాంకేతికతలు విస్తరిస్తున్న నేపథ్యంలో సమయ పాలన ఆవశ్యకతను కేంద్రం గుర్తించింది. ఒకే దేశం-ఒకే సమయం అన్న భావనతో సమస్త వ్యవహారాల్లో భారతీయ ప్రామాణిక కాలాన్ని ఉపయోగించేలా విధివిధానాలు రూపొందించింది.



లీగల్ మెట్రాలజీ (భారత ప్రామాణిక కాలమానం-ఐఎస్‌టీ)- 2024 పేరుతో జారీ చేసిన నిబంధనలను మేలిమి ముందడుగుగా నిపుణులు అభివర్ణిస్తున్నారు. భారత ప్రామాణిక కాలమానం దేశమంతటా అనుసరించే సమయం. ఇది అంతర్జాతీయ ప్రామాణిక రేఖాంశమైన యునైటెడ్ కింగ్‌డమ్‌లోని గ్రీన్విచ్ రేఖాంశానికి- అంటే కోర్డినేటెడ్ యూనివర్సల్ టైం-యూటీసీకి అయిదున్నర గంటలు ముందుంటుంది. భారతదేశ ప్రామాణిక కాలమానాన్ని 82.5 డిగ్రీల తూర్పు రేఖాంశం ఆధారంగా లెక్కిస్తారు. ఈ రేఖాంశం యూపీలోని ప్రయాగ్‌రాజ్‌కు దగ్గరున్న మీర్జాపూర్ పట్టణానికి కొంచెం పశ్చిమంగా, ఆంధ్రప్రదేశ్‌లోని కాకినాడ మీదుగా వెళ్తుంది. మీర్జాపూర్, గ్రీన్విచ్‌లోని రాయల్ అబ్జర్వేటరీ మధ్య రేఖాంశ అంతరం 5.30 గంటలు. మీర్జాపూర్ దగ్గరి సమయాన్నే దేశమంతటా పాటిస్తారు. అయితే, కచ్చితమైన సమయాన్ని మిల్లీసెకన్లతో సహా విదేశీ సంస్థలు నిర్వహిస్తున్న జీపీఎస్ ఉపగ్రహాలు నిర్ణయిస్తున్నాయి. స్వదేశీ ఉపగ్రహాలతో ఈ పరిస్థితిని మార్చాలని కేంద్రం నిర్ణయించింది. కార్గిల్ యుద్ధ సమయంలో కచ్చితమైన లొకేషన్‌ను జీపీఎస్ గుర్తించలేకపోవడంతో దేశీయ ఉపగ్రహ వ్యవస్థ ఆవశ్యకతను, వ్యూహాత్మక ప్రాధాన్యాన్ని ప్రభుత్వం గుర్తించింది. జాతీయ భౌతిక ప్రయోగశాల(ఎన్‌పీఎల్)తో అనుసంధానమైన నావిక్ (నావిగేషన్ విత్ ఇండియన్ కన్‌స్టెలేషన్) ఉపగ్రహ వ్యవస్థ ఇకపై సమయ సమాచారాన్ని అందించనుంది. ఎన్‌పీఎల్‌లో పరమాణు గడియారాలు ఉంటాయి. అవి సమాచారాన్ని విశ్లేషించి మిల్లీ, మైక్రో సెకన్లతో సహా కచ్చితమైన సమయాన్ని నిర్దేశిస్తాయి. ఈ సమయ సమాచారం ఆప్టికల్ ఫైబర్ కేబుళ్ల సాయంతో ప్రాంతీయ కేంద్రాలకు, వాటి ద్వారా అందరికీ చేరుతుంది. ఈ విధంగా ఒకే దేశం-ఒకే సమయం సాకారమవుతుంది. దీనివల్ల సమయ నిర్వహణకు విదేశీ సంస్థలపై ఆధారపడటం తగ్గుతుంది. ఇస్రో ఈ ప్రాజెక్టుకు సాంకేతిక సహాయాన్ని అందిస్తోంది.

**లాభం ఏంటంటే...** నావిగేషన్, టెలీ కమ్యూనికేషన్లు, పవర్ గ్రిడ్లు, బ్యాంకింగ్, డిజిటల్ గవర్నెన్స్, శాస్త్ర పరిశోధన, అంతరిక్ష ప్రయోగాలు, గురుత్వాకర్షణ తరంగాల ఉనికిని కనుగొనడం తదితరాల్లో సమయ కచ్చితత్వం చాలా కీలకం. అన్ని వ్యవస్థలను ఇండియన్ స్టాండర్డ్ టైం(ఐఎస్‌టీ)తో అనుసంధానించడం జాతీయ భద్రత, వాస్తవ సమయ అనువర్తనాల దృష్ట్యా అత్యవసరం. ఏకరూప సమయ నిర్వహణ పారిశ్రామిక, సామాజిక రంగాల్లో వినియోగదారులకు లబ్ధి చేకూరుస్తుంది. ఆర్థిక వ్యవహారాల్లో కచ్చితత్వాన్ని పెంపొందిస్తుంది. అత్యవసర ప్రతిస్పందనలో సమన్వయానికి, ప్రజా రవాణా నిరంతర నియంత్రణకు దోహదపడుతుంది. దేశమంతటా ఒకే సమయ వ్యవస్థను సాధ్యం చేయడానికి అవసరమైన యంత్రాంగం ఏర్పాటుకు మార్గదర్శకాలనూ నూతన నిబంధనలు నిర్దేశించాయి. ఇండియాలో న్యాయ, పాలన, వాణిజ్య వ్యవహారాలతో పాటు అన్ని రంగాల్లో భారత ప్రామాణిక కాలమానాన్ని తప్పనిసరిగా పాటించాలి. నిబంధనల ఉల్లంఘనలకు జరిమానా విధించే అవకాశం ఉంది.

**గతంలో రెండు...** అమెరికాలోని వాషింగ్టన్‌డీసీలో 1884లో అంతర్జాతీయ మెరిడియన్ సమావేశం జరిగింది. గ్రీన్విచ్ రేఖాంశం ఆధారంగా ప్రపంచమంతటా కాల మండలాలను అది స్థిరపరిచింది. భారతదేశ విస్తృతి దృష్ట్యా మనకు రెండు కాల మండలాలుండాలని ఆ సమావేశం నిర్దేశించింది. అవి తూర్పున కోల్‌కతా 90 డిగ్రీల రేఖాంశం, పశ్చిమాన బొంబాయి 73 డిగ్రీల రేఖాంశం. బ్రిటిష్ పాలనా కాలంలో ఈ రెండు కాల మండలాలుండేవి. స్వాతంత్ర్యం వచ్చిన తరవాత 82.5 డిగ్రీల తూర్పు రేఖాంశం దగ్గరి సమయాన్ని ప్రామాణికంగా నిర్ణయించారు. సువిశాల భారత్‌కు రెండు కాలమండలాలు అవసరమని కొందరు నిపుణులు సూచిస్తున్నారు. దేశంలో తూర్పున ఉన్న అరుణాచల్‌ప్రదేశ్‌కు, పశ్చిమాన ఉన్న గుజరాత్‌కు మధ్య 2500 కిలోమీటర్ల దూరం ఉంటుంది. అరుణాచల్‌లో గుజరాత్ కన్నా రెండు గంటల ముందు సూర్యుడు ఉదయిస్తాడు. ఒకే కాల మండలాన్ని అనుసరించడం వల్ల ఆయా ప్రదేశాల్లో అధికంగా ఉన్న వెలుతురు సమయాన్ని ఉపయోగించుకొనే వీలుండదు. దీనివల్ల దేశానికి ఆర్థిక నష్టం వాటిల్లుతున్నట్లు పరిశీలనలు చెబుతున్నాయి. మన జీవగడియారానికి (సర్కాడియన్ రిథమ్‌కు) ఒకే కాల మండలం ప్రతికూలం. అది పిల్లల్లో నిద్రలేమికి కారణమై వారి అభ్యసన సామర్థ్యాన్ని దెబ్బతీస్తున్నట్లు నిపుణులు చెబుతున్నారు.

**సర్దుబాటుతో మేలు...** చాలా దేశాలు గడియారాన్ని వేసవిలో ఒక గంట ముందుకు, శీతకాలంలో గంట వెనక్కి జరపడం ద్వారా పగటి వెలుతురును ఉపయోగించుకొంటున్నాయి. రెండు కాల మండలాలు శ్రామిక శక్తిలో దక్షతను పెంపొందించి ఆర్థిక లబ్ధి చేకూరుస్తాయని ప్రణాళికా సంఘం గతంలో స్పష్టం చేసింది. దానివల్ల దేశవ్యాప్తంగా ఏటా 270 కోట్ల యూనిట్ల విద్యుచ్ఛక్తి ఆదా అవుతుందని తెలిపింది. రోడ్డు ప్రమాదాలు సైతం తగ్గే అవకాశం ఉందని వెల్లడించింది. అయితే, రెండు కాల మండలాలతో ప్రతికూలతలూ ఉన్నాయి. కార్యాలయాల సమయాలు, బ్యాంకింగ్ పని వేళలు రెండు కాల మండలాల్లో ఉండటం సమయ అసమతుల్యతకు దారి తీస్తుంది. భిన్న ప్రాంతాల మధ్య రైల్వే సమయాలు ఒకేవిధంగా లేకపోతే అది రైళ్ల రాకపోకల్లో గందరగోళాన్ని సృష్టిస్తుంది. ప్రమాదాలు జరిగే అవకాశముంటుంది. భౌగోళికంగా కాల మండలాల విభజన దేశ సమైక్యతకు ప్రతిబంధకం కావచ్చు. కాలానుగుణంగా గడియారాల సమయాన్ని సర్దుబాటు చేసుకుంటే పగటి వెలుతురును వినియోగించుకునే వెసులుబాటు కలుగుతుందని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ స్టడీస్ సూచించింది. ఏది ఏమైనా దేశం మొత్తం ఏకరూప సమయ నిర్వహణకు, ఆర్థిక దక్షతకు, వ్యూహాత్మక భద్రతకు కేంద్రం నిర్ణయాత్మక అడుగు వేసిందని నిపుణులు విశ్లేషిస్తున్నారు. నిబంధనల అమలుకు సమర్థ సాంకేతిక యంత్రాంగం అవసరం. కాల మండలాల మధ్య సమన్వయానికి కృత్రిమ మేధ సాధనాలు తోడ్పడతాయి.

## వీడో ఖతర్నాక్ దొంగ.. పగలు మాత్రమే దొంగతనాలు..

సాధారణంగా చాలామంది దొంగలు పగలు రెక్కి నిర్వహించి అర్ధరాత్రి అందరూ పడుకున్న తర్వాత తాళాలు వేసి ఉన్న ఇల్లు టార్గెట్ చేసి దొంగతనాలు చేస్తుంటారు. కానీ ఇక్కడ ఓ దొంగ తనకు ఉన్న అవయవ లోపంతో.. ఎక్కడా తగ్గకుండా పట్టపగలే దొంగతనాలు చేయటం మొదలుపెట్టాడు. పగలు దొంగతనాలు చేయడంలో ఆరితేరిన పగటి దొంగ అయిన మోస్ట్ వాంటెడ్ అంతర్రాష్ట్ర దొంగను శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ పోలీసులు ఎట్టకేలకు పట్టుకున్నారు. ఏపీ, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో పట్ట పగలే చోరీలు చేసే మోస్ట్ వాంటెడ్ క్రిమినల్.. అసలు పగలే దొంగతనాలు ఎందుకు చేస్తున్నాడో తెలుసుకొని పోలీసులే అవాక్కయ్యారు. కర్ణాటక రాష్ట్రంలోని తుముకూరుకు చెందిన సోహెల్ ఖాన్‌కు కంటి సమస్య.. సాయంత్రం 6 గంటలు దాటితే కళ్ళు కనిపించవు. దీంతో దొంగతనం చేసేందుకు పగలు అయితేనే బెటర్ అని.. పగలైతే పెద్దగా ఎవరికి అనుమానం కూడా రాదని సోహెల్ ఖాన్ పట్టపగలు దొంగతనాలు చేయడం మొదలెట్టాడు. అలాగే పెనుకొండలో ఓ ఉపాధ్యాయుడి ఇంటి తాళాలు పగల కొట్టి.. పట్టపగలే దొంగతనం చేసి.. 47 తులాల బంగారు ఆభరణాలు.. లక్ష రూపాయల నగదు ఎత్తుకెళ్లాడు. పట్టపగలే దొంగతనాలకు పాల్పడుతున్న సోహెల్ ఖాన్ చోర కళ.. సీసీ కెమెరాలో రికార్డు అయింది. దీంతో ఈ కేసును సవాలుగా తీసుకున్న పెనుకొండ పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేసి ఎట్టకేలకు పగటి దొంగ సోహెల్ ఖాన్‌ను పట్టుకున్నారు. చోరీ చేసిన బంగారు ఆభరణాలను కరిగించి బంగారు బిస్కెట్లుగా తయారుచేసి హైదరాబాద్‌లో అమ్ముతుండేవాడు. సోషల్ మీడియాలో బంగారం కరిగించడం ఎలాగో తెలుసుకొని.. ఆన్లైన్లో బంగారం కరిగించే పరికరాలను సోహెల్ ఖాన్ కొనుగోలు చేశాడు.

# శ్రీశైలంలో 39 లక్షల లడ్డులు పంపిణీకి సిద్ధం

**శ్రీశైలం(దేవస్థానం) ఫిబ్రవరి 22 సూర్య న్యూస్** తిరుమల తిరుపతి వెంకన్న ప్రసాదం తర్వాత శ్రీశైల మల్లన్న ప్రసాదానికి అంతటి ప్రాచుర్యం ఉంది. భక్తులకు అందజేసే లడ్డు



ప్రసాదం తయారీలో దేవస్థానం వారు నాణ్యత ప్రమాణాలను పాటిస్తోంది. శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో సందర్భంగా భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని 39 లక్షల లడ్డు ప్రసాదాలను సిద్ధం చేస్తున్నారు. అందులో 35 లక్షలు వినియోగదారులకు మరో 4 లక్షలు లడ్డూలను భక్తులకు ఉచితంగా పంపిణీ చేసేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

# భక్తి శ్రద్ధలతో ఇరుముడి సమర్పణ



**శ్రీశైలం(దేవస్థానం) ఫిబ్రవరి 22 సూర్య న్యూస్** శివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కావడంతో శివదీక్ష పరులు భక్తిశ్రద్ధలతో ఇరుముదులు సమర్పిస్తున్నారు. పరమేశ్వరుడిపై భక్తితో ఉభయ తెలుగు రాష్ట్రాల్లో లక్షలాది మంది భక్తులు శివదీక్ష స్వీకరించారు. ఉత్సవాలు ప్రారంభం కావడంతో వారంతా తలపై ఇదు ముడి పెట్టుకొని పాదయాత్రగా శ్రీశైలానికి తరలివస్తున్నారు. శనివారం అధిక సంఖ్యలో శివదీక్ష స్వాములు పాతాళగంగ రోడ్డులోని దీక్ష శిబిరాల వద్ద ఇరుముడిని స్వామికి సమర్పించారు.

## దేవలరాజు మురళి రాజు ఆధ్వర్యంలో
# వరలక్ష్మిని కలిసిన కుమారుని గ్రామస్తులు

**రైల్వే కోడూరు ఫిబ్రవరి 22 సూర్య న్యూస్:** పుల్లంపేట టిడిపి సీనియర్ నాయకులు దేవల రాజు మురళి రాజు గలిగిచర్ల శ్రీనివాసులు రాజు ఉమ్మలరాజు సుబ్బరాజు ఆధ్వర్యంలో



రైల్వే కోడూర్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ కడప అర్బన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి సతీమణి వరలక్ష్మమ్మను పుల్లంపేట మండలానికి చెందిన కుమారుని వారి పల్లె గ్రామస్తులు మర్యాదపూర్వకంగా కలిసి గ్రామంలోని పలు సమస్యలపై చర్చించారు ఈ సందర్భంగా దేవల రాజు మురళీ రాజు మాట్లాడుతూ గ్రామంలో మౌలిక వసతుల కల్పనలో భాగంగా స్మశాన భూమి కేటాయించాలని గ్రామంలో రోడ్లు వేయాలని రైతుల రవాణా సౌకర్యార్థమై పంట పొలాల్లోకి మెటల్ రోడ్స్ వేయాలని వరలక్ష్మమ్మను కోరడం జరిగింది సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి గ్రామాభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని వరలక్ష్మమ్మ గ్రామస్థులుకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అశోక చక్రవర్తి సింగనమల ఎల్లయ్య కుమారుని గ్రామస్తులు పాల్గొన్నారు.

## పేదలకు ఇచ్చిన ఇళ్ల స్థలాలను పరిశీలిస్తున్న
# తాహసిల్దార్.. పురుషోత్తముడు



**సి.బెళగల్ ఫిబ్రవరి 22 సూర్య న్యూస్** మండలంలోని యన గండ్ల గ్రామ సచివాలయం పరిధిలోని ఇనగండ్ల గుండ్రేవుల గ్రామాలలో గత ప్రభుత్వంలో "పేదలందరికీ ఇల్లు" అనే నినాదంతో నిరుపేదలకు ఇళ్ల స్థలాలను ఇవ్వడం జరిగింది. ఎమ్మార్వో పురుషోత్తముడు మాట్లాడుతూ పై అధికారుల ఆదేశాల మేరకు గత (లేఔట్లను) స్థలాలు ఇప్పుడు ఎలా ఉన్నాయి అనగా ఇల్లు నిర్మించుకొని ఉన్నారా! లేక ఇల్లు నిర్మించుకోకుండగా అలాగే స్థలాలను విడిచిపెట్టారా! అనే విషయాలను లొకేషన్ కు వెళ్లి చూడాలని ఆదేశాల ప్రకారం ఈ ఇళ్ల స్థలాలను పరిశీలిస్తున్నామని తెలిపారు. తన సిబ్బందితో లేఅవుట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో పురుషోత్తముడు, వీఆర్వో రామ్మోహన్ రెడ్డి, తలార్లు భాస్కర్ నాయుడు సోమన్న, మునెమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 25 న రాయదుర్గం ప్రభుత్వ
# పాలిటెక్నిక్ కళాశాలలో జాబ్ మేళా

**రాయదుర్గం ఫిబ్రవరి 22 సూర్య న్యూస్** ఈనెల 25 న రాయదుర్గం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల వేదిక గా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ %ణతీ. వీ% శ్రీనివాసులు గారు తెలిపారు. ప్రముఖ కంపెనీలు ఏడి ఎం ఎస్ మార్కెటింగ్ ప్రైవేట్ లిమిటెడ్, పేటీఎం, సిఐ ఈ ఎల్ ఈనాడు కంపెనీ , వారు ఇక్కడికి వస్తున్నారని, జిల్లా కు చెందిన నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారని వారు తెలిపారు. టెన్త్ క్లాస్ ,ఇంటర్మీడియట్ / డిగ్రీ ఏ బ్రాంచ్ లలోనైనను పూర్తి చేసిన వారు సర్టిఫికెట్స్ తో ఈనెల 25న తేదీన అనగా మంగళవారం ఉదయం 9 గంటలకు గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాల ఆవరణ నందు హాజరు కావాలని వారు కోరారు. ప్రతి ఒక్కరు రెస్యూమ్ మరియు సర్టిఫికెట్స్ జిరాక్స్ ల తో రావాలని వారు కోరారు. పూర్తి వివరాలకు 9182920381 ఈ నంబర్ కాల్ చేసి తెలుసుకోగలరు .

# ముక్కా వారి పల్లెలో రైతు వ్యక్తిగత గుర్తింపు కార్డు నమోదు

**రైల్వే కోడూరు ఫిబ్రవరి 22 సూర్య న్యూస్:** నియోజకవర్గ పరిధిలోని ఓబులవారిపల్లి మండలం ముక్క వారి పల్లి గ్రామంలోని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సూచనల మేరకు వివిధ



పథకాల లావాదేవీలు పథకాల ప్రయోజనాలు పొందాలంటే రైతులకు విశిష్ట సంఖ్య నమోదు ప్రతి రైతుకు తప్పనిసరి అని విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ పాలూరు వేణు తెలిపారు రైతులు కూడా విశిష్ట రైతు సంఖ్యా కార్డు నమోదు తప్పనిసరి అని రైతులు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తద్వారా పంట బీమా పీఎం కిసాన్ బ్యాంక్ రుణాలు ఇన్సూరెన్స్ సబ్సిడీలు సబ్సిడీ విత్తనాలు ఎరువులు రాయితీలు పంట బీమాలు అన్నదాత సుఖీభవ పంటలకు మద్దతు ధరలు పొందుటకు ఈ కార్డు ఉపయోగపడుతుందన్నారు.

# ఘనంగా లెజెండ్ బ్లడ్ ఆర్గనైజేషన్ వార్షికోత్సవం

**పలువురికి సన్మానం సర్టిఫికెట్లు అందజేత...రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి.... డాక్టర్ అసోసియేషన్ జిల్లా సెల్ అధ్యక్షురాలు పత్తిహిమబిందు**

**గుంతకల్ ఫిబ్రవరి 22 సూర్య న్యూస్ :** పట్టణంలో లెజెండ్ బ్లడ్ ఆర్గనైజేషన్ నాలుగవ వార్షికోత్సవం పలువురు వక్తలతో



ఘనంగా నిర్వహించారు. శనివారం లెజెండ్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు రంజాన్ ఆధ్వర్యంలో, గోపి బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, తదితరులు లతో కలిసి వార్షికోత్సవం సందర్భంగా 5 మంది రక్తదానం చేశారు. ఈ లెజెండ్ బ్లడ్ ఆర్గనైజేషన్ వార్షికోత్సవానికి ముఖ్యఅతిథిగా అనంతపురం జిల్లా డాక్టర్స్ అసోసియేషన్ సెల్ అధ్యక్షురాలు పత్తి హిమబిందు హాజరై రక్తదాతలుకు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె



మాట్లాడుతూ, గుంతకల్ పట్టణంలో బ్లడ్ ఆర్గనైజేషన్ స్థాపించి ఈ ఆర్గనైజేషన్ ద్వారా చేసే సేవలు ప్రజలకు అందుబాటులోకి వచ్చి ఎంతోమంది ప్రాణ అపాయ స్థితి నుండి కాపాడగలిగారని కొనియాడారు. నాల్గవ వార్షికోత్సవం సందర్భంగా గోపి బ్లడ్ బ్యాంక్ నందులెజెండ్ బ్లెండ్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు పి.రంజాన్‌లి ఆధ్వర్యంలో 5 మంది రక్తదాన%శీ% చేశారు. .అనంతరం రక్తదాతలైన



డాన్స్ మాస్టర్ రాజేష్ (%ూ%ం), అబ్దుల్ గౌస్ ( %దీ%ం), సునీల్ ( %దీ%ం), రాగులపాడు రాంభూపాల్ రెడ్డి (%ూదీ%ం), ఛాయాపురం ఓబులప్ప (%ూ%ం) లకు సన్మానించారు. ఈ కార్యక్రమంలో గోపి బ్లడ్ బ్యాంకు రేష్మ మిత్ర బృందం, ఉపేంద్ర ,ఆటో రవి తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ విభాగం అధ్వర్యంలో
# స్వాతంత్ర్య సమరయోధుడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ 67వ వర్ధంతి

**గుంతకల్లు ఫిబ్రవరి 22 సూర్య న్యూస్ :** పట్టణంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ విభాగం అధ్వర్యంలో ట్రావెల్స్ బంగ్లా వద్ద ఉన్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ 67వ





వర్ధంతి సందర్భంగా అయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకులు మాట్లాడుతూ మౌలానా అబుల్ కలాం ఆజాద్ (జననం 1888 నవంబరు 11 – మరణం 1958 ఫిబ్రవరి 22) స్వాతంత్ర్య సమర యోధుడు, భారత ప్రభుత్వ తొలి విద్యాశాఖామంత్రి, మౌలానా అబుల్ కలాం ఆజాద్. అతను అసలుపేరు "మొహియుద్దీన్ అహ్మద్", 'అబుల్ కలాం' అనేది బిరుదు, ఆజాద్ కలంపేరు ఆలియా బేగమ్, ఖైరుద్దీన్ అహమ్మద్ లకు 1888 నవంబరు 11 న మక్కాలో జన్మించాడు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ భారత స్వాతంత్ర్య సమర ముఖ్య నాయకులలో ఒకడు. అతను ప్రఖ్యాత పండితుడు, కవి మౌలానా అబుల్ కలాం ఆజాద్ అరబిక్, ఇంగ్లీష్, ఉర్దూ, హిందీ, పెర్షియన్, బెంగాలీ మొదలగు అనేక భాషలలో ప్రావిణ్యుడు. భారత ప్రభుత్వంలో 11 సంవత్సరాలపాటు విద్యాశాఖామంత్రిగా పనిచేసాడాని తెలిపారు. భారత దేశంలో అనేక సంస్కరణలు తిసుకోచ్చి విద్యాకు ప్రాధాన్యత కల్పించారాని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎం.డీ.ఆర్.ఖాలిల్, యువజన విభాగం అధ్యక్షుడు అబ్దుల్ భాసిద్, పోలింగ్ బుత్ నియోజకవర్గం అధ్యక్షుడు మౌల,వాణిజ్య విభాగం నియోజకవర్గం అధ్యక్షుడు షాబుద్దిన్,మైనారిటీ నియోజకవర్గ అధ్యక్షుడు 29వ వార్డ్ కౌన్సిలర్ చంద్ బాషా,సీనియర్ నాయకులు నూర్ నిజామి,ఆర్.డీ.జి.భాషా, అడ్వకేట్ ఆరిప్, గఫార్, ఖన్, జిలాన్, ఖారిం, రాఖి, షాబ్బీర్, ఆసిప్, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# కాణిపాక దేవస్థానం వారిచే పట్టువస్త్రాల సమర్పణ

**శ్రీశైలం(దేవస్థానం) ఫిబ్రవరి 22 సూర్య న్యూస్** మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని శ్రీ వరసిద్ధి వినాయకస్వామి దేవస్థానం, కాణిపాకం వారు శనివారం



ఉదయం పట్టువస్త్రాలను సమర్పించారు. కాణిపాక దేవస్థానం తరుపున ఆ దేవస్థాన కార్యనిర్వహణాధికారి కె. పెంచలకిషోర్ ఈ పట్టువస్త్రాలను సమర్పించడం జరిగింది. ఈ సమర్పణ కార్యక్రమంలో ముందుగా ఆలయ రాజగోపురం వద్ద సంప్రదాయాన్ని అనుసరించి ఈ దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎం. శ్రీనివాసరావు, అర్చకులు, వేదపండితులు, శ్రీ వరసిద్ధి వినాయకస్వామి దేవస్థానం అధికారులకు స్వాగతం పలికారు. తరువాత ఆలయ రాజగోపురం వద్ద పట్టువస్త్రాలకు ప్రత్యేక పూజలు నిర్వహించబడ్డాయి. అనంతరం కాణిపాక దేవస్థాన అధికారులు, అర్చకులు మేళతాళాలతో ఆలయ ప్రవేశం చేసి వస్త్ర సమర్పణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాణిపాకదేవస్థాన స్థానాచార్యులు ఫణికుమారశర్మ, అర్చకస్వాములు గణేశ్ గురుకుల్, వేదపండితులు అభిరామ, అన్నపూర్ణయ్య, పర్యవేక్షకులు కె. కోదండపాణి, పలువురు సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాశివరాత్రి పర్వదినాలలో స్వామిఅమ్మవార్లకు పట్టువస్త్రాలను సమర్పించడం తమ అదృష్టంగా భావిస్తున్నామన్నారు. బ్రహ్మోత్సవాలలో శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించుకోవడం వలన ఎంతో ఆధ్యాత్మికానుభూతి కలిగిందన్నారు. కాణిపాక దేవస్థానం తరుపున శివరాత్రి బ్రహ్మోత్సవాలలో ఆనవాయితీగా పట్టువస్త్రాలను సమర్పించడం జరుగుతోందన్నారు.

## అంత్యక్రియల కోసం ఆర్థిక సహాయం అందించిన
# పట్టణ కన్వీనర్ నాగూర్ ఈశ్వర్ రెడ్డి


**పామిడి ఫిబ్రవరి 22 సూర్య న్యూస్ :** పట్టణంలో నాలుగో వార్డ్ అంబేద్కర్ కాలనీకి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త రామాంజ నేయులు తల్లి అనారోగ్యంతో మరణించారు విషయం తెలుసుకున్న పట్టణ కన్వీనర్ నాగూర్ ఈశ్వర్ రెడ్డి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు అనంతరం లక్ష్మీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రామాంజనేయ కుటుంబ సభ్యులు ఎన్నికల సమయంలో పార్టీ కోసం ఎంతో కష్టపడి పని చేశారు కుటుంబానికి ఎల్లప్పుడు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు . ఈ కార్యక్రమంలో చుక్కల సూరి, శివారాథోడ్,తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపన అధ్యక్షులు పద్మశ్రీ

## మందకృష్ణ ను మర్యాదపూర్వకంగా కలిసిన గిరిజన ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు కేశవ నాయక్

**పామిడి ఫిబ్రవరి 22 సూర్య న్యూస్** ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములోఆరు పర్సంట్ రిజర్వేషన్ ప్రకారం 294 అసెంబ్లీ స్థానాలకు గాను 18 అసెంబ్లీ స్థానాలను %ూ% లకు కేటాయించారు,అన్ని స్థానాలను ఏజెన్సీ ప్రాంతాల్లో కేటాయించారు. 1962 లో నెల్లూరు



జిల్లాలో కావలి స్థానాన్ని ,అనంతపూర్ జిల్లా లో కదిరి స్థానాలు %ూ% లకు కేటాయించారు .తరువాత మైదానం ప్రాంతాల లోని గిరిజనులకు అసెంబ్లీ లో కానీ,పార్లమెంట్ లో కానీ,రాజ్యసభలో కానీ,శాసనమండలిలో కానీ %ూ% లకు స్థానాలు కేటాయించలేదు. అప్పటి నుండి ఇప్పటివరకు తీవ్ర అన్యాయం జరుగుతుంది ఇప్పటికైనా మీరు ఎలాగైనా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విభజన తర్వాత 175 అసెంబ్లీ స్థానాలకు గాను 6 పర్సంట్ రిజర్వేషన్ ప్రకారం 11 అసెంబ్లీ కేటాయించవలసి వుండగా 7 స్థానాలను %ూ% లకు కేటాయించారు,అవి. కూడా ఏజెన్సీ ప్రాంతం వారికి ఇచ్చినారు. ఆ విధంగా 4 అసెంబ్లీ స్థానాలు %ూ% లు కొల్పోయినారు. 1పార్లమెంట్ స్థానం కూడా కోల్పోయినారు. ఎస్సీ లకు జిల్లా యూనిట్ గా తీసుకొని గిరిజనులకు రాష్ట్రాన్ని యూనిట్ గా తీసుకోవడం వలన మైదానం ప్రాంత గిరిజనులు చట్ట సభలలో ప్రాతినిధ్యం కోల్పోయినా రు. 2026 లో వచ్చే డెలిమిటేషన్ లో ఐనా మైదానం ప్రాంత గిరిజనుల కు అసెంబ్లీ,పార్లమెంట్ ఉభయ సభలలో ప్రాతినిధ్యం కల్పించి న్యాయం కల్పించే ప్రయత్నం చేయ,వలసినదిగా తమకు విజ్ఞప్తి చేస్తున్నాను, ఈ రాష్ట్రంలో మైదాన ప్రాంతంలో ఉన్న గిరిజనులకు కచ్చితంగా రిజర్వేషన్ ప్రకారం ఎమ్మెల్యే మరియు ఎంపీ స్థానాలను కేటాయించి మైదాన ప్రాంత గిరిజనుల పట్ల సమస్యలను ఏజెన్సీ ప్రాంతాలకే పరిమితం కాకుండా మైదాన ప్రాంతము గిరిజనులకు చట్టసభలలో పార్లమెంట్లో అవకాశం కల్పించాలని గౌరవనీయులు పెద్దలు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ కి ఆంధ్రప్రదేశ్, ఎమ్మార్పీఎస్ మరియు%మీ్రా% అనుబంధ సంఘాల కార్య రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి అనంతపురం జిల్లాలో బల్ల కన్వెన్షన్ హాల్లో జరిగిన సమావేశంలో గిరిజన ఐక్య సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు మూడ్ కేశవ నాయక్ మంద కృష్ణ కి మర్యాదపూర్వకంగా శాలువాతో సన్మానించి వినతి పత్రం ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎంఆర్పిఎస్ జిల్లా కోఆర్డినేటర్ రాజు తదితరు లు పాల్గొన్నారు.

# భక్తులతో కిటికీటలాడిన వాడపల్లి వెంకన్న ఆలయం

**శనివారం దర్శించుకున్న జబర్దస్త్ సినీనటి వర్ష ...వాడపల్లి వెంకన్న ఆదాయం 47 లక్షలు**

**ఆత్రేయపురం ఫిబ్రవరి 22 సూర్య న్యూస్ :** ఏడువారాల వెంకన్నను బుల్లితెర హీరోహిన్ జబర్దస్త్ సినీనటి వర్ష దర్శించుకున్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కోనసీమ తిరుమల తిరుపతి గా ప్రసిద్ధిగాంచిన వాడపల్లి ఏడువారాల వెంకన్న ఆలయం శనివారం భక్తులతో కిటకిటలాడింది. రాష్ట్ర నలుమూలలే కాక ఇతర రాష్ట్రాల నుండి భారీగా భక్తులు తరలివచ్చి వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని వారి మొక్కులు చెల్లించుకున్నారు. అలాగే జబర్దస్త్ సినీనటి వర్ష దర్శించుకుని ఆనందం వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, స్వామివారిని దర్శించు కోవడం సంతోషంగా ఉందని, ఇంత జనాన్ని చూశాక వెంకటేశ్వర స్వామి మహత్యం కళ్లారా చూసాను అన్నారు. ఏడ వారాల వెంకన్న ను ఖచ్చితంగా ప్రతి ఒక్కరు స్వామి వారిని దర్శించుకోవాలని ఆమె అన్నారు. అనంతరం తీర్థ





ప్రసాదాలు స్వీకరించారు. స్వామి వారి ఆదాయం శనివారం ఒక శనివారం 4 గంటల వరకు, విక్రయాల ద్వారా, 47 లక్షల రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారి డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు తెలిపారు.

సూర్య



### గ్రూప్ 2 అభ్యర్థులు అనుమానాలు

# నివృత్తి చేయండి

**కుక్కునూరు ఫిబ్రవరి 22 సూర్య న్యూస్ :** గత ప్రభుత్వం అనేక పోరాటాలు తర్వాత గ్రూప్ 2 లో 899 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇచ్చిందని అయితే రోస్టర్ పాయింట్స్ లో మిస్టేక్స్



ఉన్నాయని నిరుద్యోగులు తీవ్ర ఆందోళన చెందు తున్నారని దీనిపై రాష్ట్ర ప్రభుత్వం, ఎపిపియస్సి స్పందించి రోస్టర్ పాయింట్స్ లో జరిగిన పొరపాట్లును సరి చేసి భవిష్యత్తులో కూడా ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని డివైఎఫ్ఐ డిమాండ్ చేసింది. శనివారం నాడు డివైఎఫ్ఐ ఏలూరు జిల్లా పూర్వ కో.కన్వీనర్ యర్నం సాయికిరణ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా సాయికిరణ్ మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ లో గ్రూప్ 2 మెయిన్స్ పరీక్ష కొరకు సుమారుగా 92250 మంది అభ్యర్థులు ఫిబ్రవరి 23 తేదిన జరిగే మెయిన్స్ పరీక్షలు జరుగుతాయో లేదో లేదో అని గందరగోళం పై గురువారం హైకోర్టు స్పష్టత ఇచ్చిందని అయితే రోస్టర్ పాయింట్స్ మిస్టేక్స్ సరి చేయకుండా అభ్యర్థులకు న్యాయం జరగదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని అభ్యర్థుల అనుమానాలు నివృత్తి చేయాలని కోరారు. గత రెండు వారాలు నుండి నిరుద్యోగులు మానసిక వేదనతో సతమతమవుతున్నారని ఐదేళ్ళ తర్వాత వచ్చిన నోటిఫికేషన్ కావడంతో తీవ్ర మానసిక ఒత్తిడికి గురౌతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నోటిఫికేషన్ రోస్టర్ విధానంలో తప్పులు ఉన్నాయని గతంలోనే ఈ ప్రభుత్వం అంగీకరించిందని ఇప్పుడు ఎందుకు స్పందించడం లేదని విమర్శించారు. రోస్టర్ విధానంలో తప్పులు ఉండటం వలన గతంలో కోర్టులో తీర్పు ద్వారా కొన్ని రాష్ట్రాలలో నోటిఫికేషన్లు సైతం రద్దు చేయడం మరియు ఉద్యోగం చేస్తున్న వారిని సైతం తొలిగించిన సందర్భాలు అనేకం ఉన్నాయని తెలిపారు. ఇటీవల కాలంలో జార?ండ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ లో ఇదే సంఘటన జరిగిందని గుర్తు చేశారు. గ్రూప్ 2 అభ్యర్థులకు రోస్టర్ విధానం లో ఉన్న తప్పులిని సరిదిద్దాలని కోరారు. రోస్టర్ సరిచేసి ఎటువంటి న్యాయపరమైన ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని, హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వంపై పూర్తి బాధ్యత పెట్టిందని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని రోస్టర్ పాయింట్స్ లో జరిగిన మిస్టేక్స్ సరి చేసి పరీక్షలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.

## నిత్యాన్నదానానికి దాత విరాళం

**గండి దేవస్థానం ఛైర్మన్ కావలి క్రిష్ణతేజ**

**వేంపల్లె ఫిబ్రవరి 22సూర్య న్యూస్:** ప్రముఖ పుణ్యక్షేత్రం గండి వీరాంజనేయ స్వామి దేవస్థానం నిత్యాన్నదానానికి దాత విరాళం అందజేసినట్లు ఛైర్మన్ కావలి క్రిష్ణతేజ




తెలిపారు. శనివారం ప్రొద్దుటూరుకు చెందిన దాత మలిశెట్టి కొండన్న, వీరి భార్య రామ సుబ్బమ్మ జ్ఞాపకార్థం రూ.50116 లు నగదును విరాళం అందజేశారు. అనంతరం స్వామి వారి ప్రత్యేక దర్శనం, తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ రాయలసీమ జిల్లాల్లోనే గండి దేవస్థానం ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రమని, భక్తుల కోసం ఏర్పాటు చేసిన నిత్యాన్నదానానికి దాతలు ముందుకు వచ్చి విరాళాలు అందజేసి, స్వామి వారి భక్తికి ప్రితి పాత్రులు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈఓ వెంకట సుబ్బయ్య, అర్చకులు కేసరిస్వామి, రాజాస్వామి, పేర్ల కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### అన్నమయ్య ర్యాలీ లేఅవుట్....

## ఒకే సర్వేతో అమ్మి పేదవాళ్ళని మోసం


**కొడవలూరు ఫిబ్రవరి 22 సూర్య న్యూస్ :** అన్నమయ్య వ్యాలీ లేఔట్ వేసి ఒకే సర్వే నంబర్ తో నూటముప్పై ఫ్లాట్లు అమ్ముకుని పేద ప్రజలను మోసం చేస్తూ, మళ్ళీ అదే



సర్వేనంబర్ తో సాక్షాత్తు యంపీ ,ఎంయల్ఏ లకు ఒక కోటి యాభై తొమ్మిది లక్షలకు అమ్మేసిన ల్యాండ్ మాఫియా సభ్యులైన ఇరువురు యోగానందరెడ్డి, ఇరువురు వెంకురెడ్డి తండ్రి కొడుకులను వెంటనే అరెస్ట్ చేయాలనీ వైసిపి జిల్లా అధికార ప్రతినిధి వీరి చలపతిరావు అన్నారు . కొడవలూరు మండలం నార్త్ రాజుపాలెంలోని విసిఆర్ అతిథి గృహంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు . కొడవలూరు మండలం నార్త్ రాజుపాలెంలోని విసిఆర్ అతిథి గృహంలో, వైసిపి జిల్లా అధికార ప్రతినిధి వీరి చలపతిరావు మీడియా సమావేశం నిర్వహించారు . ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ,నార్త్ రాజుపాలెం గ్రామంలో పన్నెండు ఎకరాల నలభై రెండు సెంట్ల లో ఎటువంటి పంచాయితీ రెగ్యులేషన్ ఫీజు చెల్లించకుండా, డిటిసిపి అప్రూవల్ లేకుండా, అన్నమయ్య వ్యాలీ లేఔట్ పేరుతొ ఫ్లాట్లను ఒకే సర్వేనంబర్ తో పేదప్రజలకు అమ్మి మోసం చేసి , అదే సర్వేనంబర్ తో యంపీ ,ఎంయల్ఏ లకు సంబందించిన కంపెనీకి అమ్ముకున్న ల్యాండ్ మాఫియా సభ్యులైన ఇరువురు యోగానందరెడ్డి, ఇరువురు వెంకురెడ్డి తండ్రి కొడుకులను అరెస్ట్ చేసి , అన్నమయ్య వ్యాలీ లేఔట్ పై సమగ్ర విచారణ చేయాలనీ అన్నారు .ఒకే సర్వ్ నంబర్ తో రిజిస్టేషన్ ఐన నూటముప్పై ఏడూ మంది రిజిస్టేషన్ లు అయినా సవరణ చేయించుకోవాలి లేకపోతె నియోజకవర్గంలో మంచిపేరు తెచ్చుకుంటున్న ఎంయల్ఏ వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ,యంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కి సంబందించిన రిజిస్టేషన్ అయినా ఉపసంహరించుకుని వారి నగదు వారు తిరిగి పొందాలని అన్నారు .ఈ సమావేశంలో మండలాధ్యక్షుడు శేషగిరి బాబు , సర్పంచ్ బొచ్చు సుప్రియ , ఎంపిపి గాలి జ్యోతి , స్థానిక నాయకులు పాల్గొన్నారు .

## రికార్డులను తనిఖీ చేస్తున్న కర్నూల్ డిపిఓ భాస్కర్

**సి.బెళగల్ ఫిబ్రవరి 22 సూర్య న్యూస్ :** మండలంలోని స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎదుట ఉన్న గ్రామ సచివాలయం 2 ను కర్నూల్ డిపిఓ భాస్కర్ ఆకస్మిక



తనిఖీ చేశారు , ఈ తనిఖీలో సచివాలయంలో గల పలు రికార్డులను అనగా మూమెంట్ రిజిస్టర్ లను, అటెండ్ రిజిస్టర్ లను సచివాలయ రికార్డులను పరిశీలించారు, అనంతరం గ్రామంలో గల చిత్త సేకరణ కేంద్రాన్ని పరిశీలించి, ప్రతి ఇంటి నుండి చెత్తన సేకరించి కేంద్రానికి తీసుకొని వచ్చి సంపాదన సృష్టించాలని పంచాయతీ కార్యదర్శిలకు ఆదేశాలు జారీ చేశారు ఈ కార్యక్రమంలో సి.బెళగల్ మండల విస్తరణ అధికారి ఈశ్వరయ్య స్వామి సి.బెళగల్ గ్రామ పంచాయతీ కార్యదర్శి సునీల్ రాణి, గ్రామ సర్పంచ్ ఎండి పాండురంగన్న , క్లాప్ మిత్రలు తదితరులు పాల్గొన్నారు.

# రాయల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో నిర్వహించిన సైన్స్ కార్నివల్ ఫెస్ట్

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్

**నంద్యాల ఫిబ్రవరి 22 సూర్య న్యూస్** పట్టణం లో నబి నగర్ నందు గల రాయల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆధ్వర్యంలో నిర్వహించిన సైన్స్ కార్నివల్ ఫెస్ట్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నంద్యాల జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ముఖ్య అతిథిగా హాజరై సైన్స్ కార్నివల్ ఫెస్ట్ కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ గ మాట్లాడుతూ "చిన్నారుల మెదడుల్లో శోధించు సాధించు" అనే తత్వాన్ని పెంపొందిస్తూ విజ్ఞానం ద్వారా శోధనలు చేస్తూ, భవిష్యత్‌ను నిర్మించుకునేలా విద్యార్థులను ప్రోత్సహిస్తున్న రాయల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ యాజమాన్యాన్ని అభినందించారు. అదే విధంగా నంద్యాల ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యం నంద్యాలలో ఎన్ఎండి ఫరూక్ గెలుపులో కీలక పాత్ర పోషించారని వారందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ ఎల్లప్పుడూ అండగా ఉంటానని ఈ సందర్భంగా వారు స్పష్టం చేశారు. ఈ సైన్స్ ఫెస్టులో విద్యార్థులు వివిధ విజ్ఞాన శాస్త్ర ప్రాజెక్టులను రూపొందించి, వాటి ప్రాముఖ్యతను స్వయంగా వివరించడం ఎంతో అభినందనియమన్నారు. ఇలాంటి కార్యక్రమాలు ప్రతి పాఠశాలలో నిర్వహించాలని పిలుపునిచ్చారు.



"శాస్త్ర విజ్ఞానం మాత్రమే భవిష్యత్తుకు మార్గనిర్దేశం చేయగలదు, కొత్త అవకాశాలను అందించగలదని ఎన్ఎండి ఫిరోజ్ ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం, సైన్స్ ఫెయిర్‌లో అత్యుత్తమ ప్రదర్శన చేసిన విద్యార్థులను ప్రోత్సహించేందుకు బహుమతుల ప్రదానం చేయడం జరిగింది . ఎన్ఎండి ఫిరోజ్ విజేతలకు బహుమతులను అందజేస్తూ, "ఈ చిన్నారులు శాస్త్ర పరిశోధనల పట్ల ఆసక్తిని కొనసాగిస్తూ, భవిష్యత్‌లో గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదగాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాయల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ డైరెక్టర్ డాక్టర్ .యాకుబ్ , కరెస్పాండంట్



ఇషాక్ వలి , ఏపీపీయూఎస్ఎంఏ జిల్లా అధ్యక్షులు బిజ్జం సుబ్బారెడ్డి ,నవభారత్ స్కూల్ కరెస్పాండెంట్ హుస్సేన్ ,మొయిన్ ,వికాస్ స్కూల్ కరెస్పాండెంట్ షాహీంషా వలి, సాయివాణి స్కూల్ కరెస్పాండెంట్ హుస్సేన్ బాషా, నలంద స్కూల్ కరెస్పాండెంట్ ఉత్తేజ్, నేషనల్ స్కూల్ ఖాజాహుస్సేన్ , అభ్యుదయ హుస్సేన్ వలి ,రవి , ఆల్ఫా స్కూల్ ఇర్ఫాన్, 19 వార్డు పోన్నాపురం ఇంచార్జ్ కోదూరు జగదీష్ మరియు పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పిల్లల భవిష్యత్తుకు అంగన్వాడి కేంద్రాలు పునాదులు

**ఐసిడిఎస్ సూపర్వైజర్ ప్రసన్న**


**రాయలసీమ కోఆర్డినేటర్ ఫిబ్రవరి 22 సూర్య న్యూస్** అంగన్వాడి కేంద్రాలు చిన్నపిల్లలభవిష్యత్తుకు పునాదులని ఐసిడిఎస్ చిప్పగిరి మండలం సూపర్వైజర్ ప్రసన్న



పేర్కొన్నారు. శనివారం స్త్రీ శ్రీ సంక్షేమ శాఖ ఆదేశాల మేరకు మండలంలోని అంగన్వాడి టీచర్లకు శిక్షణ తరగతులను చిప్పగిరి జడ్పీహెచ్ స్కూల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా టీచర్లు వివిధ రకాల చాప్టర్లను వేసి దాగివున్న నైపుణ్యాన్నివెలికి తీశారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ ప్రసన్న మాట్లాడుతూ, జిల్లా పిడి , ఆలూరు సిడిపిఓ ఆదేశాల మేరకు క్షణా తరగతులను ఉదయము నుండి సాయంత్రం వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.120 రోజుల జ్ఞాన జ్యోతి కార్యక్రమం ద్వారా పలు అభివృద్ధి అంశాలను నాలుగవ రోజు శిక్షణా తరగతులలో తెలియజేస్తున్నట్లు తెలిపారు. మున్ముందుకు ప్రభుత్వం అంగన్వాడి సెంటర్లను ప్రీస్కూల్ లో కలిపే ప్రయత్నంలో కూడా ఇవన్నీ యాక్టివిటీస్ తెలియజేస్తున్నట్లు తెలిపారు. కథలు పాటలు నాట్యాలు ద్వారా తెలియజేసి పిల్లల అభివృద్ధి, చిన్న తనం నుండి మంచి విద్యాబోధన పిల్లలకు నేర్పే విధంగా టీచర్లు అవగాహన కల్పించాలని సూపర్వైజర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ ఉపాధ్యాయురాలు భారతి, నాగమణి, తో పాటు మండలంలోని అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## రక్తదానం చేసిన మన్సూర్

**పామిడి ఫిబ్రవరి 22 సూర్య న్యూస్** పట్టణం లో టీచర్స్ కాలనీకి చెందిన కళ్యాణి అనె మహిళా గర్బ సంబంధిత వ్యాధితో బాధపడుతుంటే మెరుగైన వైద్యం కోసం డాక్టర్ దగ్గరికి




వెళ్ళగా అక్కడ ఉన్న డాక్టర్ ఈమెకు రక్తం తక్కువ ఉన్నుందున మెరుగైన వైద్యం చేయలేము చేస్తే ప్రాణాలకు ప్రమాదము అలాంటప్పుడు రక్తం కావాలన్నారు వెంటనే కళ్యాణి కుటుంబ సభ్యులు పామిడి అభయ బ్లడ్ డోనర్స్ సంప్రదించగా వెంటనే స్పందించిన అభయా బ్లడ్ డోనర్స్ సంస్థ పామిడి పట్టణనికి చెందిన మన్సూర్ కు తెలియజేశారు వెంటనే మన్సూర్ స్పందించి ఏమాత్రం ఆలోచించకుండా రక్తదానం దానం చేసారు అనంతరం కళ్యాణి ఎందుకు సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

### శ్రీ ఘటిక సిద్దేశ్వర స్వామి ఆలయ అభివృద్ధిలో

## మొదటి మెట్టు ముఖద్వారం ఎమ్మెల్యే కాకర్ల సురేష్

**శ్రీశ్రీశ్రీ ఘటిక సిద్దేశ్వరాలయ ముఖ ద్వారాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే**


**ఉదయగిరి ఫిబ్రవరి 22 సూర్య న్యూస్** సీతారాంపురం మండలం పోలంగారి పల్లి గ్రామ సమీపంలోని శ్రీ ఘటిక సిద్దేశ్వరాలయం వెళ్లే రహదారికి సుమారు 30 లక్షల రూపాయల





వ్యయంతో అతి సుందరంగా అన్ని హంగులతో కోమర శెట్టి వెంకట సుబ్బారావు, శుభ రత్నమ్మ దంపతులచే నిర్మించిన శ్రీశ్రీశ్రీ ఘటిక సిద్దేశ్వరాలయ ముఖద్వారాన్ని శనివారం ఉదయగిరి శాసన సభ్యులు కాకర్ల సురేష్ చేతుల మీదుగా ప్రారంభించారు. ముందుగా భారీ ఎత్తున బాణా సంచాలు పేల్చి పూల వర్షం కురిపిస్తూ, పురోహితులు, స్థానిక నాయకులు ముఖ ద్వారా నిర్మాణ దాతలు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ కి ఘన స్వాగతం పలికారు. అనంతరం అత్యంత భక్తి శ్రద్ధలు తో పురోహితుల మంత్రోచ్ఛరణల నడుమ కొబ్బరికాయ కొట్టి, రిబ్బన్ కటింగ్ చేసి ముఖద్వారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ముఖ ద్వారం మహా అద్భుతంగా నిర్మించారని, ఈ రహదారికి శోభ ఉట్టిపడుతుందన్నారు. భక్తి భావంతో ఇటువంటి కార్యక్రమాలు చేసే వారికి వెన్నుదన్నుల ఉంటానని తెలిపారు. శ్రీ ఇష్ట కామేశ్వరి ఘటిక సిద్దేశ్వర సమేత స్వామి ఆలయానికి వెళ్లేందుకు భక్తులు కూడా రహదారి తప్పకుండా సౌకర్యవంతంగా ఉంటుందన్నారు. శ్రీ ఘటిక సిద్దేశ్వర స్వామి ఆలయ అభివృద్ధిలో ముఖ ద్వార నిర్మాణం మొదటి మెట్టు అన్నారు. ఈ ప్రాంతాన్ని, ఉదయగిరి కోటతో కలిపి పర్యాటక రంగంగా అభివృద్ధి చేస్తానని తెలిపారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని నియోజకవర్గంలో 22 వాటర్ ప్లాంట్లను త్వరలో ప్రారంభిస్తున్నామని తెలిపారు.ఏ గ్రామంలో నీటి ఎద్దడి లేకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. దాతలను వారి కుటుంబ సభ్యులను ప్రత్యేకంగా ప్రశంసించారు. అనంతరం సీతారాంపురం మండలంలోని పలు గ్రామాల సమస్యలను నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా సమస్యల పరిష్కారానికి మార్గాలను తెలియజేసి, సమస్యలను పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ ఛైర్మన్ పొన్ను బోయిన చంచల బాబు యాదవ్, రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి, మండల కన్వీనర్ కప్ప ప్రభాకర్ రాజు, మాజీ జెడ్పిటిసి సభ్యులు కలివేల జ్యోతి, ఎడమ ప్రవీణ్ కుమార్, ముత్తం శెట్టి చెన్నకేశవలు, వెంగళ శెట్టి వెంకటేశ్వర్లు, సంగారెడ్డి జాషువా, ఇజ్రాయిల్, రఘురామయ్య, ముత్తూరు వెంకటసుబ్బయ్య, ఆదయ్య, వికాస్ బాబు, ఆలూరి శ్రీనివాసులు, రామచంద్రయ్య, వింజమూరు నాయకులు గణపం సుదర్శన్ రెడ్డి, వనిపెంట సుబ్బారెడ్డి, పాములపాటి మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

# నల్లమల అడవుల్లో పాదయాత్రగా తరలివస్తున్న భక్తులు

### మల్లన్న దర్శనానికి పోటెత్తిన భక్తజనం...జ్యోతిర్ముడి శివస్వాములకు స్పర్శదర్శనం







**శ్రీశైలం(దేవస్థానం) ఫిబ్రవరి 22 సూర్య న్యూస్** శ్రీగిరిలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులు తరలివస్తున్నారు. నల్లమల అటవీ ప్రాంతంలో పాదయాత్రగా శ్రీశైలం వైపు అడుగులు వేస్తున్నారు. భక్తుల శివనామస్మరణతో నల్లమల అటవీప్రాంతం మారుమో గుతుంది. ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి సైతం వేలాది మంది భక్తులు తరలివస్తున్నారు. మహాశివ రాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని దేవస్థానం ఉచిత, రూ.200, రూ.500, వృద్ధులు, చంటి పిల్లల తల్లులకు



ప్రత్యేక క్యూలైన్లను ఏర్పాటు చేశారు. అలాగే భక్తులు వేచిఉండే ఉచిత కంపార్ట్మెంట్లలో తాగునీరు, అల్పాహారం, బిస్కెట్లు, పాలు పంపిణీ చేస్తున్నారు.భక్తుల రద్దీతో క్షేత్ర పురవీధులన్నీ కళకళలాడాయి. జ్యోతిర్ముడి కలిగిన శివస్వాములకు చంద్రావతి కల్యాణ మండపంలో నాలుగు కంపార్ట్మెంట్లను ఏర్పాటు చేసింది. అలాగే విడతల వారీగా జ్యోతిర్ముడి కలిగిన శివస్వాములకు మల్లన్న స్పర్శదర్శనాన్ని కల్పి స్తున్నారు. పాతాళ గంగమార్గంలోని శివదీక్షా శిబిరాలలో జ్యోతిర్ముడి సమర్పించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## తడి,పొడి చెత్తపై అవగాహన కోసం స్పెషల్ డ్రైవ్

**జగ్గయ్యపేట ఫిబ్రవరి22 సూర్య న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం మరియు పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు స్పెషల్ డ్రైవ్ లో భాగంగా శనివారం జగ్గయ్యపేట మండలం ముక్త్యేశ్వరపురం గ్రామపంచాయతీలో ఇంటింటికి తిరిగి తడి చెత్త, పొడి చెత్త, ప్రమాదకరమైన చెత్త వేరువేరుగా గ్రామపంచాయతీ శానిటేషన్ సిబ్బందికి ఇవ్వాల్సిన అవసరం పై అవగాహన కల్పించారు.తడి చెత్తను ఉపయోగించి చెత్త నుండి సంపద తయారీ కేంద్రంలో వానపాములను ఉపయోగించి వర్మి కంపోస్ట్ ను తయారుచేస్తారని, పొడి చెత్తను సెగ్రిగేషన్ చేయడం జరుగుతుంని తెలిపారు. గ్రామంలోని ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమం ద్వారా అవగాహన పొంది గ్రామపంచాయతీకి సహకరించాల్సిందిగా పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి కోరారు.మైకు ద్వారా ప్రచారం చేసుకుంటూ ప్రతి వీధిలో ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించడం కోసం సచివాలయ సిబ్బంది పారిశుధ్య కార్మికులు క్లాప్ మిత్రాలు పాల్గొన్నారు.




## శక్తీ మైత్రి మహిళా సంగం ఆధ్వర్యంలో రక్తదానం

**ధర్మవరం ఫిబ్రవరి 22 సూర్య న్యూస్ :** ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల లో మెడికల్ క్యాంపు మరియు రక్త దాన శిబిరం ఏర్పాటు చెయ్యడం జరిగింది.డిస్ట్రిక్ట్ లెప్రసి ఎయిడ్స్ మరియు టి బి ఆఫీసర్ డాక్టర్ .తిప్పయ్య ఆధ్వర్యం లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ జీ వి సురేష్ బాబు ఎన్ ఎస్ ఎస్ కోఆర్డినేటర్ మల్లికార్జున వారి సహకారం తో దాదాపు 40 మంది విధ్యార్థులు మరియు అధ్యాపక బృందం రక్తదానం చేయడం జరిగింది. ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి హిందుపురం ప్రభుత్వ బ్లడ్ బ్యాంకు సిబ్బంది అయిన సాయి తేజ ల్యాబ్ టెక్నీషియన్ నందకుమార్ ల్యాబ్ టెక్నీషియన్ వీరాంజినేయులు పైలట్ రక్తాన్ని సేకరించడం జరిగింది అలాగే ధర్మవరం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి డాక్టర్ చంద్రిక. పిల్లలకి హెల్త్ మీద అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.విద్యార్థినీయులకి నెలసరి మరియు పౌష్టికాహహారం మరియు కాన్సర్ గురించి అవగాహన కల్పించారు.డాక్టర్ .తిప్పయ్య మాట్లాడుతూ రక్త దానం ప్రాముఖ్యతను విద్యార్థులకి తెలియచేసారు యువత రక్త దానం చేయడానికి ముందుకు రావాలని కోరారు.ఈ కార్యక్రమం లో హెచ్ ఐ వి ప్రివెన్షన్ యూనిట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.నారాయణమ్మ హెచ్ ఐ వి ప్రివెన్షన్ యూనిట్ ప్రాజెక్ట్ మేనేజర్ డ.నవీన్ కుమార్ కళాశాల సిబ్బంది మరియు విద్యార్థులు పాలుగొని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు



## కంప్యూటర్ ప్రింటర్ బహుకరణ

**రావులపాలెం ఫిబ్రవరి 22 సూర్య న్యూస్ :** మండల పరిధిలో గల రావులపాడు యూపీ స్కూలుకు పవన్ రెడీ మేట్స్ వస్త్రా దుకాణ యజమాని మూర్తి సుమారు 20వేల రూపాయలు విలువైన ప్రింటర్ బహుకరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సునీత మాట్లాడుతూ ఈ ప్రింటర్ వల్ల శ్రమ తగ్గడమే కాకుండా సమయం వృధా కాకుండాడమే కాకా జిరాక్స్ లకు పెట్టె ఖర్చు మిగులుతధాని, అలాగే ముఖ్యంగా విద్యార్థులకు ఎన్నో పాఠ్య సంబంధించిన విషయాలు ప్రింట్ తీసి సులువుగా బోధించటానికి ఉపాద్యాయులుకు వెసులుబాటు కలుగుతుంది అన్నారు.ఇంతటి ఉదార స్వభావం గల మూర్తి సంపాదించడమే కాదు, సేవ భావం కలిగి ఉండాలనే గుణం కలిగి ఉండడం అభినందించదగ్గ విషయం అని విద్యార్థులు, ఉపాద్యాయులు తరుపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు యెస్ జ్యోతిబాస్, కె వి శేఖర్, శ్యామల కుమారి,వీరవేణి, మేరీ జోన్స్, హిమాజ,వెంకటలక్ష్మి, పద్మజ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



### అంగన్వాడి 120 రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా

## నాలుగు రోజు శిక్షణ కార్యక్రమం

**దేవరపల్లి ఫిబ్రవరి 22సూర్య న్యూస్ :** దేపవరపల్లి హైస్కూల్ లో ఎంఈఓ తిరుమల దాస్ హెచ్ఎం శ్రీలక్ష్మి అధ్యక్షతన జరుగుతున్న అంగన్వాడి 120 రోజుల శిక్షణ కార్యక్రమంలో నాలుగో రోజున శిక్షణ కార్యక్రమానికి AMO గౌరీ శంకర్, A. P. C ఎస్ సుభాషిని మేడం విజిట్ చేయడం జరిగింది కార్యక్రమంలో మాట్లాడుతూ అంగన్వాడీ సెంటర్ ను ఫౌండేషనల్ స్కూల్స్ గాను, అంగన్వాడీ టీచర్లను ఈసీసీఈ టీచర్లు గాను సంబోధించాలని సూచించడం జరిగింది మరియు సెంటర్లను ఏ విధంగా బలోపేతం చేయాలి అనే అంశాలపై తగు సూచనలు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో సిడిపిఓ నాగలక్ష్మి అంగన్వాడి సెంటర్లో జరుగుతున్న కార్యక్రమాలను వివరించడం జరిగింది. ఈనాటి కార్యక్రమంలో సృజనాత్మకతకు సంబంధించిన అంశాలను చాలా అద్భుతంగా ప్రదర్శించారు. మరియు ఈసీసీ డే ని ఆహ్లాదకరమైన వాతావరణంలో నాటకీకరణ రూపంలో చేయడం జరిగింది. జిల్లా రిసోర్స్ పర్సన్ మహాలక్ష్మి, విజయశాంతి, శ్రీదేవి, నీరజ, విజయలక్ష్మి, శశికళ కు శిక్షణ ఇవ్వడం జరుగుతుంది.



## హెల్త్ స్క్రీనింగ్ స్పెషల్ డ్రైవ్

**ప్రొద్దుటూరు ఫిబ్రవరి 22 సూర్య న్యూస్** మండలపరిధిలోని గోపవరం పంచాయతీ భగత్ సింగ్ కాలనీ లో జరుగతున్న స్కూల్ హెల్త్ స్క్రీనింగ్ స్పెషల్ డ్రైవ్ ను, ఎన్ సీ డి 3.0 సర్వే ను, వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం అమలును ఉప జిల్లా వైద్య,



ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ శివ ప్రసాద్ రెడ్డి పరిశీలించి సలహా సూచనలు చేశారు.ఈ సందర్బంగా డాక్టర్ మాట్లాడుతూ ఇంటింటికి ఎన్ సీ డి 3.0 సర్వే కు వస్తున్న ఆరోగ్య సిబ్బందికి సహకరించి ఆరోగ్య పరీక్షలు చేపించి కొని ఆరోగ్య సమస్య లు క్యాన్సర్ టీ బీ లాంటి వి ఉంటే తెలపడం ద్వారా చికిత్స పొంది ఆరోగ్యవంతం గా ఉండవచ్చు అని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో హెల్త్ ఎ డ్యుకేటర్ వెంకటేశ్వర్లు సీ హె చ్ ఓ కృష్ణమ్మ సూపర్ వైజర్స్ బి ఎ వర ప్రసాద్ సీ హె చ్ ఓ బేబీ ఏ ఎన్ యం లు నాన్సీరాణి లలిత ఆశా కార్యకర్తలు స్వర్ణలత శ్రీవాణి పాల్గొన్నారు.

# రైతన్నలకు మట్టే కరువు..!

### వెంచర్లకి మట్టి తోలడానికి అనుమతులు అవసరం లేదా వరదల్లో కొట్టుకు పోయినా రైతులు పొలాల్లోకి మట్టి తొలుకుంటా మంటే అనుమతులు కావాలి.. కొండ దిగి వాహనాల్లో తరలి పోతున్న ఆపె అధికారులు లేరా..!

**ఎన్టీఆర్ బ్యూరో ఫిబ్రవరి 22 సూర్య న్యూస్** జగ్గయ్యపేట నియోజకవర్గం మండలం అన్నవరం గ్రామ రెవెన్యూ పరిధిలో గతంలో కలెక్టర్ సొసైటీ కి కొంత భూమి కేటాయింప,ఆ భూమి నుంచి అక్రమంగా గ్రావెల్ తరలింపుగ్రామ రైతులు అవసరాలకు మాత్రం ఆంక్షలు .కానీ వ్యాపార నిమిత్తం గ్రామం సరిహద్దులు దాటి పోతున్న మట్టి ట్రాక్టర్లు,రైతుల పొలాలు వరదల్లో కొట్టుకు పోతే మట్టి కోసం అర్జీలు చేసుకున్న. అనుమతి కోసం కాలయాపన.పంటసాగు కు రైతులు కొందరు చేతనైనంత సాగుచేసుకోగా, మరి కొందరు సాగుచేసుకోలేక వదలి వేసిన వైనం,కానీ మట్టి ట్రాక్టర్లు ఊరు దాటుతూ రాచమార్గంలో పోతున్న అధికారులు అడ్డుచెప్పడం లేద%శీ%టున్న గ్రామ ప్రజలు,ఓ గ్రామ రెవెన్యూ అధికారి కుమారుడు దగ్గరుండి మరి మట్టి తరలిస్తున్నారని ఆరోపిస్తున్న సర్పంచ్, గ్రామస్తులు.టీడీపీ మెయిన్ లీడర్



మేనల్లుడు దగ్గర పని చేస్తున్న వీఆర్వో కుమారుడు.దీని వెనుక ఎవరెవ్వరున్నారని విచారణజరిపి వారిపై చర్యలు తీసుకోవాలంటున్న గ్రామస్తులు.అక్రమాలను అడ్డుకొని ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చి కట్టుదిట్టం చేయవలసిన వారే ఇలా అక్రమాలకు పాల్పడితే ఎలా అంటున్న స్థానికులు.మేము నీతీ మంతులం అంటారు కదా ఇదేం పని అని ప్రశ్నలు సంధిస్తున్న గ్రామస్తులు. ఉన్నతాధికారులు పర్యవేక్షించి ఆక్రమణలకు చోటు కల్పించకుండా ,అనుమతిలేని వాహనాలు సీజ్ చేయాలని కోరుతున్న గ్రామస్తులు.అక్రమ త్రవ్వకాలు ప్రదేశం కు చేరుకుని నిలుపుదల చేసిన సంబంధిత సొసైటీ అధికారులుమండల తహసీల్దార్ కు ఫిర్యాదు చేసిన సొసైటీ అధికారులు.

# సాంప్రదాయ వ్యవసాయానికి సాంకేతికత అవసరం

### రైతుకు సాగు సులభతరం, లాభదాయకం కావాలన్నదే ప్రభుత్వ లక్ష్యం..రైతు బడి అగ్రి ఎక్స్ పోలో ఎమ్మెల్యే పరిటాల సునీత


### రాప్తాడు సమీపంలో రైతు బడి అగ్రి ఎక్స్ పోకు మంచి స్పందన....వేలాదిగా తరలివచ్చిన రైతులు, షోను తిలకించిన నేతలు

### స్వేదం చిందిస్తున్న రైతుకు ప్రభుత్వం అండగా ఉంది.. పరిటాల శ్రీరామ్

### డ్రిప్పు, స్ప్రింక్లర్ల సబ్సిడీపై త్వరలో ముఖ్యమంత్రిని కలుస్తాం.. కాల్వ శ్రీనివాసులు

### గాల్లో తిరిగిన జగన్ కు ఇప్పుడు రైతులు గుర్తుకొచ్చారా.. మంత్రి సవిత

**శ్రీ సత్య సాయి బ్యూరో ఫిబ్రవరి 23 సూర్య న్యూస్ :** సాంప్రదాయ వ్యవసాయానికి సాంకేతికత జోడించి అధిక దిగుబడులు, రైతులకు లాభం చేకూర్చడమే ప్రభుత్వ లక్ష్యమని












బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, రాయదుర్గం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు,ధర్మవరం టీడీపీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. రాప్తాడు సమీపంలో రైతుబడి సంస్థ నిర్వహించిన అగ్రీ ఎక్స్ పోకు మంచి స్పందన లభించింది. రైతుబడి వ్యవస్థాపకులు రాజేంద్ర రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ప్రదర్శనలో సుమారుగా 300 కంపెనీల వరకు తరలివచ్చి 700అత్యాధునిక వ్యవసాయ పరికరాలను ఇక్కడ ప్రదర్శలో ఏర్పాటు చేశారు.ఆధునిక పద్ధతిలో వ్యవసాయం ఎలా చేయాలి? ఏ సమయంలో ఎలాంటి ఎరువులు వాడాలి..ఇలాంటి అనేక అంశాలను వివరిస్తూ ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి సవితతో పాటు ఎమ్మెల్యేలు పరిటాల సునీత, కాల్వ శ్రీనివాసులు, పల్లె సింధూర రెడ్డి, అమిలినేని సురేంద్ర, మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్ రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి,ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ ఇతర నాయకులు హాజరయ్యారు. వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు కూడా ఈ కార్యక్రమానికి వచ్చి ఎక్స్ పోను తిలకించారు.రాప్తాడు నియోజకవర్గం నుంచే కాకుండా అనంతపురం జిల్లా వ్యాప్తంగా పలు ప్రాంతాల నుంచి రైతులు తరలివచ్చి ఈ వ్యవసాయ ప్రదర్శనను తిలకించారు.

**ఆధునిక పద్ధతులపై రైతులకు అవగాహన అవసరం.. పరిటాల సునీత..** ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ గతంలో జాకీ పరిశ్రమ ఏర్పాటు చేసిన చోట..అగ్రీ ఎక్స్ పో నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు.రాప్తాడు ప్రాంతంలో ఈ ప్రదర్శన నిర్వహించినందుకు రైతుబడి వ్యవస్థాపకులు రాజేంద్రరెడ్డిని ఆమె అభినందించారు.ఇక్కడ రెండు రోజుల పాటు ప్రదర్శన ఉంటుందని ప్రతి ఒక్క రైతు ఈ ప్రదర్శనను తిలకించి.. ఆధునిక వ్యవసాయ పద్ధతుల గురించి తెలుసుకోవాలన్నారు. చాలామంది రైతులకు ఏ సమయంలో ఎరువులు వేయాలి...ఏ సమయంలో పంటలు కోత చేయాలి..ఇలాంటి అంశాల గురించి అవగాహన లేక చాలా నష్టపోతున్నారన్నారు. ఇలాంటి వారికి సరైన సమయంలో సలహాలు, సూచనలు అవసరమని అభిప్రాయపడ్డారు.అగ్రీ ఎక్స్ పోలు వల్ల రైతులకు ఎంతగానో ఉపయోగపడు తుందన్నారు.కేవలం ప్రభుత్వమే కాకుండా ఇలా ప్రైవేటు సంస్థలు కూడా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం హర్షనీయమన్నారు.అనంతపురం జిల్లా వంటి కరవు ప్రాంతానికి డ్రిప్పు, స్ప్రింక్లర్లు తీసుకొచ్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకి దక్కుతుందన్నారు.గత ప్రభుత్వంలో ఈ పరికరాలు ఇవ్వక రైతులు చాలా ఇబ్బందులు పడ్డారని..అలాగే చివర్లో ఇచ్చిన పరికరాలు కూడా నాసిరకంగా ఉండటం వల్ల రైతులు నష్టపోయారన్నారు.చంద్రబాబు మళ్లీ ముఖ్యమంత్రి అయిన తర్వాత రైతులకు సబ్సిడీపై డ్రిప్పు, స్ప్రింక్లర్లు అందిస్తున్నామన్నారు.అయితే 10 ఎకరాలు ఉన్న రైతుకు కూడా 90% సబ్సిడీతో డ్రిప్పు, స్ప్రింక్లర్లు ఇవ్వాలన్నది రైతుల నుంచి విజ్ఞప్తి ఉందని అందుకే దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబును కూడా కోరామన్నారు.పంట వేసిన ప్రతి ఒక రైతు లాభపడే విధంగా ఈ ప్రభుత్వం చర్యలు



తీసుకుంటోందని ఆమె స్పష్టం చేశారు.అనంతపురం జిల్లాని హార్టికల్చర్ హబ్ గా చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు అన్ని రకాలుగా ప్రయత్నాలు చేస్తున్నారని పరిటాల సునీత అన్నారు.

**వ్యవసాయంలో వస్తున్న మార్పులను రైతులు గమనించాలి.. పరిటాల శ్రీరామ్..** ఒకప్పుడు సాంప్రదాయ పద్ధతులతో వ్యవసాయం చేసి రైతులు లాభాలు చూశారని..అయితే ప్రస్తుతం రైతులు చాలావరకు నష్టాలు చూస్తున్నారన్నారు. ఇలాంటి సమయంలో రైతులకు వ్యవసాయం లాభసాటిగా మారడానికి యాంత్రీకరణ, ఆధునిక పద్ధతులు చాలా అవసరం అన్నారు.ఒకప్పుడు ఎడ్లతో వ్యవసాయం చేసేవారు ట్రాక్టర్ వరకు వచ్చారని అన్నారు. బోర్లు, బావుల ద్వారా నీరు అందించే రైతులు ఇప్పుడు డ్రిప్ స్ప్రింక్లర్లు ఉపయోగిస్తున్నారన్నారు.20 ఏళ్ల క్రితం ముఖ్యమంత్రి చంద్రబాబు దీనిని తీసుకొచ్చినప్పుడు అందరూ నమ్మలేదని. అయితే ఇప్పుడు ప్రతి వ్యవసాయ పొలంలో డ్రిప్పు, స్ప్రింక్లర్లు కామన్ గా మారిపోయాయన్నారు. అత్యాధునిక పద్ధతులను అవలంభిస్తూ రైతులు వ్యవసాయాన్ని సులభతరం చేసుకోవడమే కాకుండా..పెట్టుబడులు తగ్గించే మార్గం కూడా ఉంటుందన్నారు. ఇలాంటి వాటిని ఎప్పటికప్పుడు రైతులకి అందించేందుకు ప్రభుత్వం కూడా కృషి చేస్తోందన్నారు. ఇలాంటి ప్రదర్శనలు నిర్వహించడం ద్వారా ఎంతో మంది రైతులకు అవగాహన కలిగే అవకాశం ఉంటుందన్నారు.రాష్ట్ర స్థాయిలో నిర్వహించే ప్రదర్శనలు కంటే..ఇలా నియోజక వర్గాల్లో ఏర్పాటు చేసే ప్రదర్శనలను ఎక్కువమంది వచ్చి చూసే అవకాశం కనిపిస్తోందన్నారు. రైతులు పంట పెట్టేముందు అన్ని అంశాలు పరిగణలోకి తీసుకొని ముందుకెళ్లాలని ఈ సందర్భంగా శ్రీరామ్ విజ్ఞప్తి చేశారు..

**అధికారంలో ఉన్నప్పుడు జగన్ రెడ్డి గాల్లో తిరిగారు... మంత్రి సవిత...** అనంతపురం జిల్లాని ఇండస్ట్రియల్ హబ్ గా మార్చడమే కాకుండా..హార్టికల్చర్ హబ్ గా మార్చేందుకు ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అనంతపురం జిల్లా పై ప్రత్యేకంగా దృష్టి సారించారని..ఇక్కడి రైతులకు సాగు, తాగునీరు అందించింది కూడా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడేనన్నారు.రైతులు నార వేసే దగ్గర నుంచి దిగుబడి తీసుకునే వరకు అన్ని సందర్భాల్లో ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు.ఇలాంటి ప్రదర్శనలు ద్వారా రైతులకు ఎన్నో ప్రయోజనాలు ఉంటాయని ఆమె అభిప్రాయపడ్డారు.గత ఐదేళ్లలో రైతుల గురించి ఏమాత్రం పట్టించుకోని జగన్..ఇప్పుడు ఏదో రైతులపై ప్రేమ ఉన్నట్టు నటిస్తున్నారన్నారు.అధికారంలో ఉన్నప్పుడు గాల్లో తిరిగి ఇప్పుడు జనాన్ని వెంటబెట్టుకుని షోలు చేస్తున్నారని మండిపడ్డారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఉందని చెప్పినా వినకుండా జనాన్ని వేసుకొని గుంటూరు మిర్చి మార్కెట్ యార్డ్ కు వెళ్లారని ధ్వజమెత్తారు.అప్పుడు.. ఎప్పుడూ రైతులకు అండగా ఉండేది ముఖ్యమంత్రి చంద్రబాబు మాత్రమేనని ఆమె స్పష్టం చేశారు.

**త్వరలో ముఖ్యమంత్రిని కలుస్తాం..కాల్వ శ్రీనివాసులు..** సాంప్రదాయ వ్యవసాయానికి ఆధునికత జోడిస్తూ సాగును సులభతరం చేయడమే కాకుండా రైతులకు మంచి దిగుబడులు వచ్చే అవకాశం ఉందని రాయదుర్గం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు అభిప్రాయపడ్డారు.రైతు బడి అగ్రి ఎక్స్ పో కార్యక్రమాన్ని నిర్వహించిన రాజేందర్ రెడ్డిని ఆయన అభినందించారు.ఇటీవల ప్రభుత్వం హార్టికల్చర్ ఎన్ క్లేవ్ కార్యక్రమాన్ని నిర్వహించిందని,ఇలాంటి కార్యక్రమాల వల్ల రైతులకు ఎంతగానో ప్రయోజనం ఉంటుందన్నారు.ఏ ప్రాంతంలో అయితే ఎక్కువ పంట విస్తీర్ణంలో ఉంటుందో ఆ ప్రాంతాన్ని ఆ పంటకు క్లస్టర్ గా మార్చే విధానాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొచ్చాయన్నారు.ఇందులో భాగంగా అనంతపురం జిల్లాని బనానా క్లస్టర్ గా మారుస్తున్నట్లు చెప్పారు. అరటిపంట దిగుబడులు పెంచడమే కాకుండా దేశ విదేశాలకు ఎగుమతి చేయడం, రైతులకు అత్యాధునిక వ్యవసాయ పద్ధతులను తీసుకొచ్చేందుకు ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోందన్నారు. ప్రస్తుతం జిల్లాలో ఐదు ఎకరాలు ఉన్న రైతులకు మాత్రమే 90% సబ్సిడీతో డ్రిప్పు స్ప్రింక్లర్లు అందుతున్నాయని.. అయితే 10 ఎకరాలు ఉన్న రైతుకు కూడా 90 శాతం సబ్సిడీ ఇవ్వాలన్న అంశంపై జిల్లాలోని ప్రజా ప్రతినిధులందరూ కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబును కలుస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుత మున్సిపల్ చైర్మన్ జె.సి ప్రభాకర్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు కోల్లకుంట అంజనప్ప, సంబంధిత జిల్లా అధికారులు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అధికారులు,అనధికారులు, తదితరులు పాల్గొన్నారు.

సూర్య
ఆదివారం 23 ఫిబ్రవరి, 2025

### ప్రజా సమస్యల పరిష్కారానికే

# ప్రజా దర్బార్

**ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి**

**మహానంది ఫిబ్రవరి 22 సూర్య న్యూస్:** ప్రజల సమస్యలు పరిష్కారానికి ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి



పేర్కొన్నారు. శనివారం మహానంది లోని తహసిల్దార్ కార్యాలయం వద్ద నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. అనంతరం మండలంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై వినతి పత్రాలను స్వీకరించారు. అలాగే గాజులపల్లె టిడిపి నాయకులు గంగవరపు ఉమా మహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో,గాజులపల్లె గ్రామంలోని మెట్ట యందు డ్రైన్లు సరిగ్గా లేక,డ్రైనేజీ మురుగునీరు ముందుకు పారే విధంగా లేకపోవడంతో, ఈ సమస్యతో ఇబ్బందులు పడుతున్నామని, మహాదేవపురం రోడ్డు యందు వర్షాలు కురిసినప్పుడు వర్షపు నీరు రోడ్డుపై నిలబడి ఇబ్బందులు పడుతున్నామని,రోడ్డుకు, డ్రైన్లకు నిధులు మంజూరు చేసి, సమస్యలను పరిష్కరించాలని స్థానికుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వినతి పత్రం అందజేశారు. శ్రీశైలం దేవస్థానం మాజీ ధర్మకర్తర రవి స్వామి ఆధ్వర్యంలో, బసాపురం గ్రామ సమీపంలోని రైల్వే ట్రాక్ వద్ద ఉన్న పొలాలకు విద్యుత్ సౌకర్యం కల్పించాలని ఎమ్మెల్యేకు వినతి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజా సమస్యలపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపి, సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రమాదేవి, మండల అధ్యక్షురాలు బుడ్డారెడ్డి యశస్విని,కేసి కెనాల్ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ బన్నూరు రామలింగారెడ్డి, మండల స్పెషల్ ఆఫీసర్ మురళీకృష్ణ, ఎంపీడీవో మహమ్మద్ దౌలా, ఆలయ ఈవో ఎన్. శ్రీనివాసరెడ్డి, మండల వ్యవసాయ అధికారి నాగేశ్వర్రెడ్డి, విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రెడ్డి, మహానంది ఎస్ ఐ ఎన్. రామ్మోహన్ రెడ్డి, మండల విద్యాశాఖ అధికారి రామసుబ్బయ్య, ఏపీవో మనోహర్, ఆర్ ఐ సుబ్బారావు, సర్పంచ్ అస్లాం భాష, టిడిపి నేతలు నరాల చంద్రమౌళీశ్వర్ రెడ్డి, గంగవరపు శశికళ కొండారెడ్డి, గంగిశెట్టి మల్లికార్జున, పాణ్యం శ్రీనివాసులు, జనసేన మండల అధ్యక్షుడు మారెడ్డి రామయ్య, జనసేన నాయకులు నల్లబోతుల మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

## పెళ్లి పెద్ద బ్రహ్మానందీశ్వరుడికి ఆహ్వానం

**మహానంది ఫిబ్రవరి 22 సూర్య న్యూస్:** మహానందిలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు సందర్భంగా పెళ్లి పెద్దగా వ్యవహరించేందుకు బ్రహ్మానంద ఈశ్వరుడికి






ఆహ్వానించేందుకు శ్రీ కామేశ్వరి సహిత మహానందిశ్వర స్వామి శనివారం సాయంత్రం నంద్యాల కు చేరుకున్నారు. ఈ సందర్భంగా బ్రహ్మానందం ఈశ్వర స్వామి దేవస్థానం ఈవో వేద పండితులు పూర్ణకుంభంతో మేళ తాళాలతో స్వామివారికి ఘనంగా ఆహ్వానం పలికారు లక్ష్మీ గణపతి దేవస్థానం లో విడది లో ప్రత్యేక పూజలు నిర్వహించి హారతులు ఇచ్చారు. ఈ సందర్భంగా మహానంది దేవస్థానం వేద పండితులు రవిశంకర్ అవధాని మాట్లాడుతూ శివరాత్రి పండుగ సందర్భంగా మహానందిసరం కళ్యాణం పెళ్లి పెద్దగా వ్యవహరిస్తున్న బ్రహ్మానందీశ్వర స్వామిని గత కొన్ని శతాబ్దాలుగా ఆహ్వానించడం జరుగుతుందన్నారు. ఆదివారం నంద్యాల పట్టణంలో శ్రీ బ్రహ్మానందం ఈశ్వర స్వామి, శ్రీ కామేశ్వరి సైత మహానందీశ్వర స్వాములకు గ్రామోత్సవం నిర్వహించి శ్రీ కామేశ్వరి సహిత మహానందీశ్వర స్వామి ఆయన వెంట మహానందికి తీసుకొని వెళ్లడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి నల్ల కాలువ శ్రీనివాసరెడ్డి, ఆల ఏఈఓ మధు, వేద పండితులు రవిశంకర్ అవదాని, శాంతిరాం బట్, నాగేశ్వర శర్మ, హనుమంత రాయి శర్మ , ఆర్.ఏస్. శ్రీను, శశిధర్ రెడ్డి, లక్ష్మయ్య, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

### ప్రాథమిక పాఠశాల భవనం ముందు ఏర్పాటు చేయనున్న

## విద్యుత్తు ట్రాన్స్ఫార్మర్ను తొలగించండి

**హొళగుంద ఫిబ్రవరి 23 సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని స్థానిక శ్రీరామ్ నగర్ కాలనీలో గల ప్రాథమిక పాఠశాల ఆవరణ ముందు అనధికారికంగా విద్యుత్ స్తంభాలు,



ట్రాన్స్ఫర్మర్ను ఏర్పాటు చేశారని వాటిని తొలగించాలని స్థలదాతలు విద్యాశాఖ అధికారి జగన్నాథమ్మకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా స్థల దాతలు మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాల ముందు పాఠశాల స్థలములో విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసి ట్రాన్స్ఫర్మర్ను కూర్చోబెట్టినందుకు చర్యలు చేపడుతున్నారని అయితే సంబంధిత పాఠశాల విద్యాశాఖ అధికారులకు తెలియపరచకుండా పాఠశాల మైదానంలో విద్యుత్ స్తంభాలు ట్రాన్స్ఫర్మర్లను ఏర్పాటు చేయటం పట్ల స్థానికులు అభ్యంతరం చేశారని అందుకే సదరు అధికారులు ఏర్పాటుచేసిన విద్యుత్ స్తంభాలు ,ట్రాన్స్ఫర్మర్లను వెంటనే రద్దు పరచి వాటిని తీసివేయాలని మండల విద్యాశాఖ అధికారి జగన్నాథం విద్యుత్ శాఖ అధికారులకు కోరారు.

## ఉపాధి హామీ పనులను తనికి చేసిన ఎంపిడిఓ

**నందవరం ఫిబ్రవరి 22 సూర్య న్యూస్:** మండలంలోని మాచాపురం గ్రామంలో జరుగుతున్న మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పనులను శనివారం ఎంపీడీఓ



పుల్లయ్య తనిఖీ చేశారు. ఈ సంద్భంగా ఉపాధి కూలీలతో ఆయన సమావేశమై మాట్లాడు తూ. ప్రభుత్వం ప్రకటించిన కొలతల ప్రకారం పనులు పూర్తి చేసి దినసరి కూలి రూ.300 పొందాలని, జాబ్ కార్డుల్లో ఒకరి పేరు మీద మరొకరు రాకూడదని, జాబ్ కార్డులో ఉన్నవారే ఉపాధి పనికి రావాలని, ఉదయం 6గంటల నుంచి 11గంటల లోపు పనులను పూర్తి చేసుకోవాలని సూచించారు.కూలీల హాజరు రిజిస్టర్ ను తనిఖీ చేశారు.వేసవి ఎండల తీవ్రత పెరుగుతున్నందున పని ప్రదేశంలో కూలీలు సేద తీరేందుకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని, ఎండల బారిన పడకుండా ఉండేందుకు ఓఆర్ఎస్ పాకెట్లను అందుబాటులో ఉంచాలన్నారు.కొలతల ప్రకారం పని వివరాలను పక్కాగా రికార్డుల్లో నమోదు చేయాలన్నారు. కూలి డబ్బులు సక్రమంగా బ్యాంకు ఖాతాలో పడుతున్నాయా అడిగి తెలుసుకున్నారు.పని ప్రదేశంలో ఏమైనా ఇబ్బందులు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని కూలీలకు సూచించారు. ఈ కార్యక్రమం లో ఏపిఓ శ్రీనివాసులు, టెక్నికల్ అసిస్టెంట్ శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

### అధిక సాంద్రత పద్ధతిలో ప్రతి సాగుతో...

# లాభాలు మరియు అధిక దిగుబడి

**ఎన్టీఆర్ బ్యూరో ఫిబ్రవరి 22 సూర్య న్యూస్** చందర్లపాడు లో అధిక సాంద్రత పద్ధతిలో ప్రతి సాగుతొ లాభాలు అధిక దిగుబడి డాక్టర్. కే. ఎల్ రావు కృషి విజ్ఞాన కేంద్రం, గరికపాడు ప్రోగ్రాం కో ఆర్డినేటర్ డాక్టర్ అచ్యుత రాజుగ ఆధ్వర్యంలో చందర్లపాడు లో మరియు గ్రామంలో చందర్లపాడు మండల రైతు ఉత్పత్తిదారుల సంస్థ కార్యనిర్వాహన భవనంలో రైతు ఉత్పత్తిదారులతో అధిక సాంద్రత ప్రతిసాగు మరియు పత్తి నాణ్యతపై రైతులు శాస్త్రవేత్తలు ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం, గరికపాడు ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్. కె. అచ్యుత రాజు అధిక సాంద్రత గురించి మాట్లాడుతూ అధిక సాంద్రత పద్ధతి పత్తి సాగు ద్వారా మొక్కల సంఖ్య 20వేల వరకు ఉంటుందన్నారు ఒకేసారి పత్తి పత్తితీతతో నాణ్యత బాగుంటుందన్నారు. మొత్తం 12 నుంచి 13 క్వింటాలు దిగుబడి సాధించవచ్చును



అన్నారు. అధిక సాంద్రత లో డిసెంబర్ తర్వాత పత్తి పంట అనంతరం మొక్కజొన్న ఆపరాలు సాగు చేసుకోవచ్చుని తెలిపారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్ర సస్యరక్షణ విభాగపు, శాస్త్రవేత్త డాక్టర్. ఎన్. రాజశేఖర్ పత్తిలో గులాబీ రంగు పురుగు యాజమాన్య పద్ధతులు మరియు వివిధ పంటల్లోని లింగాకర్షణ బుట్టల ప్రయోజనాల గురించి రైతులకు వివరించారు డాక్టర్.పిఎన్. శివప్రసాద్, సేద్య విభాగము మొక్కజొన్నలో మరియు వరిలో కలుపు యాజమాన్య పద్ధతులు గురించి రైతులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చందర్లపాడు మండల రైతు ఉత్పత్తిదారుల సంస్థ ప్రెసిడెంట్ సీతంశెట్టి రామారావు , సెక్రెటరీ పరిటాల. శ్రీనివాసరావు, గుడిపూడి వెంకటేశ్వరరావు (ట్రెజరీ) పితానియ్య , బోర్డు మెంబర్ జె నాగరాజు ఏ.పీ. ఎం , పి. నాగమణి, అకౌంటెంట్ మరియు పి. మహేంద్ర, రైతు మిత్ర మన్నే. వేణు, ఎక్స్ ప్రెసిడెంట్ గ్రామ రైతులు గ్రామ రైతులు మరియు ఇతర కె. వి. కే సిబ్బంది పాల్గొన్నారు.

### ఆరోగ్యం-క్రమశిక్షణతో కూడిన

# చదువు చదవాలి

**పిల్లలకు ఆటలు తగిన వ్యాయామం అవసరం**

**కొత్తపేట ఎస్సై జి. సురేందర్**

**కొత్తపేట ఫిబ్రవరి 22 సూర్య న్యూస్ :** ప్రతి విద్యార్థి చదువుతో పాటు ఆటలు ఆడాలని అప్పుడే విద్యార్థి మానసికంగా అభివృద్ధి చెందుతారని కొత్తపేట సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్





జి.సురేంద్ర అన్నారు.కొత్తపేట భాష్యం విద్యాసంస్థ వారి ఆధ్వర్యంలో స్థానిక సిద్ధార్థ కాలేజీ ఆవరణ నందు కోనసీమలో గల భాష్యం విద్యార్థుల ఆటల-పోటీలు శనివారం ప్రారంభమైనవి. ఈ ఇంట్రా జోనల్ స్పోర్ట్స్ మీట్లో పాలకొల్లు, నరసాపురం, మండపేట, అమలాపురం, ముమ్మిడివరం, తాటిపాక, మల్కిపురం,రావులపాలెం,కొత్తపేట భాష్యం విద్యార్థులు పాల్గొన్నారు. సభకు ముఖ్య అతిథులుగా కొత్తపేట ఎస్సై జి.సురేంద్ర, ప్రముఖ డాక్టర్ ఎస్.వి. గాంధీ విచ్చేశారు. ఈ సందర్భంగా ఎస్సై జి సురేందర్ మాట్లాడుతూ నేటి పిల్లలు చదువులపై దృష్టి పెట్టి ఆటలు మరిచారని దానివలన ఆరోగ్యకరమైన కొన్ని ఇబ్బందులను కూడా ఎదుర్కొంటున్నా రన్నారు.తగిన శారీరిక శ్రమ లేకపోవడం వలన చిన్నతనంలోనే ఊబకాయం, కంటికి కళ్ళజోడు పెట్టుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయని అన్నారు.పిల్లలకు చదువు క్రమశిక్షణ తో పాటు ఆటలు తగిన వ్యాయామం అవసరమని అన్నారు. చదువుతోపాటు స్పోర్ట్స్ లో రాణించిన కొంతమంది ఐఏఎస్ ఐపీఎస్ అధికారుల గురించి తెలియజేసి పిల్లలను చైతన్యపరి చారు.మరొక అతిథి డాక్టర్ గాంధీ మాట్లాడుతూ చిన్నతనం నుండి పిల్లలు ఆటపాటలతో ఉల్లాసంగా గడపాలని మార్షల్ ఆర్ట్స్ లో ప్రావీణ్యం పొంది శారీరక వ్యాయామం చేయటం వలన ఆరోగ్యంగా ఉంటారని గాంధీ అన్నారు.కొత్తపేట భాష్యం విద్యా సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జోనల్ ప్రిన్సిపల్ జె.వి. శ్రీనివాస్, ప్రిన్సిపాల్ ఎం.లోకేశ్వరరావు,అన్ని బ్రాంచీల ప్రిన్సిపల్స్,పి.ఇ.టి లు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బార్

**: ఎమ్మెల్యే సత్యానందరావు**

**రావులపాలెం ప్రజా దర్బార్ లో వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే సత్యానందరావు,ఎంపీ హరీష్**

**ఆత్రేయపురం ఫిబ్రవరి 22 సూర్య న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బార్ నిర్వహించడం ప్రజల మన్ననలు పొందుతుందని అమలాపురం పార్లమెంట్ సభ్యులు



గంటి హరీష్, కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానంద రావు, అన్నారు .రావులపాలెం క్యాంపు కార్యాలయంలో వద్ద ఎమ్మెల్యే సత్యానందరావు,ఎంపీ గంటి హరీష్,రాష్ట్ర కొప్పుల వెలమ కార్పొరేషన్ చైర్మన్ పీవీ గణేష్ కుమార్ ప్రజా దర్బార్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై వినతి పత్రాలను సత్యానందరావు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సమస్యల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వం కూడా దీనిపై ప్రత్యేక శ్రద్ధ చూపుతుందని చెప్పారు.అధికారులు,ఉద్యోగులు ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని సత్యానందరావు సూచించారు. ఈ కార్యక్రమంలో వాసిరెడ్డి రాంబాబు,ఆకుల రామకృష్ణ, పునిగేల రఘురామ్, పాలూరి సత్యానందం,గుత్తుల పట్టాభి రామారావు, చిలువూరి సతీష్ రాజు,అయినవిల్లి సత్తిబాబు గౌడ్,జక్కంపూడి వెంకటస్వామి,సాధనల శ్రీను, పడాల బుల్లి కొండారెడ్డి కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### చౌక ధాన్యం దుకాణాల్లో బియ్యం సక్రమంగా పంపిణీ చేయకపోతే

## కఠిన చర్యలు:తహశీల్దార్ మారుతి

**గోరంట్ల ఫిబ్రవరి 22 సూర్య న్యూస్ :** ప్రజా పంపిణీ వ్యవస్థలో భాగంగా రేషన్ లబ్దిదారులకు సక్రమంగా బియ్యం, చక్కెర, కంది బేడులు పంపిణీ చేయకపోతే ఎవరినీ ఉపేక్షించేది లేదని,



కఠిన చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ జి. మారుతి తీవ్ర స్థాయిలో హెచ్చరించారు. చౌకధాన్యం దుకాణాల్లో బియ్యం సక్రమంగా ఇవ్వకపోడం పై అనేక ఫిర్యాదు రావడంతో స్థానిక మండల పరిషత్ సమావేశం భవనంలో శనివారం మండల వ్యాప్తంగా ఉన్న చౌకధాన్యం దుకాణం నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మారుతి మాట్లాడుతూ.. చౌక దుకాణాల్లో బియ్యం తూకాల్లో చాలా వ్యత్యాసంగా ఇస్తున్నట్లు వరుసగా ఫిర్యాదులు అందుతున్నాయని స్పష్టం చేశారు. అంతేకాకుండా నాలుగైదు రోజులు మాత్రమే దుకాణం తెరచి.. మళ్లీ మూసి వేస్తుండటం తన దృష్టికి వచ్చిందని పేర్కొన్నారు.అదే విధంగా చక్కెర, కంది బేడలు ప్రభుత్వ నిర్ణీత ధరకంటే అధికంగా వసూలు చేస్తున్నట్లు అనేక మంది కార్డుల లబ్ధిదారులు వాపోతున్న విషయం ప్రస్తావించారు. ప్రభుత్వం ఎంతో ఉన్నత ఆశయంతో రూ.వేల కోట్లు భారం మోస్తూ ప్రజలకు సబ్సిడీ ధరలపై సరుకులు అందించాలని చేస్తున్న ప్రయత్నాలను నీరుగార్చే విధంగా వ్యవహరిస్తున్నారని గుర్తు చేశారు. దీంతో ప్రభుత్వానికి, ప్రజా ప్రతినిధుల పట్ల ప్రజల్లో చులకన భావన ఏర్పడుతోందని పేర్కొన్నారు. ఇక అక్రమాలకు అవకాశం ఇవ్వరాదని హెచ్చరించారు. బియ్యం తూకాల్లో తక్కువ ఇవ్వడం, చక్కెర, కంది బేడలు ప్రభుత్వం నిర్ణయించిన ధరకే విక్రయించాల సూచించారు. ప్రధానంగా ప్రతి నెల ఒకటవ తేది నుంచి 18వ తేది వరకు చౌక ధాన్యం దుకాణం తెరచి ఉంచాలని, లబ్దిదారులకు బియ్యం అయిపోయాయి, ఇతర వద్దకు వెళ్లండి అంటూ కుంటిసాకులు చెబుతూ బియ్యం, చక్కెర ఇవ్వకపోతే కఠిన చర్యలు తీసుకోవడంలో ఏమాత్రం వెనుకాడేది లేదని హెచ్చరించారు. ప్రతి చౌక దుకాణం బయట ధరల పట్టిక, స్టాకు వివరాలు పొందుపరుస్తూ బోర్డు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సూచనలు పాటించకపోతే ఎవరినీఉపేక్షించేది లేదని, కఠిన చర్యలు తప్పవని పునరుద్ఘాటించారు. ఈ సమావేశంలో సి.ఎస్.డి.టి శ్రీధర్ శర్మ, వినియోగదారుల ఫోరం అధ్యక్షులు బాబయ్య, డీలర్లు పాల్గొన్నారు.

### పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు దగ్గర పడుతున్న తరుణంలో

## మండల కూటమి నాయకులు ప్రచారాన్ని హోరెత్తిన్న కూటమి

**ప్రచారంలో ఎమ్మెల్యేజ్యోతుల నెహ్రూ**

**తూర్పుగోదావరి /గోకవరం ఫిబ్రవరి 22సూర్య న్యూస్:** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు దగ్గర పడుతున్న తరుణంలో గోకవరం మండల కూటమి నాయకులు తమ ప్రచారాన్ని





హోరెత్తించారు. కూటమి అభ్యర్థికి భారీ మెజార్టీతో విజయం దక్కేటట్టు తమ యొక్క ప్రయత్నాలు ముమ్మరం చేశారు.స్థానిక శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ ప్రియ శిష్యుడు పేరాబత్తుల రాజశేఖరంను ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థిగా ప్రకటించిన నాటి నుండి నాయకులందరూ నిత్యం ప్రచారం ముందుకు సాగిస్తున్నారు. ఇందులో భాగంగా శనివారం రెవిన్యూ ఉద్యోగులను, మండల పరిషత్ ఉద్యోగులను, ప్రభుత్వ ఉద్యోగులను ప్రైవేటు ఉద్యోగాలను , ఉపాధ్యాయులను, డాక్టర్స్ పాటు వివిధ రంగాలలో ఉన్నటువంటి గ్రాడ్యుయేట్స్ ను కలిసి పేరాబత్తుల రాజశేఖరం విజయం కోసం ఓటు వేయాలని అభ్యర్థించడం జరిగింది. మొదటి ప్రాధాన్యత ఓటు ఏ విధంగా వేయాలో గ్రాడ్యుయేట్స్ కి వివరించడం జరిగింది. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ బలపర్చిన అభ్యర్థి నెగ్గితే జగ్గంపేట నియోజకవర్గంనకు అధిక నిధులు మంజూరు రావడాని అవకాశాలు ఉంటాయన్నారు. రాజశేఖరం పేరు ముందు 1వ అంకెను మాత్రమే వేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్థాయి నాయకులు, జిల్లా, నియోజకవర్గ స్థాయి నాయకులు, మండల స్థాయి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# చిన్నారుల్లోని సృజనాత్మకతను వెలికితీయాలి

**గోరంట్ల ఫిబ్రవరి 22 సూర్య న్యూస్ :** చిన్నారుల చిట్టి మెదళ్లలో వచ్చే ఆలోచనలు, ఊహలకు ఆకృతినిచ్చి, వాటికి సృజనాత్మకత జోడించాల్సిన బాధ్యత అంగన్వాడీ కార్యకర్తలపై ఉందని ఐసీడీఎస్ గోరంట్ల మండల సూపర్ వైజర్ రజిత కొండసాని అన్నారు. అంగన్వాడీ కార్యకర్తల 120 రోజుల సర్టిఫికెట్ శిక్షణ కోర్సు రెండో విడత కార్యక్రమం శనివారం ప్రారంభమైంది. గోరంట్లలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన శిక్షణ తరగతుల్లో అంగన్వాడీలను ద్దేశించి ఆమె మాట్లాడారు. చిన్నారులకు సహజంగానే తమ చుట్టూ ఉన్న ప్రపంచాన్ని తెలుసుకోవాలనే కుతూహలం ఎక్కువగా కలిగి ఉంటారని పేర్కొన్నారు. సరిగ్గా ఆ సందర్భాన్ని మనం గుర్తించి వారిలోని ఆలోచనలు, ఊహలను తెలుసుకొని సృజనాత్మకతను అద్దగలిగితే వారు మేధావులుగా తయారై సమాజానికి ఎంతగానో ఉపయోగపడతారని



చెప్పారు. ఇలా చేయడం వల్ల చిన్నారుల ఉజ్వల భవితకు మనం దోహదపడినవారం అవుతామన్నారు. సృజనాత్మకతకు సంబంధించిన కృత్యాలు రూపొందించి వాటిని పిల్లల ముందు ప్రదర్శిస్తూ.. వాటి ఉపయోఫలను వివరిస్తే తొందరగా గ్రహిస్తారని తెలిపారు. ముఖ్యంగా చిత్రకళ, కొలాజ్ వర్క్, మట్టితో ఆటలు, కథ తయారు చేయడం, అభినయించడం, చిత్రాలు వేయడం, పనికిరాని వస్తువులతో అందమైన ఆకృతులు తయారు చేసి చిన్నారులకు నేర్పించగలిగితే వారు మరింతగా రాణిస్తారని ప్రయోగాత్మకంగా వివరించారు. శిక్షణ తరగతులను ఎంఈఓ 2 గోపాల్ పరిశీలించారు. ట్రైనర్లు వివిధ అంశాలపై శిక్షణ ఇచ్చారు.

సోలార్ కంపెనీలతో కుదుర్చుకున్న ఒప్పందాన్ని

# ప్రభుత్వం రద్దు చేసుకోవాలి

కారు చౌకగా కొట్టేస్తున్న సోలార్ కంపెనీలు

**ఆలూరు ఫిబ్రవరి 22 సూర్య న్యూస్:** రాయలసీమ జిల్లాలోని సోలార్ కంపెనీలతో కుదుర్చుకున్న ఒప్పందాన్ని ప్రభుత్వం రద్దు చేసుకోవాలని ఏపి రైతుసంఘం రాష్ట్ర కార్యదర్శి కె. ప్రభాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం ఆలూరు నియోజకవర్గం లో మొలగవల్లి, కరిడిగుడ్డం,ముద్దనగిరి, కురుకుంద గ్రామాల లో ఏపి రైతు సంఘం రాష్ట్ర, జిల్లా బృందం పర్యటించి సోలార్ కంపెనీలు రైతులతో సేకరిస్తున్న భూముల కొనుగోలు, లీజు ఒప్పందాలపై రైతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆలూరు జ్యోతిబసు భవన్ లో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం సోలార్ కంపెనీలతో రాయలసీమ జిల్లాలోని కర్నూలు, నంద్యాల, అనంతపురం, సత్యసాయి, కడప జిల్లాలలో సోలార్ ప్రాజెక్టు నిర్మాణం కోసం కుదుర్చుకున్న ఒప్పందం వెనుకాల కంపెనీలకు మేలు చేసేందుకే గాని రైతులకు లబ్ది చేకూర్చే ఆలోచన ప్రభుత్వం చేయలేదన్నారు. కోస్తా ఆంధ్ర ప్రాంతంలో భూముల విలువ ఎక్కువగా ఉంటాయి కాబట్టి రాయలసీమ లో కరువు ప్రాంతం, సాగుకు నోచుకోని భూములు ఉన్నాయి కాబట్టి రైతులు కంపెనీలకు సులభంగా ఇస్తారనే దురుద్దేశంతో ప్రభుత్వం సోలార్ కంపెనీలతో ఒప్పందం చేసుకొని రైతులతో ప్రభుత్వానికి ఎటువంటి సంబంధం లేకుండా సోలార్ కంపెనీలు మధ్య దళారులతో కారు చౌకగా భూములను కొట్టేస్తున్నారని మండి పడ్డారు. మొలగవల్లి గ్రామంలో రైతుల దగ్గర భూములను కొనేందుకు మాయమాటలు చెప్పి,మోసం చేసి ఒక ఎకరా 5లక్షల 25వేలు రూపాయలు మాత్రమే కొనుగోలు చేస్తున్నారు.ఇదే ప్రాంతంలో మరొక కంపెనీ లీజు పద్ధతిలో సంవత్సరానికి 30వేలు కౌలు చెల్లిస్తూ మూడేళ్ళ కొకసారి 4శాతం అదనంగా చెల్లిస్తామని ఆశా చూపి రైతులకు మాయమాటలు చెప్పి మధ్య దళారులతో ఒప్పించి రైతుకు తెలియకుండానే రైతుకు ఉరి వేస్తున్నారన్నారు. పంట పండించుకొనేందుకు రైతుకు రైతుకు మధ్య ప్రభుత్వం 11నెలలు కౌలు ఒప్పందాన్ని పెట్టి సోలార్ కంపెనీకి రైతుకు 30సంవత్సరాలు లీజు ఒప్పందాన్ని కుదుర్చుకోవడం ఏమిటని ప్రశ్నించారు.సోలార్ కంపెనీలతో కుదుర్చుకున్న ఒప్పందాన్ని ప్రభుత్వం రద్దు చేసుకొని సోలార్ కంపెనీలకు ప్రభుత్వమే భాధ్యత వహించి భూములు కొనుగోలు లో పొలాలను బట్టి ఎకరాకు 25లక్షలు ఇచ్చి కొనుగోలు చేయాలని, లీజు పద్ధతిలో నెలకు 30వేలు చెల్లించి మూడేళ్ళ కోసారి 25శాతం అదనంగా చెల్లించి ప్రభుత్వమే మధ్యవర్తిత్వం వహించాలని డిమాండ్ చేశారు.మర్చి 5,6 తేదీలలో ఆలూరు నియోజకవర్గ కేంద్రంలో భూములు కోల్పోతున్న రైతులను సమీకరించి రైతులతో చర్చించి కార్యాచరణ రూపొందిస్తామని ఏపి రైతు సంఘం ముందుండి రైతుల పక్షాన పోరాడుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఏపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి జి.రామకృష్ణ, సహాయ కార్యదర్శులు వి. హనుమంతు,సూరి, మండల కార్యదర్శులు ఈరన్న, ధనుంజయ పాల్గొన్నారు.



## స్వతంత్ర సమరయోధులు మౌలానా అబుల్ కలాం ఆజాద్ వర్ధంతి

**గుంతకల్లు ఫిబ్రవరి 22 సూర్య న్యూస్ :** స్వాతంత్ర సమర యోధుడు భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ వర్ధంతి సందర్భంగా గుంతకల్లు పట్టణంలోని ట్రావెల్స్ బంగ్లా సర్కిల్లో ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘననివాళులు అర్పించిన గుంతకల్లు ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి ఆయన మాట్లాడుతూ అబుల్ కలాం ఆజాద్ పూర్తి జీవితం దేశ కోసం, దేశ ప్రజల కోసం, స్వాతంత్ర కోసం త్యాగం చేశారు. హిందూ ముస్లిం ఐక్యత మరియు లౌకికవాదం సోషలిజాన్ని సమర్థించారు. అల్ హిలాల్ అనే దినపత్రికను స్థాపించి ప్రజలను ఉద్యమకారులుగా ప్రేరేపించారు. విద్యాశాఖ మంత్రిగా ఉన్నప్పుడు అనేక అత్యున్నత విద్య విధానాలను ప్రవేశపెట్టారు. ఆయన పుట్టినరోజును జాతీయ విద్య దినోత్సవం గా జరుపుకోవాలని తెలియజేశారు. ఇలాంటి మహానీయుల గురించి రేపటి భావి తరాల భవిష్యత్తు అయిన పిల్లలకు, యువత కు తెలిసేలా చేయడం ద్వారా వారి జీవితాలు ప్రేరేపించబడి ఉన్నత స్థాయికి ఎదుగుతారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బందారు ఆనంద్ , తలారి మస్తానప్ప, లాయర్ కృష్ణారెడ్డి , అంజి , హనుమంతు , కౌన్సిలర్లు, ఇన్చార్జులు గుంతకల్ మండలం కూటమి ప్రభుత్వ నాయకుల కార్యకర్తలు, మైనారిటీ సోదరులు పాల్గొన్నారు.



శ్రీశైలంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా

## గుడి పరిసరాలు, క్యూ లైన్ లను పరిశీలన

కంపార్ట్మెంట్లలో వేచి ఉన్న భక్తులకు సమయమనం పాటిస్తూ దర్శనం చేసుకోవాలి

విధులలో ఉన్న సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలి

అడిషనల్ ఎస్పి ఎన్. యుగంధర్ బాబు

**(శ్రీశైలం(దేవస్థానం) ఫిబ్రవరి 22 సూర్య న్యూస్** నంద్యాల జిల్లా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఎన్. యుగంధర్ బాబు శ్రీశైలం నందు జరుగుచున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీశైలంనకు వచ్చు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాటు చేసిన క్యూలైన్స్,గుడి పరిసరాలు మొదలగు వాటిని పరిశీలించి అక్కడ విధులలో ఉన్న ఆలయ అధికారులకు మరియు పోలీస్ అధికారులకు ,సిబ్బందికి పలు సూచనలు చెయ్యడం జరిగింది. క్యూలైన్ లలో వేచివున్న భక్తులకు మంచి నీరు, టాయిలెట్స్ ఇలా కనీస సదుపాయాలు కల్పించాలి కం పార్ట్మెంట్లలో వేచి ఉన్న భక్తులు సమయమనం పాటిస్తూ ఎలాంటి తొక్కిసలాటకు తావు లేకుండా దర్శనం చేసుకోవాలని సూచించారు. భక్తులకు ఏదైనా అనారోగ్య సమస్యలు ఏర్పడితే మందులు అంబు





లెన్స్ సౌకర్యం అందుబాటులో ఉంచుకోవాలి.క్యూలైన్స్ లలో ఎలాంటి తొక్కిసలాట జరుగకుండా అక్కడ విధులలో ఉన్న సిబ్బందికి అప్రమత్తంగా ఉండాలి. ఆలయ పరిసరాల్లో బందోబస్తు లో ఉన్న సిబ్బంది అధికారులు నిరంతరము అప్రమత్తంగా ఉంటూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. క్యూలైన్ లలో వేచివున్న భక్తులకు దర్శనానకు ఎంత సమయం పడుచున్నది సహేతుకమైన కారణాలను మైక్ ల ద్వారా సమాచారం అందించాలి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పీ తో పాటు టెంపుల్ ఏఈ వేణు, స్పెషల్ బ్రాంచ్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్వీఆర్ టోర్నమెంట్ కబడ్డీ విజేతలకు బహుమతులు అందజేత

క్రీడలతో మానసిక ఉల్లాసం, శారీరక దృఢత్వం మెరుగుపడుతుంది...ఫౌండేషన్ చైర్మన్ నూకల వేణుగోపాల్ రెడ్డి

**మిర్యాలగూడ టౌన్ ఫిబ్రవరి 21 సూర్య న్యూస్** మిర్యాలగూడ పట్టణంలో ఎన్వీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి అండర్ 14,17జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించడం జరిగింది. కబడ్డీ పోటీలలో శాస్త్ర స్కూల్,చైతన్య స్కూల్ రెండు స్కూల్ మధ్య ఫైనల్స్ ఆడడం జరిగింది.ఈ యొక్క ఫైనల్ ఆటలకు ముఖ్య అతిథిగా ఎన్వీఆర్ ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి హాజరయ్యారు. ఫైనల్ లో గెలుపొందిన ప్రథమ,ద్వితీయ జట్లకు బహుమతులు అందజేశారు.ఫౌండేషన్ చైర్మన్ నూకల వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు,శారీరక దృఢత్వంతో,స్నేహభావాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. నేటి యువతరం సెల్ పోన్లో మునుగుతూ శారీరక దృఢత్వాన్ని,మానసిక ఉల్లాసాన్ని కలిగించే పనులకు దూరం అవుతున్నారు.వాటికీ దూరంగా ఉంటూ స్నేహభావాన్ని పెంపొందించి ఇటువంటి క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని వారు పిలుపునిచ్చారు.ప్రవేట్ స్కూల్ యాజమాన్యం చదువులతో పాటు క్రీడలను ప్రోత్సహించాలని తెలిపారు.మొదటి బహుమతి శాస్త్ర స్కూల్ కి పదివేల







రూపాయలు,రెండోవ బహుమతి చైతన్య స్కూల్ కు ఆరు వేల రూపాయలతో పాటు ఇరుజట్లకు కప్పు ఇవ్వడం జరిగింది.బెస్ట్ రైడర్ గా గౌతం సాయి చైతన్య స్కూల్,బెస్ట్ డిఫెండర్ లోకేష్ శాస్త్ర స్కూల్ వారిద్దరికీ సిల్వ తో పాటు నగదు బహుమతి అందజేశారు.ఈ కార్యక్రమానికి 14,15,17 వార్డు కౌన్సిలర్స్ రామ కృష్ణ, రుణాల్ రెడ్డి, రవి నాయక్, శాస్త్ర స్కూల్ చైతన్య స్కూల్స్ కరస్పాండెంట్స్ నర్సిరెడ్డి ,శ్రీధర్ రెడ్డి,శరత్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ కార్యదర్శి నాగునాయక్,క్లియో గ్రౌండ్ చైర్మన్ రామ కృష్ణ,గుడిపాటికృష్ణ,దాసరి భీమేష్,ఆర్గనైజర్స్ భాను ప్రకాష్, రాఘవ,నవీన్,సాయి వేణు,రామకృష్ణ, సన్నీ, ఉపేందర్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రాలయం లో గడ్డి వాములు దగ్ధం





**మంత్రాలయం ఫిబ్రవరి 22 సూర్య న్యూస్** మండల కేంద్రమైన మంత్రాలయం లో శనివారం అగ్ని ప్రమాదం సంభవించింది. మంత్రాలయం కు చెందిన పాడి రైతులు సున్నం రామకృష్ణ, సున్నం గణికంటి రాఘున్న గడ్డి వాములు కాలిపోయాయి. మూగ జీవాల కోసం నిలువ ఉంచిన దాదాపు లక్ష రూపాయల విలువ చేసే గడ్డి వాములు కళ్ళదుటే కాలిపోతు డటంతో రైతులు కన్నీరు మున్నీరుగా విలపించారు. మంటలు ఆర్పే ప్రయత్నం చేసినప్పటికీ ఫలితం లేకుండా అయిపోయిందని పోయారు. బాధితుడు తెలిపిన వివరాల మేరకు ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు గడ్డి వాములు నిప్పు పెట్టారని వాపోయాడు.

## ఎమ్మెల్సీగా ఆలపాటి రాజాను గెలిపించండి

ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య

**జగ్గయ్యపేట ఫిబ్రవరి22 సూర్య న్యూస్ :** పట్టభద్రులంతా మొదటి ప్రాధాన్యత ఓటు ఆలపాటి రాజాకు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ఓటర్లను అభ్యర్థించారు. శనివారం పట్టణంలోని వాగ్దేవి కళాశాల ఉపాధ్యాయులతో శాసనసభ్యులు తాతయ్య, లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్య రావు, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర సమావేశం నిర్వహించి పట్టభద్రులైన వారిని ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర సమగ్రాభివృద్ధి తో పాటు విద్యారంగం బలోపేతానికి సీఎం కృషి ప్రశంసనీయమన్నారు. రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించేందుకు సీఎం చంద్రబాబు నాయుడు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగుతున్నారని అన్నారు. ఇప్పటికే 4 లక్షల మంది నిరుద్యోగ యువత ఉపాధి కల్పనకు ప్రభుత్వ పరంగా చేపట్టిన సంస్కరణలలో మంచి ఫలితాలు ఇస్తున్నాయని అన్నారు.పలు సంస్థలతో ఒప్పందాలు పరిశ్రమల ఏర్పాటు ద్వారా ఉపాధి కల్పనకు చర్యలు తీసుకుంటున్నారని,ఎమ్మెల్సీ ఎన్నికలకు కోడ్ అనంతరం రాష్ట్రంలో మెగా డీఎస్సీకి నోటిఫికేషన్ విడుదల చేసేందుకు చంద్రబాబు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తుందన్నారు. ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల పరిధిలో జరుగుతున్న ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికల్లో సీనియర్ నాయకులు, మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు పట్టభద్రులంతా మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మైనేని రాధాకృష్ణ, వాగ్దేవి కళాశాల కరస్పాండెంట్ సురేష్ మరియు కళాశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## మంత్రాలయం పరిశుభ్రత కు ప్రతి ఒక్కరూ సహకరించాలి


**మంత్రాలయం ఫిబ్రవరి 22 సూర్య న్యూస్** మంత్రాలయం పరిశుభ్రత కు ప్రతి ఒక్కరూ సహకరించాలని మంత్రాలయం సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య అన్నారు. శనివారం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి , రాంపురం రెడ్డి సోదరుల ఆదేశాల మేరకు మంత్రాలయం గ్రామ పంచాయతీ పరిధిలో ఈవో నాగరాజు ఆధ్వర్యంలో చేపట్టిన చెత్త సేకరణ అవగాహన నిమిత్తం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆదోని డివిల్ పీవో సూర్యహాన్ హాజరై పలు కాలనీల్లో పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీవాసులందరూ మా ఊరులో చెత్త సేకరణ కేంద్రం ఉంది పంచాయతీ తరపున ప్రతి రోజు ఇంటింటికీ వెళ్లి చెత్త సేకరణ చేస్తున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డి ప్రభావతి, వైస్ ఎంపీపీ పులికుక్క రాఘవేంద్ర, ఉప సర్పంచ్ హోటల్ పరమేష్ స్వామి, ఎంపీటీసీ సభ్యులు వెంకటేష్ శెట్టి, వెంకటేష్, వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



## పాత్రికేయులకు ఎప్పుడూ తోడుగా ఉంటాం

ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి

**మంత్రాలయం ఫిబ్రవరి 22 సూర్య న్యూస్** నియోజకవర్గంలోని పాత్రికేయులకు ఎప్పుడూ తోడుగా అండగా ఉంటామని ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి భరోసా ఇచ్చారు. ప్రజాశక్తి సీనియర్ పాత్రికేయులు వడ్డే మాధవ్ సతీమణి ఇందిర కు ఇటీవల మేజర్ ఆపరేషన్ చేయించుకున్నారు. ఇంటికి క్షేమంగా రావడంతో విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి, వైసిపి మండల అధ్యక్షులు జి. భీమారెడ్డి, యువ నాయకులు దశరథ రెడ్డి, ఉప సర్పంచ్ హోటల్ పరమేష్ స్వామి, ఎంపిటిసి సభ్యులు వెంకటేష్ శెట్టి వడ్డే మాధవ్ ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆపరేషన్ జరిగిన విషయం పై ఆరోగ్య పరిస్థితిని గురించి వివరాలు అడిగి తెలుసుకొని ధైర్యంగా ఉండాలని ఎప్పుడు ఏ సమస్య వచ్చినా తమ దృష్టికి తీసుకురావాలని అధైర్య పడొద్దని ధైర్యం చెప్పారు. ఈ నేపథ్యంలో వడ్డే నారాయణ వారి సోదరులు, కుమారులతో కొద్ది సేపు చర్చించారు.



ఎస్ఎఫ్ఐ 6 వ జిల్లా మహాసభలను

## జయప్రదం చేయండి:ఎస్ఎఫ్ఐ

**హిందూపురం ఫిబ్రవరి22:సూర్య న్యూస్** జిల్లా మహా సభను విజయవంతం చేయల ని ఎస్ ఫ్ ఐ నాయకులు పేర్కొన్నారు. అనంతరం పట్టణంలో ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభల కరపత్రాలను ఎస్ఎఫ్ఐ నాయకులు విడుదల చేశారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బాబావలి మాట్లాడుతూ ఈనెల 24వ తేదీన పెనుకొండ పట్టణంలో ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలు ఘనంగా జరుగుతున్నాయి ఈ మహాసభలను జయప్రదం చేయాలని కోరడం జరిగింది.ఈ మహాసభలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి విద్యార్థుల సమస్యల పరిష్కారానికి పోరాటాలను రూపకల్పన చేసుకోవడం కోసం ఈ మహాసభలు వేదిక అవుతుందని అన్నారు దానితోపాటు భవిష్యత్ కర్తవ్యాలను ఈ మహాసభలలో తీసుకొని పోరాటాలు చేస్తారని తెలిపారు ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా మాజీ ఎస్ఎఫ్ఐ నాయకులు మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ గేయానంద్ మరియు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ప్రసన్న కుమార్ పాల్గొంటున్నారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బాబావలి ఎస్ఎఫ్ఐ నాయకులు దిలీప్, అఖి,మంజునాథ్ యశ్వంత్,అనిల్, రంగా, కిరణ్, నరసింహా, నిరంజన్, అజయ్, ప్రవీణ్, గణేష్, ధనుష్, తదితరులు పాల్గొన్నారు.



యం యస్ రెసిడెన్సీ ప్రారంభోత్సవ

## కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే

**మంత్రాలయం ఫిబ్రవరి 22 సూర్య న్యూస్** మంత్రాలయం మండల కేంద్రంలోని రాఘసుధా లో ఆర్ఎంపీ డాక్టర్ అయ్యూబ్ నూతనంగా నిర్మించిన యం యస్ రెసిడెన్సీ భవనం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వీరితో పాటు వైస్సార్సీపీ మండల అధ్యక్షులు జి. భీమారెడ్డి , యువ నాయకులు దశరథ రెడ్డి, సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య, ఉప సర్పంచ్ హోటల్ పరమేష్ స్వామి , ఎంపిటిసి సభ్యులు వెంకటేష్ శెట్టి నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. ముందుగా ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం శాలువ కప్పి, పూలమాలలు వేసి సన్మానించారు.





# ఆర్ ఎం పి లకు అవగాహనా కార్యక్రమం


**ప్రొద్దుటూరు ఫిబ్రవరి 22 సూర్య న్యూస్** స్థానిక జిల్లా ఆసుపత్రి మీటింగ్ హాల్ నందు శనివారం జిల్లా వైద్య,ఆరోగ్య శాఖాధికారి ఆదేశాల మేరకు జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ ఉమా మహేశ్వర కుమార్ అధ్యక్షతన ప్రథమ చికిత్స కేంద్రాల విధి విధానాలపై జమ్మలమడుగు డివిజన్ పరిధిలోని ఆర్ ఎం పి లకు అవగాహనా కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమం లో వారు మాట్లాడుతూ ఆర్ ఎం పి లు ప్రథమ చికిత్స మాత్రమే చెయ్యాలని, అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని, రిజిస్టర్ చేసుకొన్న గైనకలాజిస్ట్ మాత్రమే తప్పని పరిస్థితిలోఅబార్షన్ చెయ్యాలని,ఆడపిల్లయెక్క ప్రాముఖ్యత గురించి తెలియచేస్తూ గర్భవతి స్కానింగ్ చేయించుకొని ఆడపిల్ల అని తెలిసి అబార్షన్ చేయించుకొనుటకు వచ్చిన యెడల అబార్షన్ చేసిన వారికి, ప్రోత్సహించిన వారికి చట్ట పరమైన చర్యలు తీసుకొంటామని తెలిపారు. అలాగే ఉప జిల్లా వైద్య మరియు ఆరోగ్య





శాఖాధికారి డాక్టర్ శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఆర్ యం పి లు ప్రథమ చికిత్స కేంద్రం అని మాత్రమే బోర్డు పెట్టుకోవాలని, ఆసుపత్రి మరియు క్లినిక్ అని పెట్టకోరాదని, వారి పేరు ముందర డాక్టర్ అని వ్రాయకూడదని, ప్రథమ చికిత్స మాత్రమే చేసి మెరుగైన వైద్యం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి పంపించాలని, మీ పరిధి మేరకే వైద్యం చెయ్యాలని, ఎవ్వరైనా మీ పరిధి దాటి వైద్యం చేస్తే ప్రభుత్వ నియమాల ప్రకారం చట్ట పరమైన చర్యలు తప్పవని తెలిపారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ డెమో రమణమ్మ, హెల్త్ ఎడ్యుకేటర్స్ వెంకటేశ్వర్లు, మరియకుమారి, లీగల్ కన్సల్టెంట్ పాలేశ్వర రావు, ఆర్ యం పి యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు, సెక్రటరీ శివకుమార్, జమ్మలమడుగు డివిజన్ అధ్యక్షులు నౌషద్, సెక్రటరీ రంగయ్య పాల్గొన్నారు.

సూర్య
ఆదివారం 23 ఫిబ్రవరి, 2025

### గురు భక్తి ఉత్సవాలకు హాజరు కావాలని
# ఆహ్వాన పత్రికలు అందజేత






**మంత్రాలయం ఫిబ్రవరి 22 సూర్య న్యూస్** శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం లో 1వ తేది నుంచి 6వ తేది వరకు శ్రీ మఠం పీఠాధిపతి శ్రీ సుభుధేంద్ర తీర్ధ స్వామి వారి ఆధ్వర్యంలో జరిగే గురు భక్తి ఉత్సవాలకు హాజరు కావాలని కోరుతూ కర్ణాటక సీఎం సిద్దరామయ్య, కేంద్ర మంత్రి కుమారస్వామి లకు పీఠాధిపతి శ్రీ సుభుధేంద్ర తీర్థ స్వామి వారి ఆదేశాల మేరకు శ్రీ మఠం అసిస్టెంట్ మేనేజర్ ఐపీ. నరసింహ మూర్తి స్వామి ఆహ్వాన పత్రికలను బెంగళూరు లోని వారి స్వగృహంలో అందజేశారు.

### నూతన వీసీగా నియమితులైన ఆచార్య ఎస్.ప్రసన్నశ్రీ కి
# శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి

**వర్సిటీ అభివృద్ధికి సహకరిస్తాం వీసీతో కలెక్టర్**

**తూర్పుగోదావరి /రాజానగరం ఫిబ్రవరి 22 సూర్య న్యూస్:** ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం నూతన వీసీగా నియమితులైన ఆచార్య ఎస్.ప్రసన్నశ్రీ కి



తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కలెక్టర్ ప్రశాంతి మరియు వీసీ ప్రసన్నశ్రీ కలిసి ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ అభివృద్ధికి సంబం ధించిన పలు విషయాలను చర్చించారు. ఆదికవి నన్నయ యూనివర్సిటీకి డైనమిక్ ఉమెన్ వీసీగా రావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. విశ్వవిద్యాలయంలో ఉన్న సమస్యలు పరిష్కరించి విశ్వవిద్యాలయాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలన్నారు. దానికి కావలసిన సహాయ సహకారాలు జిల్లా యంత్రాంగం నుండి అందిస్తామనితెలియజేశారు. విశ్వవిద్యాలయంలో మహిళలకు ప్రయోజనకరమైన నూతన కోర్సులను ఏర్పాటు చేయాలని కలెక్టర్ కోరారు. మహిళా సాధికారత కు సంబంధించిన అంశాలపై కలిసి పని చేద్దామని వీసీ తెలియజేశారు.

# విద్యార్థుల్లో శృజనాత్మక పెంపొందించండి

**ఆత్రేయపురం ఫిబ్రవరి 22 సూర్య న్యూస్ :** పూర్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులలో (3 నుండి 5 వయస్సుగల పిల్లల్లో) అభ్యసనా నైపుణ్యాలను పెంపొందించుటలో శ్రు



జనాత్మకతను జోడించాలని మండల ఎంపీడీవో వెంకట రామన్ అన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఉచ్చిలిలో మండల విద్యాశాఖాధికారులు 1,2 వర ప్రసాదరావు, పాచ్చ సాహె బ్ ఆధ్వర్యాన జరుగుతున్న జ్ఞానజ్యోతి కార్య క్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ జాతీయ విద్యా విధానం- 2020 లో భాగంగా ఈ శిక్షణా తరగతులలో నేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయిలో అమలు చేయాల్సినబాధ్యత అందరు అంగన్వాడీ ఉపాధ్యాయులపై ఉందన్నారు. తదనంతరం ప్రభుత్వం విద్యాశాఖ ద్వారా తయారుచేసిన మాడ్యూల్లను అంగన్వాడీ ఉపాధ్యాయులకు అందించారు. ఈ కార్యక్రమంలో డి.అర్.పి.లు గా ఉపాధ్యాయులు పి. కిషోర్ కుమార్, ఎస్. వరలక్ష్మి, ఐ.సి.డి.ఎస్. సూపర్ వైజర్లు కుమారి, పద్మ, సర్వశిక్ష సిబ్బంది సుధాకర్, ఆత్మారావు, కుమారి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

### నేడు శ్రీ బండెగురు స్వాములవారి
# 119వ జాతర మహోత్సవం

**భక్తుల కోర్కెలు తీర్చే వారు శ్రీ బండెగురు స్వాములు**


**నందవరం ఫిబ్రవరి 22 సూర్య న్యూస్:** మండల పరిధిలోని పూ చింత గ్రామంలో వెలసిన శ్రీ ఘనగురు దత్తాత్రేయ సంప్రదాయమైన కొలిచేవారికి కొంగు బంగారం చేసే





శ్రీ సద్గురు బండే గురుస్వాముల వారి 119వ జాతర మహోత్సవం నేడు ఆదివారం నిర్వహిస్తున్నట్లు. నిర్వాహకులు బండే గురు స్వామి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. వేద మూర్తి పరమ పూజ శ్రీ బండే గురు మఠం ఐదవ పీఠాధిపతి శ్రీ జయ శంకర స్వాముల వారి సత్సంకల్పం మేరకు ఫిబ్రవరి 23 ఆదివారం రోజున శ్రీ సద్గురు బండే గురువుల 119 జాతర మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.శ్రీ సద్గురు బండేగురువుల జాతర నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా ఆదివారం ఉదయం 6 గంటల నుంచి సుప్రభాత సేవ, శ్రీబండేగురు మూర్తి కి రుద్రాభిషేకం, 10గంటలకు అన్నదాన ప్రసాదము, మధ్యాహ్నం 2 గంటలకు పల్లకి,నందికోలు శ్రీవారి మూలస్థానానికి పూజా కార్యక్రమం చేపట్టి సాయంత్రం ప్రబోత్సవం అంగరంగవైభవంగా నిర్వహిస్తారు. జాతర మహోరీత్సవానికి వస్తున్న భక్తులకు ఎటువంటి అసౌకర్యంలు కలగకుండా పూర్తి ఏర్పాట్లను చేస్తున్నట్లు వారు తెలిపారు. కొలిచిన వారికి కొంగుబంగారమైన శ్రీ సద్గురు బండే గురు జాతర మహోరీత్సవమునకు కర్ణాటక, తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొంటారని వస్తున్న భక్తులు ఎంత భక్తి శ్రద్ధలతో స్వామివారి సేవలో పాల్గొని వారి కృపాకటాక్షమునకు పొందాలని తెలిపారు.

## మంత్రాలయం లాడ్జి ల్లో రిజిష్టర్ బుక్స్ దొంగతనాలు కలకలం



**మంత్రాలయం ఫిబ్రవరి 22 సూర్య న్యూస్** మంత్రాలయం లోని పలు లాడ్జి ల్లో రిజిష్టర్ బుక్స్ దొంగతనాలు కలకలం రేపుతున్నాయి. గుర్తు తెలియని వ్యక్తులు లాడ్జి ల్లో కి వచ్చి రిజిష్టర్ బుక్స్ దొంగిలించుకుని వెళుతున్నారు లాడ్జి నిర్వహకులు తెలిపారు. అందుకు సంబంధించిన సీ సీ పుటేజీలను శనివారం విడుదల చేశారు. గడిచిన 10 రోజుల్లో 8 లాడ్జి ల్లో రిజిష్టర్ బుక్స్ దొంగిలించినట్టు తెలిపారు. బుక్స్ దొంగతనం పట్ల లాడ్జి నిర్వహకులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

# చంద్రబాబు అబద్ధాల పుట్ట పగిలిపోయింది

**సెకీతో ఒప్పందంపై ఎల్లో మీడియాలో అడ్డగోలు ప్రచారం...వైయస్ జగన్ ప్రతిష్టను దిగజార్చేలా నీతిబాహ్యమైన రాతలు**

**చారిత్రక ఒప్పందంపై ఇష్టం వచ్చినట్లు వక్రీకరణలు...మండిపడ్డ మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి**

**నెల్లూరు ఫిబ్రవరి 22 సూర్య న్యూస్** కేంద్రప్రభుత్వరంగ సంస్థ సెకీతో వైయస్ఆర్సీపీ ప్రభుత్వం కుదుర్చుకున్న ఒప్పందాలు సక్రమమేనని ఏపీఈఆర్సీ స్పష్టం చేయడం ముఖ్యమంత్రి చంద్రబాబుకుచెంపపెట్టులాంటిదని నెల్లూరు జిల్లా వైయస్సార్సీపీ అధ్యక్షులు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి అన్నారు.నెల్లూరులోని క్యాంప్ కార్యాలయంలో శనివారం మీడియాతో మాట్లాడుతూ ఈ ఒప్పందాలపై చంద్రబాబుకు వంతపాడే ఎల్లో మీడియా ఈనాడు, ఆంధ్రజ్యోతిలు దీనిపై గతంలో తాము రాసిన తప్పుడు వార్తలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో విద్యుత్ అవసరాల కోసం ముందుచూపుతో సెకీతో ఆనాడు వైయస్ జగన్ తీసుకున్న నిర్ణయాల వల్ల రాష్ట్రానికి తక్కువ రేట్లకే విద్యుత్ లభించిందని అన్నారు.సెకీ నుంచి 4 వేల మెగావాట్ల విద్యుత్ కొనుగోలుపై డిస్కంలకు ఏపీఈఆర్సీ అనుమతించింది. గతంలో వైయస్ జగన్ ముఖ్యమంత్రిగా ఉండగా కేంద్ర ప్రభుత్వ సంస్థ సెకీతో ఏపీ ప్రభుత్వం చేసుకున్న ఒప్పందం పారదర్శకంగా జరిగిందని దీనితో మరోసారి స్పష్టమైంది. రాష్ట్ర ప్రజలు, రైతుల విద్యుత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఆనాడు ముఖ్యమంత్రిగా వైయస్ జగన్ సెకీ (సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా)తో చేసుకున్న ఒప్పందాలన్నీ సరైనవేనని, కొనుగోలు ఒప్పందం అత్యంత పారదర్శకంగా జరిగిందని ఏపీఈఆర్సీ స్పష్టం చేసింది. ఈ ఒప్పందం వెనుక అవినీతి జరిగిందంటూ అడ్డూఅదుపూ లేకుండా ఇష్టం వచ్చినట్టు మాట్లాడిన చంద్రబాబు, ఎల్లో మీడియాకు ఇప్పుడు దీనిపై ఏం చెబుతాయని ప్రశ్నించారు. 2025%-%26లో సెకీ నుంచి 4 వేల మెగావాట్ల సౌర విద్యుత్ను తీసుకోవడానికి ఏపీఈఆర్సీ డిస్కంలను అనుమతించడంతో ఇప్పటి వరకు ఈ ఒప్పందాలపై వైయస్ జగన్ మీద దుమ్మెత్తిపోసిన పచ్చ సైకోల నోర్లు మూతబడ్డాయి. జగన్ వ్యక్తిత్వం మీద మరక వేయాలని చూసిన వారు నవ్వులపాలయ్యారు. వైయస్సార్సీపీ ప్రతిష్టని దెబ్బతీయాలని ఎల్లో మంద చేసిన కుట్రలు బట్టబయలయ్యాయి. ఒక్కమాటలో చెప్పాలంటే చంద్రబాబు అబద్ధాల పుట్ట బద్ధలైంది. వైయస్ జగన్ చేసుకున్న ఒప్పందం కారణంగా ఇంటర్ ట్రాన్స్మిషన్ చార్జీల(ఐఎస్టీసీ) రూపంలో అదనపు భారం పడిందంటూ చేసిన ప్రచారాలన్నీ



అబద్ధాలేనని తేలిపోయింది. యూనిట్ రూ.2.49కే ఒప్పందం కుదుర్చుకోవడం ద్వారా రూ.1.10 లక్షల కోట్లను ఆదా చేసినట్టు రుజువైంది. కేంద్ర ప్రభుత్వ సంస్థ సెకీతో రాష్ట్ర ప్రభుత్వం చేసుకున్న ఒప్పందం అని తెలిసినా, దళారులు లేరని తెలిసినా.. వైయస్ జగన్ లంచాలను తీసుకున్నారని, అమెరికాలో కేసు నమోదైందని, ఏపీలోనూ కేసు పెడతామని ఆరోజు తెలుగుదేశం పార్టీ నేతలు రెచ్చిపోయారు. దీనిపై పూర్తి వివరాలతో మా నాయకుడు వైయస్ జగన్ వెంటనే స్పష్టత ఇచ్చారు. ఈ రోజు వైయస్ జగన్ చెప్పినవి నిజమేనని, అత్యంత పారదర్శకంగానే ఈ ఒప్పందాలు జరిగాయంటూ ఏపీఈఆర్సీ కూడా తేల్చి చెప్పింది.రూ. 1.10 లక్షల కోట్ల సంపద సృష్టి.ఏపీ చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా యూనిట్ రూ. 2.49 లతో ఒప్పందం చేసుకుంటే, ఎక్కడ వైయస జగన్ కి మంచి పేరొస్తుందనే భయంతో బురదజల్లే కార్యక్రమానికి చంద్రబాబు శ్రీకారం చుట్టాడు. జగన్ చేసుకున్న ఈ ఒప్పందం కారణంగా ఏటా రూ. 4 వేల కోట్ల చొప్పున 25 ఏళ్లలో రూ. 1.10 లక్షల కోట్లు రాష్ట్రానికి సంపద సృష్టి జరుగుతుంది. మార్కెట్ రేటు కన్నా ఎక్కువ ధరలకు చంద్రబాబు ఒప్పందాలు చేసుకోవడం వల్ల రాష్ట్రానికి ఏకంగా రూ. 87,500 కోట్లు నష్టం జరుగుతున్నా ఎల్లో మీడియా ప్రశ్నించదు. మేలు చేసిన జగన్ని ప్రశ్నించడం, సంపద ఆవిరి చేసిన చంద్రబాబు గురించి గ్రేట్ అంటూ ప్రశంసిస్తూ ఎల్లో మీడియా తన వికృత స్వభావాన్ని చాటుకుంటోంది. వైయస్ జగన్ కి అదానీ లంచం రూ. 1750 కోట్లు, అంతర్జాతీయ స్థాయికి జగన్ అవినీతి, సెకీ విద్యుత్కి ఐఎస్టీఎస్ చార్జీలు కట్టాల్సిందే.., జగన్, అదానీ లంచాల కహానీ, ముడుపుల ముడి వీడింది.. అంటూ ఈనాడు నీతి బాహ్యమైన, నిరాధార రాతలు అనేకం రాసింది. ఇప్పుడు అవ్వన్నీ తప్పుడు రాతలేనని తేలిపోయాయి. ఇటువంటి తప్పుడు రాతలు రాసిన ఈనాడు ఇప్పుడు ఏ బావిలో దూకుతుందో.. తప్పుడు రాతలు రాసిన ఈ పత్రికను ప్రజలే బజారులో తగలబెట్టే రోజులొస్తాయి. చంద్రబాబు చేతికి జగన్ జుట్టు అంటూ ఆంధ్రజ్యోతి రాసింది. అది ఈ జన్మలో జరగదు. ఆ పగటి కలల నుంచి రాధాకృష్ణ బయటకు రావాలి. రాధాకృష్ణ జుట్టు జగన్ చేతికి దొరక్కుండా చూసుకోవాలి. ఇకపైన రాసే ముందు ఒళ్లు దగ్గర పెట్టుకుంటే మంచిది అని తెలిపారు.రైతులకు ఉచిత విద్యుత్ ఇవ్వడం వలన వారికి ఏడాదికి రూ. 40 వేలు సాయం చేసినట్టవుతుంది. జగన్ తీసుకున్న ఈ ఒప్పందం అమలు కాకపోయుంటే రాష్ట్రవ్యాప్తంగా 18 లక్షల పంపుసెట్లు వాడుతున్న రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉండేది. రాష్ట్రంలో విద్యుత్ రంగాన్ని సర్వనాశనం చేసిన వ్యక్తి చంద్రబాబు. వాస్తవాలను ప్రజలకు చూపించే దమ్ము ధైర్యం ఎల్లో మీడియాకు ఉందా అని సవాల్ విసురుతున్నా. 2014లో చంద్రబాబు అధికారంలోకి రాకముందు రూ.29 వేల కోట్లు విద్యుత్ బకాయిలు ఉంటే, ఆయన దిగిపోయేనాటికి రూ. 86 వేల కోట్లకు పెంచారు. ఇలాంటి వాస్తవాలు ఎల్లో మీడియాకి రాసే దమ్ముందా? కనీసం మేం చెప్పేది వాస్తవం కాదని చెప్పగలరా? కూటమి పాలన చూసి ప్రజలు ఛీదరించుకుంటున్నారు.

### దాత సహాయంతో...
# ముళ్ళపొదలు తొలగింపు

**యాడికి ఫిబ్రవరి 22 సూర్య న్యూస్ :** మండలం లోని వేములపాడు గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల చుట్టూ ఉన్న ముళ్ల పొదలు చాలా ఏపుగా పెరిగి





ఉన్నందువలన విష పురుగులు వస్తే పాఠశాల విద్యార్థుల కు ఇబ్బంది గా ఉంటుంది అని గ్రామములోని తెలుగుదేశం నాయకులు రామచంద్రారెడ్డి తన సొంత ఖర్చులతో జేసిబి సహాయము తో ముళ్ల పొదలు అన్నియు తొలగించారు. పాఠశాల ఉపాధ్యాయులు సమస్య ను వారికి తెలియపరచగా వెంటనే స్పందించి ముళ్ల పొదలు జేసీబీ సహాయము తో తొలగించి నందుకు వారికి కృతజ్ఞతలు తెలియపరచడము జరిగింది. ఈ కార్యక్రమము లో దాత రామచంద్రారెడ్డి ఉపాధ్యాయులు రవీంద్ర, లక్ష్మీనారాయణ మరియు పాఠశాల విద్యా కమిటి చైర్మన్ గడ్డం బాలాజీ, వేములపాడు 4 వ వార్డు సభ్యులు కుళ్ళాయిస్వామి తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కలపత్రాలను విడుదల చేస్తున్న
# ఎస్ఎఫ్ఐ నాయకులు

**హిందూపురం ఫిబ్రవరి 22సూర్య న్యూస్** స్థానిక నియోజకవర్గం పరిధిలోని లేపాక్షి జూనియర్ కళాశాల లొ జిల్లా ఆరవ మహాసభ కరపత్రాలు విడుదల చేశారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బాబావలి మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ జిల్లా ఆరవ మహాసభలు



పెనుకొండ పట్టణంలో ఘనంగా జరుగుతున్నాయి ఈ మహాసభలలో విద్యారంగా సమస్యలు. విద్యార్థులు సమస్యలపై చర్చించి వాటి పరిష్కారానికి కావాల్సిన పోరాటాలను రూపకల్పన చేసుకోవడం కోసం ఈ మహాసభలు వేదికగా అయితాయి అన్నారు అంతే కాకుండా గతంలో నిర్వహించిన పోరాటాలు పైన చర్చించి భవిష్యత్ కర్తవ్యాలు తీసుకొని వాటిపై జిల్లా వ్యాప్తంగా పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్సీ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ప్రసన్న హాజరవుతారని వారన్నారు,కనుక ఈ మహాసభలను విద్యార్థులు జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బాబావలి ఎస్ఎఫ్ఐ లేపాక్షి మండల కార్యదర్శి నందీష్ ఎస్ఎఫ్ఐ మండల నాయకులు రాజేష్, నవీన్,త్రివేంద్ర,తిలక్, తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ నిబంధనలు విరుద్ధంగా...
# జాతీయ రహదారి పక్కన ఇటుక బట్టీలు

**మట్టి,కాలుష్యం,దుమ్ము,ధూళితో,వాహనదారులకు ప్రమాదాలు**

**తక్షణమే ఇటుకుల బట్టీలను తొలగించాలనీ కళ్లకు గంతలు కట్టుకుని వినూత్న నిరసన: ఏఐటీయూసీ**

**ఎమ్మిగనూరు టౌన్ ఫిబ్రవరి 22 సూర్య న్యూస్ :** నియోజవర్గంలో ప్రభుత్వం నిబంధనలకు విరుద్ధంగా జాతీయ రహదారి పక్కన ఏర్పాటు చేసిన ఇటుక బట్టీల వల్ల వచ్చే మట్టి, దుమ్ము,ధూళి,కాలుష్యం, వల్ల వాహనదారులకు ప్రమాదాలు జరిగి ప్రాణాలు వదులుతున్నారని, కాబట్టి తక్షణమే జాతీయ రహదారి పక్కనున్న ఇటుకుల బట్టీలను తొలగించాలని శనివారం రోజు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో వినూత్నంగా కళ్ళు గంతులు కట్టుకుని నిరసన ప్రదర్శనతో సోమప్ప సర్కిల్లో ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగిందని ఏఐటీయూసీ తాలూకా కార్యదర్శి తిమ్మగూరుడు, ఏఐటీయూసీ పట్టణ అధ్యక్ష,కార్యదర్శు నరసింహారెడ్డి,విజేంద్ర తెలిపారు.అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా 167 జాతీయ రహదారి మరియు ప్రధాన రహదారి అయినా చిన్నాపురం, ముగితి, మంత్రాలయం, ముగితి ఫారం,కోసిగి,ప్రధాన రహదారి కర్నూల్ రోడ్డు లో అక్రమంగా నిర్వహిస్తున్న ఇటుకుల బట్టిల వల్ల మట్టి కల్లుకు దుమ్ము ధూళి పడుతున్న పట్టించుకునే నాధుడు లేరని, ఈ విషయంపై అనేకసార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసిన ఏం మాత్రం స్పందించకుండా దున్నపోతు మీద వర్షం పడే చందంగా వ్యవహరించడం జరిగిందని వారు ఆవేదం వ్యక్తం చేశారు. బట్టీలు కాల్చే




సమయంలో పొగతో విపరీతమైన కాలుష్యం ఏర్పడుతుందని, మంత్రాలయం రహదారిలో సంజీవ్ నగర్ పై భాగంలో ఆరు బట్టీలు నిర్వహిస్తున్నారని, ఇలా ఎమ్మిగనూర్ పట్టణం చుట్టూ 18 ఇటుక బట్టీలు ఉన్నాయని చాలా బట్టీలకు ప్రభుత్వ అనుమతులు లేకుండా రాజకీయ నాయకుల అండదండలతో నడుపుతున్నారని వారు తెలిపారు. జాతీయ రహదారులపై వచ్చే వాహనదారులకు ప్రమాదాలు జరగకుండా ప్రాణాలు కోల్పోకుండా ఉండాలంటే తక్షణమే జాతీయ రహదారి పక్కనున్న ఇటుక బట్టీలను తొలగించాలని లేనిపక్షంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కలెక్టర్ గారికి ఫిర్యాదు చేయడం జరుగుతుందని వారు తెలిపారు. ఇటుకల బట్టీలో 8 మంది కూలీలపై మరణాలపై సమగ్ర విచారణ జరిపించి యజమానులను శిక్షించాలి ఇటుకుల బట్టిలో పనిచేయడానికి ఇతర రాష్ట్రాల నుండి ఒప్పంద కూలీలను తీసుకొచ్చి వారికి కనీస సౌకర్యాలు కల్పించకుండా 24 గంటల పాటు పనిచేసే పద్ధతిలో కూలీలతో పనిచేయిస్తున్నారని, వెంకటగిరి ముగితి ఫారం బోడబండ తదితర ప్రాంతాల బట్టీలలో గతంలో ప్రమాదాలు గురై పలువురు మృతి చెందారని వారి మృతి పై సమగ్ర విచారణ జరిపించి అందుకు బాధ్యులైన బట్టి యజమానులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని వారు సంబంధిత అధికారులకు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు కేసి జబ్బర్, మాలిక్, మల్లికార్జున గౌడ్, నరసింహులు, లోకేష్, శివకృష్ణ, హనుమంతు,వెంకటేష్, ఆంజనేయ, ఇస్మాయిల్, నాగరాజు, భాష, మన్సూర్, రవి, వీరేంద్ర, దస్తగిరి,రఫిక్, ఖాదర్, విష్ణు, సమీర్,తదితరులు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

### అనుమతులు లేకుండా మట్టి/ గ్రావెల్

# త్రవ్వకాలు జరిపితే శిక్షార్హులు

**తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి హెచ్చరిక**




**రాజమహేంద్రవరం (సిటీ) ఫిబ్రవరి 22సూర్య న్యూస్:** ఆంధ్రప్రదేశ్ చిన్న తరహా ఖనిజ నియమావళి, 1966 ప్రకారం గనులు భూగర్భ శాఖ వారి అనుమతి లేకుండా ఏ వ్యక్తి క్వారీ నిర్వహణ చేపట్టరాదు మరియు అనుమతి రవాణా పత్రము లేకుండా ఖనిజ రవాణా నిర్వహించకూడదు. నియమ ఉల్లంఘన చేసిన వారు శిక్షార్హులని, అటువంటి ఉల్లంఘన కు పాల్పడిన వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి శనివారం ఒక ప్రకటన లో హెచ్చరించారు.

**క్వారీ అనుమతులు పొందుటకు విధివిధానాలు :-**క్వారీ లీజు/తాత్కాలిక పర్మిట్ పొందుట కోసం దరఖాస్తును www.mines.ap.gov.in ద్వారా పేరు, చిరునామా, పాన్ కార్డ్, ఆధార్ కార్డ్, సెల్ నంబర్ మొదలైన వివరాలను మరియు దరఖాస్తు చేసిన ప్రాంత వివరాలను, సర్వే నంబర్, గ్రామం, మండలం %ఎ% విస్తీర్ణం, స్కెచ్ (JPG), డాక్యుమెంట్లు (JPG) మొదలైన వాటిని నమోదు చేసి పోర్టల్ లో అప్‌లోడ్ చేయాలి. తక్షణ లేదా సకాలంలో అవసరాలను తీర్చడానికి, సీనరేజ్ రుసుము, DMF & MERIT, అదనపు పరిగణన మొత్తం, పర్మిట్ జారీ చేయడానికి పరిగణించబడే ప్రాంతానికి పేర్కొన్న ప్రీమియం మొత్తం మరియు నియమాలలో పేర్కొన్న ఇతర వర్తించే పన్నులు మరియు సెస్‌లను ముందుగానే చెల్లించడం ద్వారా క్వారీ కార్యకలాపాలను నిర్వహించడానికి తాత్కాలికపర్మిట్ ద్వారా అనుమతించబడును. క్వారీ లీజు మంజూరు ప్రక్రియలో భాగంగా సంబంధిత తహశీల్దార్ నుండి నిరభ్యంతర ధృవీకరణ పత్రం పొందవలెను. తదుపరి ఖనిజ లభ్యతను నిర్ధారించడానికి క్షేత్ర తనిఖీ నిర్వహించబడుతుంది.దరఖాస్తుదారు సంబంధిత అధికారుల నుండి మైనింగ్ ప్లాన్ ఆమోదం, పర్యావరణ అనుమతి (%జుజు% ), మరియు కాలుష్య నియంత్రణ మండలి నుండి కార్యకలాపాలకు సమ్మతి (%జుజు ఐ జు%) వంటి చట్టబద్ధమైన అనుమతులను పొందాలి. అయినప్పటికీ %మీఙుఖీ% శాఖ %ం.ూ. 1224(ఇ%), తేదీ 28.03.2020 ద్వారా పర్యావరణ అనుమతుల నుండి క్రింద తెల్పిన కొన్ని పనులను మినహాయించడమైనది. నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా (%చీనూ×%)వారి రోడ్డు వర్క్ నిమిత్తం వర్క్ ఆర్డర్ తేదీ 21.03.2024లోపు మంజూరు చేసిన యెడల తాత్కాలిక పర్మిట్ పొందుట కోసం ఎన్విరాన్మెంటల్ క్లియరెన్స్ మినహాయించబడును రైతులు వ్యవసాయం కొరకు పంట భూములలో మట్టిని చదును చేసుకొనుటకు శాఖ పరముగ అనుమతులు అవసరం లేదు. కానీ సదరు త్రవ్విన మట్టిని అమ్మకము లేదా రవాణా చేయవలెనన్న ఆంధ్రప్రదేశ్ చిన్న తరహా ఖనిజ నియమావళి, 1966 ప్రకారం గనుల భూగర్భ శాఖ వారి అనుమతితప్పనిసరి.దరఖాస్తుదారు చట్టబద్ధమైన అనుమతులను పొంది మందస్తు సీనరేజ్ రుసుము, %ఆఖీ ఏ వీజు=×%, అదనపు పరిగణన మొత్తం చెల్లింపులు చేసి, గనుల శాఖ ఖనిజ రవాణా పత్రము పొందిన పిదప మాత్రమే అనుమతించిన లీజు ప్రాంతం నుండి ఖనిజమును త్రవ్వి రవాణా చేయవలెను. చిన్న తరహా ఖనిజ నియమావళి, 1966 నిబంధనలకు విరుద్ధంగా ఖనిజ త్రవ్వకాలు లీజు పొందిన ప్రాంతంలో గుర్తించిన యెడల లీజుదారుని పై చర్యలు తీసుకొబడతాయి. అనుమతి లేకుండా జిరాయితీ లేదా పట్టా భూములలో ఖనిజ త్రవ్వకాలు గుర్తించిన యెడలభూమి యజమాని పై చర్యలు తీసుకొబడతాయి. కావున జిల్లా పరిధిలో అనుమతి లేకుండా గ్రావెల్ లేదా మట్టి త్రవ్వి తరలించిన యెడల ఆంధ్రప్రదేశ్ చిన్న తరహా ఖనిజ నియమావళి, 1966 ప్రకారం చర్యలు తీసుకొనబడతాయని హెచ్చరించడమైనది.

### బుచ్చిరెడ్డిపాలెంలోతనిఖీ చేసిన రాష్ట్ర సివిల్ సప్లయర్

# మంత్రివర్యులు నాదెండ్ల మహోహార్

**బుచ్చిరెడ్డిపాలెం ఫిబ్రవరి 22 సూర్య న్యూస్** మండల పరిధిలోని ఎం పి ఎఫ్ సి గోదాములను రాష్ట్ర సివిల్ సప్లైస్ మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్ జిల్లా కలెక్టరు ఆనంద్





రామనారాయణ రెడ్డి, నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తో కలిసి తనిఖీ చేశారు. గూడెం లో ఉన్న మౌలిక సదుపాయాలను అక్కడ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు అందించిన బియ్యం ఇతర సామాగ్రిస్టాక్ వివరాలను పరిశీలించి వారికి తగు సూచనలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజలకు రేషన్ షాపులో నాణ్యమైన బియ్యంతో పాటు ఇతర సరుకులను అందజేస్తుందని అన్నారు. నెల్లూరు జిల్లాలో సుమారు నాలుగు లక్షల మందికి సబ్సిడీ గ్యాస్ సిలిండలను అందజేశామని అన్నారు. మే ఒకటో తేదీ నుంచి ప్రతి పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకంలో సన్న బియ్యం అందేలా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతుందని అన్నారు. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ జలువంటి సివిల్ సప్లయర్స్ మంత్రిని నేను ఇప్పటివరకు చూడలేదు అంటూ హర్షం వ్యక్తం చేశారు. ప్రతి ఒక్క విషయందగ్గరుండి పరిశీలించి అవకతవకలు ఉంటే వాటిని ఎలా సరిదిద్దుకోవాలో అధికారులకు సూచిస్తున్నారని అన్నారు. కాబట్టి ఇకనైనా సివిల్ సప్లైస్ అధికారులు జాగ్రత్తగా వారి విధులుచేయాలని సూచించారు.


# పారిశుద్ధ్యమా నీ జాడ ఎక్కడ..?

**2 ఏళ్లుగా తాగునీటి ట్యాంక్ ను శుభ్రం**

**చెయ్యలేని పంచాయతీ కార్యదర్శి కాలిన్యం.. విఫలమా?... వైశమ్యమా?**

**మారసానివారిపల్లికి ఇకనైనా తాగునీటి ఇక్కట్లు తప్పేనా..?**

**చిన్నగొట్టిగల్లు ఫిబ్రవరి 22 సూర్య న్యూస్:** లోపించిన పారిశుధ్యానికి నిలువెత్తు సాక్ష్యం జంగావాండ్లపల్లిపంచాయతీ,మారసానివారిపల్లి తాగునీటి ఓవర్ హెడ్ ట్యాంక్. రెండేండ్ల



గడుస్తున్నా గాని శుభ్రం చేయలేని పంచాయతీ కార్యదర్శి పనితీరు నిర్లక్ష్యానికి నిలువుటద్దంగా మారింది. ఒకవైపు మారసానివారిపల్లె ప్రజలకు తాగునీటి సమస్యలు తలెత్తుతున్నను ,మరోవైపు ఆ గ్రామస్తుల తాగునీటి ఇబ్బందులు మరికొందరికి పరిహాస ధోరణి గా మారింది. ఏదైతేనేమి ఆ ఊరి ఓవర్ హెడ్ ట్యాంకు కు పైపులైన్ల ద్వారా నీటిసరఫరా సౌకర్యాన్ని కల్పించకపోవడంతో తాగునీటి ట్యాంకు లో మీటర్లు కొద్ది వ్యర్థమైన మలినాలతో నిండుకుపోయిందన్నారు . ఇంత జరుగుతున్నా గాని పంచాయతీ సచివాలయం కార్యదర్శి మాత్రం గ్రామ ప్రజలకు తాగునీటి సౌకర్యాన్ని కల్పించడంలో పూర్తిగా విఫల మయ్యారని మాజీ సింగల్ విండో అధ్యక్షుడు ముత్యం ప్రభాకర్ ఆరోపించారు. రెండేండ్లు గడుస్తున్నా తన గ్రామమైన మరసానివారిపల్లి ఓవర్ ట్యాంక్ ను శుభ్రం చేయకపోవడం వెనక దాగివున్న వున్న అంతర్యమేమిటని ఎదురు ప్రశ్న వేశారు. తాత్కాలికంగా తాగునీటి సౌకర్యాన్ని కల్పించేలా కంటతుడుపు చర్యలు చేపట్టడం వారికి చెల్లుబాటుగా మారిందన్నారు.పారిశుద్ధ్య పనుల కోసం కేటాయిస్తున్న ప్రభుత్వ నిధులు పక్కదారి పట్టించడానికే సంబంధిత అధికారులు నిర్లక్ష్య ధోరణి ని ప్రదర్శిస్తున్నారని నిప్పులు చెరిగారు.

### యువ నాయకుడు సాయి సాయి విశాల్ రెడ్డి కి పుట్టినరోజు

# శుభాకాంక్షలు తెలిపిన సమ్మెట చిన్న సుబ్బరాజు

**రైల్వే కోడూరు ఫిబ్రవరి 22 సూర్య న్యూస్:** రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ యువ నాయకులు కడప అర్బన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ తనయుడు సాయి విశాల్ రెడ్డికి చిన్నంపల్లి



సర్పంచ్ సమ్మెట ధనమ్మ కుమారుడు తెలుగుదేశం నాయకులు చిన్న సమ్మెట సుబ్బరాజు విశాల్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా సమ్మెట సుబ్బరాజు మాట్లాడుతూ కడప అర్బన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ముక్కారూపానంద రెడ్డి నేతృత్వంలో అన్ని గ్రామాలతో పాటు తెలుగుదేశం పార్టీకి కంచుకోటైన మా అభివృద్ధికి ప్రత్యేక చొరవ చూపి మౌలిక వసతుల కల్పనకు నిధులు కేటాయించి అభివృద్ధి పథంలో గ్రామాన్ని నడపాలని ఆకాంక్షిస్తున్నట్లు సుబ్బరాజు తన అంతరంగాన్ని మీడియా ముందు ఆవిష్కరించారు.

# విద్యార్థులు సామాజిక సేవ కార్యక్రమాల్లో పాల్గొన్నాలి –నాగశేషమ్మ

**ఎన్ఎస్ఎస్ విద్యార్థులు చురుకైన పాత్ర పోషిస్తున్నారు- రాజుబాబు**

**విజయవాడ ఫిబ్రవరి 22 సూర్య న్యూస్** ఆహారంను సరిగా తీసుకోకపోవడం, వ్యాయామం చేయకపోవడం, తగినంత నిద్ర లేకపోవడం, ధూమపానం, మద్యపానం సేవించడం, ఒత్తిడికి గురవ్వడం వలన నాన్ కమ్యూనికేబుల్ వ్యాధులు సంక్రమిస్తున్నాయని, వీటిపై ప్రజలలో అవగాహన కల్పించే విధంగా కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల ద్వారా ఇంటింటా ప్రచార కార్య కార్యక్రమాన్ని చేపట్టామని ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. నాగశేషమ్మ అన్నారు. స్థానిక రాజీవ్ నగర్‌లోని ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో నిర్వహించారు ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. నాగశేషమ్మ, వైద్య అధికారి డాక్టర్ వంశీలాల్ రాథోడ్, ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్ ఎంప్లాయిస్ జోనల్ ప్రెసిడెంట్ యం. రాజుబాబు (ఆర్‌టిఓ విభాగం), జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ కె. రమేష్ ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా నాగశేషమ్మ మాట్లాడుతూ విద్యార్థులు సామాజిక సేవ కార్యక్రమాల్లో పాల్గొని ప్రజలకు సేవలను అందించాలన్నారు. జాతిపిత మహాత్మాగాంధీ అన్నట్లుగా మానవ సేవయే మాధవ సేవ అనే భావంతో దేశం పట్ల నిబద్ధత నిజాయితీ అంకితభావంను కలిగి విద్యార్థులు సమాజం యొక్క అభ్యున్నతి కోసం పనిచేయాలన్నారు. ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్ ప్రోగ్రామ్ ఈనెల 22 నుండి 28 వరకు వారం రోజుల పాటు నిర్వహిస్తున్నామని ఆమె






తెలిపారు. ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్ యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులను తెలియజేశారు. ప్రభుత్వ వైద్య అధికారి డాక్టర్ వంశీలాల్ రాథోడ్ మాట్లాడుతూ విపత్తు సంభవించినప్పుడు ప్రజలను తరలించడం, ప్రమాదంలో ఉన్నవారిని రక్షించడం, ఆహారంను ఆశ్రయంను వైద్య సంరక్షణను అందించడం వంటి చర్యలలో సహాయపడటమే లక్ష్యంగా ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పనిచేస్తున్నారని ఆయన కొనియాడారు. ఏపీ ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్ ఎంప్లాయిస్ జోనల్ అధ్యక్షులు యం. రాజుబాబు (ఆర్‌టిఓ విభాగం) మాట్లాడుతూ విపత్కర పరిస్థితులలో ప్రజలకు సహాయ కార్యక్రమాలు చేపట్టడంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల కీలక పాత్ర వహించడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాల్లో ఎన్ ఎస్ ఎస్ విద్యార్థులు చురుకైన పాత్ర పోషిస్తున్నందుకు విద్యార్థులను ఆయన అభినందించారు. రవాణాశాఖ చేపట్టిన రోడ్డు భద్రతా మాసోత్సవాలు కార్యక్రమాల్లో ఎన్ఎస్ఎస్ విద్యార్థులు చురుకుగా పాల్గొని ప్రజలలో రోడ్డు భద్రతపై అవగాహన కల్పించడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. రోడ్డు ప్రమాదాలు జరిగేటప్పుడు హెల్మెట్ లేకపోవడం వలన తలకు దెబ్బ తగిలి ఎక్కువ మంది మరణిస్తున్నారని ఆయన చెప్పారు. మీకుటుంబ సభ్యులు బయటికి వెళ్ళేటప్పుడు హెల్మెట్ పెట్టుకుంటేనే బైక్ మీద వెళ్ళనివ్వాలని లేకపోతే బయటకు వెళ్లకుండా అడ్డుకోవాలని విద్యార్థులకు ఆయన సూచించారు. కుటుంబాన్ని పోషించే వ్యక్తులు మరణిస్తే ఆకుటుంబ పరిస్థితులు ఎలా ఉంటాయన్న దానిని ఆయన వివరించారు. ప్రారంభోత్సవ కార్యక్రమం అనంతరం ఎన్ఎస్ఎస్ విద్యార్థులతో ర్యాలీగా వెళుతూ నాన్ కమ్యూనికేబుల్ వ్యాధుల గురించి ప్రజలకు తెలియజేయ్యడం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఇంటింటా ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ కె. రమేష్, దంత వైద్య అధికారి డాక్టర్ భాస్కర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కడియం శ్రీదేవి, సహాయ అధికారిని యండి హసీనా మరియు ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# క్రీడలు యువతకు విద్యాసోపానలు

**ఉప విద్యాశాఖాధికారి రామన్న దొర**

**గోపాలపురం ఫిబ్రవరి 22 సూర్యన్యూస్:**మండలంలోని చిట్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన “42వ రాష్ట్రస్థాయి టెన్ని కోయిట్” పోటీల ముగింపు వేడుకలు ప్రధానోపాధ్యాయులు



శ్రీపాద లక్ష్మీనరసింహా శాస్త్రి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సమగ్ర శిక్ష ఏపీసీ సుభాషిని, ఏఎమ్ఓ గౌరీ శంకరరావు, ఉప విద్యాశాఖ అధికారి రామన్న దొర సందర్శించారు. ఈ క్రీడలను ఉద్దేశించి మాట్లాడుతూ 21, 22 రెండు రోజుల పాటు, టెన్నికాయిట్ క్రీడలలో గెలుపొందిన, క్రీడాకారులు 13 జిల్లాల క్రీడాకారులు.. 48వ జాతీయ పోటీలు ఒరిస్సా రాష్ట్రంలో జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో 25 నుండి 29. 3.25 నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ క్రీడలలో, స్త్రీపురుషుల జాతీయస్థాయి టెన్నికాయిట్ పోటీలలో పాల్గొనేందుకు గెలుపొందిన క్రీడాకారులకు సర్టిఫికెట్స్, మేమెంటో, శాల్ తో సత్కరం చారు. బాలికల విభాగం నుండి 1. డి. మౌనిక- విజయనగరం,2.పి. రేణుక- విజయ నగరం,3. జి. శ్రావణి- విజయనగరం,4.ఎస్. ఈశ్వరి- కర్నూలు, 5.కే.జ్యోతిక- అనంతపూర్, 6. ఏ.మోనిక- పశ్చిమగోదావరి. బాలుర విభాగం నుండి 1.పిజె ఎండి రామ్ రామారావు- కాకినాడ 2.వినయ్ కుమార్- కాకినాడ 3.నిహార్ తారకేశ్వరరావు- శ్రీకాకుళం, 4. త్రిమూర్తులు- కాకినాడ, 5. పవన్ కుమార్ పశ్చిమగోదావరి 6. బి. చంటిబాబు-పశ్చిమగోదావరి గెలుపొందిన క్రీడాకారులు ఈకార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు జి. శ్రీనివాసరావు, ఏ. మహేశ్వరరావు, గ్రామ పెద్దలు .ఆర్గనైజింగ్ కార్యదర్శి గద్దె. చంద్రశేఖర్, పేరం రవీంద్ర, సెక్రటరీ కెవిఎస్.సత్యనారాయణ, వ్యాయామ ఉపాధ్యాయులు నాగరాజు,ఎ.వెంకటేశ్వరరావు, రామకృష్ణారావు, ఎం.లక్ష్మణరావు, మునీశ్వరరావు, రమేష్, సిఆర్పి కొయ్య నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

### తూతూమంత్రంగా ఎన్ఆర్ఈజీఎస్ (ఉపాధి)

# సామాజిక తనిఖీ

**తనిఖీలో రూ.75.971/- రికవరీ,రూ.40.000/- పెనాల్టీ బహిర్గతం**

**నెరజికి గ్రామంలో అత్యధికంగా రూ.38.237/- రికవరీ,లింగధహళ్ళిలో రూ.20.426/- రికవరి**

**హెల్గుంద ఫిబ్రవరి 22 సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో చేపట్టిన పనులపై 17వవిడత సామాజిక తనిఖీ ప్రజా వేదికను శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏపిడి



పద్మావతి,డీవీఓ లోకేశ్వర్, ఎంపీడీవో విజయ లలితలు ముఖ్య అతిథులుగా వ్యవహరించారు. 2023 ఏప్రిల్ 1 నుంచి 2024 మార్చి 31 వరకు మండలంలోని 17 గ్రామాల్లో చేపట్టిన వివిధ పనులపై నివేదికలను చదివి వినిపించారు. మండలంలో మొత్తం రూ.11 కోట్ల 64 లక్షల 70వేల 460 రూపాయల ఖర్చు చేశారని అధికారులు తెలిపారు. ఈ పనులపై తనిఖీ నిర్వహించగా ఉపాధి హామీ సిబ్బంది పని ప్రదేశంలో కూలీల మస్టర్లపై సంబంధిత అధికారులు రోల్ కాల్ చేయకపోవడం, కొలతల్లో తేడాలు,మస్టర్ల హాజరు గణన లెక్కింపులో తప్పిదాలు, పని ప్రదేశం తేడాలు వంటి తప్పిదాలపై మండలంలోని 17 గ్రామాలకు గాను రూ.75,971/- రికవరీ, మరియు పెనాల్టీగా రూ.40,000/- ఆదేశించినట్లు అధికారులు తెలిపారు. ఇందులో భాగంగానే నెరజికి గ్రామంలో అధికంగా రూ.38,237/- ,2వస్థానం లింగధహళ్ళిలో రూ.20,426/-, రికవరి లో తేలినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ భక్తవత్సల్యం, ఎస్ఆర్పి భాస్కర్,ఏఈ సోమప్ప,పలు గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్ లు, సామాజిక తనిఖీ బృందం, సభ్యులు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజ సమస్యల పరిష్కారమే తెదేపా ధ్యేయం

**తెదేపా ఇంచార్జి వీరభద్ర గౌడ్**

**ఆలూరు ఫిబ్రవరి 22 సూర్య న్యూస్ :** ఆలూరు టీడీపీ కార్యాలయం లో ప్రజా సమస్యల పరిష్కార వేదికను ఆలూరు తెలుగుదేశం పార్టీ ఇంచార్జి వీరభద్ర గౌడ్ నిర్వహించారు.ప్రజల నుంచి వినతులు స్వీకరించారు.ప్రతి శనివారం ఈ కార్యక్రమం



కొనసాగుతుందని ఆలూరు, ఆస్పరి మండలాల ప్రజలు అర్జీలు ఇవ్వాలని అర్జీలను ప్రభుత్వ అధికారులు త్వరగా పరిశీలించే విధంగా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రతి శనివారం ఏదోఒక మండలం నుంచి ప్రజా సమస్య సమస్య వేదికను నిర్వహిస్తామని ప్రజల తమ సమస్యలను తనకు అర్జీరూపంలో ఇస్తే తమ సమస్యలను పరిష్కరిస్తానని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ అశోక్, యూడవ్,హాలహరవి కేశన్న,అటికెలగుండు నూరి,మీసేవ రాము, ఆంజనేయ,రమేష్, వీరేష్,గుండన్న తెదేపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చిన్నంపల్లి గ్రామ సచివాలయానికి తాళం

**ఆరు నెలలుగా అద్దె కట్టలేదంటూ ఆవేదన వ్యక్తం చేసిన యజమాని పలుకూరి శారద**

**5 సంవత్సరాలుగా అద్దె భవనంలోనే కార్యకలాపాలు కొనసాగిస్తున్న సచివాలయ సిబ్బంది**

**రైల్వే కోడూరు ఫిబ్రవరి 22 సూర్య న్యూస్:** నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం చిన్నంపల్లి గ్రామంలో ఉన్న గ్రామ సచివాలయమును గతఐదుసంవత్సరములుగా అద్దె భవనంలో



కార్యకలాపాలు నిర్వహిస్తున్నారని గ్రామస్తులు తెలిపారు. ఈ విషయంపై గ్రామస్తుల వివరాలు వెల్లడిస్తూ గత ఐదు సంవత్సరాలుగా పలుకూరి శారద అనే చిన్నంపల్లి గ్రామస్తురాలు ఇంటిలో సచివాలయ కార్యకలాపాలు కొనసాగుతున్నాయని గత ఆరు నెలలుగా అద్దె కట్టలేకపోవడంతో శనివారం ఆమె తన ఇంటికి తాళం వేసుకోవడం జరిగిందని, అద్దె కడితే నిరభ్యంతరంగా తమ విధులు నిర్వహించుకోవచ్చు అని ఆమె తెలియపరిచారు.ఇక్కడ విధులు నిర్వహిస్తున్న వీఆర్వో కూడా తమ విధులకు సరిగా హాజరు కాకపోవడం ఇక్కడ ఏదైనా అత్యవసర సర్టిఫికెట్లు విద్యార్థులకు కావాల్సి ఉంటే ఫోన్ చేస్తే నిర్లక్ష్యంగా సమాధానం చెబుతూ మమ్మల్ని భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని, అంతేకాకుండా గత ప్రభుత్వంలో చిన్నంపల్లి గ్రామంలో గ్రామ సచివాలయ భవనానికి శంకుస్థాపన చేసి సగం మాత్రమే నిర్మాణం జరిగిందని, అసంపూర్తిగా ఉన్న సచివాలయ భవనాన్ని ఈ ప్రభుత్వంలోనైనా పూర్తిచేసి చిన్నంపల్లి గ్రామస్తులమైన మాకు సచివాలయంలో ఇబ్బందులు తలెత్తకుండా పరిపాలన కార్యకలాపాలు నిర్వహించాలని గ్రామస్తులు ప్రజా ప్రతినిధులను, సంబంధిత అధికారులకు విన్నవించుకుంటూ, చిన్నంపల్లి గ్రామం తెలుగుదేశం పార్టీకి కంచుకోట అయినప్పటికీ ఇక్కడ అభివృద్ధి జరగకపోవడం శోచనీయంగా మారిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాలపై చిన్నంపల్లి సర్పంచ్ సమ్మెట ధనమ్మను వివరణ కోరగా గ్రామస్తులు చెప్పిన ప్రతి విషయం నిజమేనని నా సొంత నిధులతో గత నాలుగున్నర సంవత్సరాలుగా అద్దె కడుతూ వస్తున్నానని నాకు ఒక్క రూపాయి లాభాపేక్ష లేకపోయినప్పటికీ నా గ్రామ అభివృద్ధి కోసం నా ప్రజల శ్రేయస్సు కోసం నేను సర్పంచ్ గా గెలిచి గ్రామాభివృద్ధికి తోడుపడుతున్నానని తెలియజేస్తూ, ముఖ్యంగా మా గ్రామం తెలుగుదేశం పార్టీకి కంచు కోటగా పేరు మాత్రమే ఉందని మాకు రావలసిన అభివృద్ధి పెట్టుబడులు రాకపోవడం చాలా విచారకరమైన విషయమని గుర్తు చేస్తుందని అన్నారు. ఉదాహరణకు చిన్నంపల్లి హరిజనవాడ కు వచ్చిన అంగన్వాడీ కేంద్ర భవనము మంజూరు అయింది అయితే మంజూరై నెలలు కావస్తున్న ఇంతవరకు శంకుస్థాపన జరగకపోవడం కొన్ని అనుమానాలకు దారితీస్తుందని, అలాగే మా గ్రామంలో చాలాచోట్ల సిసి రోడ్లు, రైతులు పంట పొలాలకు వెళ్లే రోడ్డుకు మెటల్ రోడ్లు లేదని ఇలా పలు సమస్యలు మా గ్రామాన్ని చుట్టుముట్టాయని ఆమె కన్నీటి పర్యంతమయ్యారు ఇప్పటికైనా మా గ్రామ అభివృద్ధికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ప్రజా ప్రతినిధులు అధికారులు కనికరించి ఇప్పటికైనా మా సమస్యలను తీర్చాలని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.

### అనారోగ్య సమస్యలతో ఆర్థిక ఇబ్బంది పడుతున్న బాధితులకు...

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన మంత్రి సవిత

**మంత్రి క్యాంప్ ఆఫీసులో 12 మంది బాధితులకు సవితమ్మ చేతుల మీదుగా చెక్కులు పంపిణీ..వైద్యం చేయించుకోలేని ఆర్థికంగా నష్టపోయిన బాధితులకు కూటమి ప్రభుత్వం భరోసా**

**ప్రభుత్వ సహాయంతో బాధితులకు వైద్యం అందించే కృషి...సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా బాధితుల చికిత్సకు ఆర్థిక సహాయం**

**పెనుకొండ ఫిబ్రవరి 23 సూర్య న్యూస్** పేదల ఆరోగ్యానికి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పెద్దపీట వేసిందని మంత్రి సవిత తెలిపిన రాష్ట్ర బీసీ సంక్షేమం, చేనేత జౌళి శాఖ మంత్రి సవిత పేర్కొన్నారు. పెనుకొండ పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన 12 మంది బాధితులకు అందించిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన వివరాలు పెనుకొండ టౌన్ (గువ్వల అశ్విని,?50 వేలు ,ఈ వెంకటరమణమ్మ,?33.332, జి.నాగమ్మ ? 58,100) (పెనుకొండ రూరల్ మావటూరు, సి.లక్ష్మీదేవి,? 30,028,గుట్టూరు, నరసమ్మ, ? 108,901, గుట్టూరు గురకని శ్రీనివాసులు, ? 50902,) గోరంట్ల మండలం, కరావులపల్లి, దేవి బాయి, ? 33,752, వడిగేపల్లి, కే.లక్ష్మన్న ? 45541, పరిగి,ఎస్.ఆర్ పల్లి, ఎస్.వెంకటేశులు, ? 25 వేలు, అక్కమ్మ పల్లి, ఎల్లమ్మ, ? 51,600,సోమందేపల్లి, టౌన్ ఎస్. గౌసియా, %ఎ% 47,193, మొత్తం,రూ. 5,63,810 లక్షల రూపాయలు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి



సవిత మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా సీఎం చంద్రబాబు చికిత్స కోసం ఆసుపత్రులకు డబ్బు ఖర్చుచేసిన వారికి సీఎంఆర్ఎఫ్ ద్వారా చేయూతనివ్వడం హర్షించదగ్గ విషయమన్నారు.పేదల ఆరోగ్యానికి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పెద్దపీట వేసిందని మంత్రి సవిత తెలిపిన రాష్ట్ర బీసీ సంక్షేమం, చేనేత జౌళి శాఖ మంత్రి సవిత పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చి 8 నెలల్లోనే అనేక సంక్షేమ పథకాలను తీసుకురావడం చంద్రబాబుకే సాధ్యమైందని మంత్రి సవిత తెలిపారు.ఈ కార్యక్రమంలో పెనుకొండ నియోజకవర్గ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఎండియు వాహనాల ద్వారానే గ్రామాల్లో

# నిత్యావసర సరుకులు అందించాలి

**- తాసిల్దార్ నిజాముద్దీన్**

**హొళగుంద ఫిబ్రవరి 22 సూర్య న్యూస్:** ప్రభుత్వం అందిస్తున్న నిత్యవసర సరుకులను ఎం డి యు వాహనాల ద్వారానే గ్రామాల్లో పంపిణీ చేయాలని తాసిల్దార్ నిజాముద్దీన్





అన్నారు. ఈ సందర్భంగా శనివారం కార్యాలయంలో ఎం డీయు ఆపరేటర్ లతో సమావేశం ఏర్పాటు చేశారు. గ్రామాల్లో ఎం డి యు వాహనాలు వెళ్ళినప్పుడు ఎం డి యు ఆపరేటర్ లు ప్రజలతో ప్రశాంతంగా మాట్లాడి ప్రభుత్వం అందించిన సరుకులు అందించాలన్నారు. కొంతమంది ఎండియు ఆపరేటర్లు మాట్లాడే విధానం సరిగా లేదని తమకు ఫిర్యాదులు అందాయని ఇలా కంప్లైంట్ వస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి ఒక్క ఎం డి యు ఆపరేటర్లు సమయపాలన పాటించి ప్రభుత్వం అందిస్తున్న నిత్యవసర సరుకులు కాలయాపన చేయకుండా పంపిణీ చేయాలని సూచించారు .ఐవిఆర్ఎస్, కొలతలు, ప్రజలతో మంచిగా ప్రవర్తించే తీరుపై సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎండియు ఆపరేటర్లు వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

### టి.బి వారోత్సవాలలో భాగంగా ప్రజలలో

# అవగాహన కల్పించిన డాక్టర్లు

యాడికి ఫిబ్రవరి 22 సూర్య న్యూస్: మండలంలోని కొండ కింద వీధిలో టి.బి రోగం మీద ప్రజల్లో అవగాహన కల్పించడం జరిగిందని డాక్టర్ పరమేష్ తెలిపారు. ఫిబ్రవరి



17వ తేదీ నుంచి 22వ తేదీ వరకు టి.బి వారోత్సవాలు నిర్వహిస్తున్నారని, కనుక ఈ కార్యక్రమంలో భాగంగా టి.బి సూపర్వైజర్ సునీల్ కుమార్ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పించి ర్యాలీ నిర్వహించడం జరిగిందని ప్రభుత్వ వైద్యుడు డాక్టర్ పరమేష్ తెలిపారు. రెండు వారాలకు మించి దగ్గు ఉన్న, ప్రతిరోజు సాయంత్రం జ్వరం వస్తున్న, బరువు తగ్గుతున్న, ఆకలి లేకపోయినా గళ్ళ పరీక్షలు చేయించుకోవాలని ప్రజలకు తెలియజేశారు. గళ్ళ పరీక్షలు అన్ని ప్రభుత్వ ఆసుపత్రిలలో చేస్తున్నారని ప్రజలకు తెలియజేయడం జరిగింది. కనుక పై లక్షణాలు కలిగిన వారు కచ్చితంగా గళ్ళ పరీక్షలు చేయించుకోవాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ పరమేష్, ఎంపీహెచ్ఎస్ రాంప్రసాద్ గౌడ్, టీబీ సూపర్వైజర్ సునీల్ కుమార్, ఏఎన్ఎం విజయలక్ష్మి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

### 44 గ్రామాల మత్స్యకారులు గిరిజనులు పొట్ట కొడుతున్న

# బయట ప్రాంత వ్యక్తులు..!

**44 గ్రామాల మత్స్యకారులు గిరిజనుల ఆవేదన**

**అర్ధరాత్రి వలలు వేస్తూ వచ్చే టన్నుల కొద్ది చేపలను లారీల్లో తరలింపు**

**తెల్లవారేసరికి గండి పోచమ్మ ఆలయం వద్దకు బోట్లపై తీసుకువచ్చి**

**ట్రాక్టర్ పై పురుషోత్తపట్నం తరలించి చిన్న చేపలు**

**ఔషధ గుణాలు కలిగీ లక్షలు విలువ చేసే ఇల్లంబరం చేప పిల్లలు కలకత్తా ఎక్సపోర్ట్**

**ఇంత జరుగుతున్న కళ్ళకు గంతలు కట్టుకొని మాకేం తెలియదు అంటున్న అధికార యంత్రాంగం**

**తూర్పుగోదావరి /దేవీపట్నం ఫిబ్రవరి22సూర్య న్యూస్:** దేవీపట్నం మండలంలో 44 గ్రామాల పరిధిలో పోలవరం ప్రాజెక్టు రీత్యా ప్రభుత్వం వారు నియమ నిబంధనలు








విధించినప్పటికీ సీడు-ఫీడు ధ్వంసం చేస్తూ ధనార్జన కోసం అంతర్రాష్ట్ర వ్యాపారాలు కోట్లలో జరుగుతు న్నట్లు విశ్వసనీయ సమాచారం. అయితే 44 గ్రామాల్లోని మత్స్యకారులు మరియు గిరిజనులకు వేట నియమాలు కలిగి ఉంటారు. ఆయా ఏరియా గ్రామాల్లో జీవనోపాధికి వేట సాగించి వచ్చు ఆర్థిక ఆదాయంతో భార్యా పిల్లలతో జీవితాలు సాగిస్తున్నారు. కానీ ఈ గ్రామాల్లో మత్స్యకారుల గ్రామాలు పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు ముంపు కి గురి అవ్వడం వలన దేవీపట్నం మండలం దేవారం, శరభారం ఇందుకూరు,ఇందుకూరుపేట, పోతవరం గ్రామ పంచాయతీల పరిధిలో గల గ్రామాల్లో అద్దె ఇళ్లల్లో ఉంటూ తెల్లవారుజామున భార్య పిల్లలతో వెళ్లి సాంప్రదాయ వేట ఆడి వచ్చు ఆర్థిక ఆదాయంతో భార్యా పిల్లలతో జీవినం సాగిస్తారు. దేవీపట్నం పోలీస్ స్టేషన్ నుండి నేషనల్ పార్క్ పరిధిలో వున్నది. కానీ ఈ 44 గ్రామాల మత్స్యకారులు వేటాడి జీవించే గోదావరి పరివాహక ప్రాంతంలో మైదాన ప్రాంతాలైన కొవ్వూరు, రాజమహేంద్రవరం, ధవళేశ్వరం, కాకినాడ,యానాం నక్కపల్లి,నుంచి వచ్చిన వాడీలు మరియు జాతీయులు మత్స్య శాఖ వారి నియమ నిబంధనలకు వ్యతిరేకంగా చిన్న కన్నుల వలలతో (చీర మేను అలివి) వేటాడుతున్న పట్టించుకోని మత్స్యశాఖ. 44 గ్రామాల గిరిజన మత్స్యకారులపై దౌర్జన్యం చేసి ఈ వేట కొనసాగిస్తున్నారు. అయితే ఈ మైదాన ప్రాంతాల మత్స్యకారులు మరియు అంతర్రాష్ట్ర ముఠాలతో కొంతమంది స్థానికులు అండదండలతో ఈ వేటను కొనసాగిస్తూ గోదావరి పరివాహక ప్రాంతాల్లో నివాసం ఉంటూ అర్ధరాత్రి సమయంలో (చీర మీను అలివి) వేసి టన్నుల కొద్ది చేపలను పట్టి గండి పోచమ్మ ఆలయం వద్దకు బోట్లపై తీసుకువచ్చి ట్రాక్టర్లపై పురుషోత్తపట్నం తరలించి చిన్న చేపను పేకింగ్ చేసి బయట ప్రాంతాలకు తరలిస్తున్నారు. అదేవిధంగా సీడు-ఫీడు గోదావరి గట్లపై పారవేస్తూ నదిలో మత్స్య సంపదను ధ్వంసం చేస్తున్నారు. ఇలా అయితే రాబోయే రోజుల్లో ఎటువంటి సీడు గాని ఫీడు గాని లేకుండా గోదావరి నది ద్వాంసం అవుతుందని వాదించినా పట్టించుకోని పరిస్థితి.. కోట్ల రూపాయల్లో ఈ వ్యాపారం జరుగుతుందనీ ఏదేమైనా మత్స్యశాఖ వారు విధించిన నియమ నిబంధనలకు వ్యతిరేకంగా చిన్న కన్నుల వలలను(చీర మెను అలివి వలలు) ఉపయోగించి మత్స్య సంపదను నాశనం చేస్తున్న వారిని రాష్ట్ర మత్స్యశాఖ నియమ నిబంధన ప్రకారం చర్యలు తీసుకుని పోలవరం నిర్వశిత 44 గ్రామాల మత్స్యకారులకు గోదావరి నది నందు చేపలు పట్టుకొనుటకు లైసెన్సు కలిగి వున్నారని కనుక వారికీ న్యాయం చేయాలనీ పలువురు మత్స్యకారులు గిరిజనులు కోరుతున్నారు.

### హెచ్పిసిఎల్ గ్యాస్ ప్లాంట్లో లారీ డ్రైవర్ రోడ్డు ప్రమాదం

**వ్యక్తికి తీవ్ర గాయాలు**



**తూర్పుగోదావరి/ గోకవరం ఫిబ్రవరి 22 సూర్య న్యూస్:** వీర లంకపల్లి ఆర్ అండ్ బి రహదారి పై హెచ్పిసిఎల్ గ్యాస్ ప్లాంట్ వద్ద శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. వివరాలు ఇలా ఉన్నాయి. హెచ్పిసిఎల్ గ్యాస్ ప్లాంట్లో లారీ డ్రైవర్ గా పనిచేస్తున్న పి .సాయి బాబా అనే వ్యక్తి మోటర్ బైక్ పై రాజమండ్రి వెళుతుండగా రాజమండ్రి నుంచి వస్తున్న కారు ఢీకొనడంతో సాయిబాబా తీవ్రంగా గాయపడ్డాడు. ఈ ప్రమాదంలో సాయిబాబా కాలుకు, తలకు తీవ్ర గాయాలైనట్లు తెలియ వచ్చింది. బాధితుని తక్షణమే వైద్య సాయ నిమిత్తం రాజమండ్రి తరలించినట్లు సమాచారం..

# అంగన్ వాడి కేంద్రాలకు తాళాలు

**అంగన్వాడీ సూపర్ వైజర్స్ పర్యవేక్షణ శూన్యం**

**మహబూబాబాద్ ఫిబ్రవరి 22 సూర్య న్యూస్:** బయ్యారం మండల పరిధిలో గల పలు అంగన్ వాడి కేంద్రాలు నామ మాత్రంగా విధులు నిర్వహింసిస్తున్నారని, సెంటర్ లలో ఆయాలతో విధులు నిర్వహిస్తూ, టీచర్లు వారి స్వంత పనుల్లో నిమగ్నమై పోతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. మండలంలో 29 పంచాయతీ పరిధిలో 90 మిని, మెయిన్ అంగన్ వాడి సెంటర్ లలో టీచర్లు విధులు నిర్వహిస్తున్నారు. శనివారం కాచపల్లి పంచాయతీ పరిధిలోని మొట్ల గూడెం,కోయ గూడెం,చొక్లా తండ,సోమ్లా తండా,పాప్లి తండ పంచాయతీ పరిధిలో చుంచుబంధం తండా మిని అంగన్ వాడి కేంద్రాలకు శనివారం తాళాలు వేసి ఉన్నాయి. కిష్టాపురం అంగన్ వాడి కేంద్రంలో అంగన్వాడి టీచర్ విధులకు హాజరు కాకుండా ఆయాలతో మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పిల్లలకు పౌష్టికాహారం ఇస్తూ విద్యాబుద్ధులు







నేర్పుటకు అంగన్వాడీ సెంటర్స్ ఏర్పాటు చేశారు,దీనితో మండలంలో అంగన్వాడీ సెంటర్ లపై సూపర్వైజర్ల పర్యవేక్షణ లేకపోవడంతో అంగన్వాడీ కేంద్రా ల్లోని టీచర్లు,ఆయాలు విధులు సక్రమంగా నిర్వహించడం లేదని ఆరోపణలు ఉన్నాయి. అంగన్వాడి టీచర్లు వారి సొంత గ్రామాలలో మొక్కుబడిగా విధులు నిర్వహిస్తూ వారి సొంత పనులు నిర్వహిస్తున్నట్లు విద్యార్థులు తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. దీనిపై మండల అంగన్ వాడి సూపర్ వైజర్ కు ఫోన్ చేయగా వారు అందుబాటులో లేరు. దీనిపై మహబూబాబాద్ జిల్లా అంగన్ వాడి సిడిపిఓ శిరీష ను వివరణ కోరగా అంగన్ వాడి టీచ్చర్లు సూపర్ వైజర్ లకు ముందస్తు సమాచారం లేకుండా,అంగన్ వాడి కేంద్రాలకు తాళాలు వేస్తే సూపర్ వైజర్, టీచర్లకు మెమో జారి చేస్తామని తెలిపారు. దీనిపై మండల సూపర్ వైజర్ లకు ఫోన్ చేసి పూర్తి సమాచారం తీసుకొని బాధ్యులపై తదుపరి చర్యలు తీసుకుంటానని తెలిపారు.

# జర్నలిస్టులపై కక్ష్య సాధింపు చర్యలు అపాలి

**నిజాలను నిర్భయంగా రాసే జర్నలిస్టులపై అక్రమ కేసులు పెరిగిపోతున్నాయి**

**ఇది ప్రజాస్వామ్యానికి పెను ప్రమాదం**

**జర్నలిస్టులపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేయాలి**

**జిల్లా ఎస్పీకి విన్నవించిన ఏపీయూడబ్ల్యూజే నేతలు**

**ఏపీయూడబ్ల్యూజే 2025 డైరీ ని ఆవిష్కరించిన ఎస్పీ విక్రాంత్ పాటిల్**

**కర్నూలు ఫిబ్రవరి 22 సూర్య న్యూస్ :** నిజాలను నిర్భయంగా రాసే జర్నలిస్టులపై కొంతమంది పోలీసు అధికారులు కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఐజేయూ



జాతీయ సమితి సభ్యులు కొండప్ప, కే నాగరాజు, ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఏపీయూడబ్ల్యూజే) జిల్లా అధ్యక్షుడు ఈ.ఎన్.రాజు, ప్రధాన కార్యదర్శి కే శ్రీనివాస్ గౌడ్, కోశాధికారి అంజి, జిల్లా సహాయ కార్యదర్శి శివ రాజ్ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు మధు, సీనియర్ నాయకులు అశోక్ గౌడ్ అన్నారు. పత్తికొండ లో పేకాట పెరిగిపోతుందని వార్తలు రాసిన జర్నలిస్టులను టార్గెట్ చేసి వివిధ కారణాలతో కేసులు నమోదు చేయడంపై శనివారం జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ను కలసి వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. పత్తికొండ లో నాలుగు నెలల క్రితం జోరుగా పేకాట జరుగుతోందని కొంత మంది రిపోర్టర్లు కథనాలు రాశారన్నారు. అయితే మనసులో ఉంచుకొని స్థానిక పోలీసులు ఒక్కొక్క జర్నలిస్టు పై కేసు నమోదు చేస్తున్నారని అన్నారు. 5 రోజుల క్రితంసాలు రంగడు అనే హంస వాయిస్ దినపత్రిక రిపోర్టర్ మూడేళ్ల క్రితం ఓ వ్యక్తికి బ్యాంక్ ద్వారా ఇంటి లోన్ మంజూరు చేయిస్తే.. ఇప్పుడు రూ.2 లక్షలు డ్రా చేసుకొని వాడుకున్నారని ఫిర్యాదు చేయించడం, పోలీసులు వెంటనే కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. కేవలం పేకాట పెరిగి పోయిందని, ఓ పోలీసులు అధికారి అండదండలు అందిస్తున్నారని వార్తలు రాసినందుకు మనసులో పెట్టుకొని ఇలా కేసులు నమోదు చేస్తున్నారని అన్నారు. అంతేకాక మరో ముగ్గురు జర్నలిస్టులు కూడా ఉన్నారని, వారిపై కూడా కేసులు నమోదు చేస్తామని పోలీసులు చెబుతున్నారని ఎస్పీ దృష్టికి తీసుకువచ్చారు. జర్నలిస్టుల మీద నమోదు అయినా కేసులపై పూర్తి స్థాయిలో విచారించి న్యాయం చేయాలని కోరారు. వార్తలు రాసే ప్రతి జర్నలిస్టు పై కేసులు పెడితే నిజాలను నిర్భయంగా వెలుగులోకి తీసుకువచ్చే పరిస్థితి ఉండదన్నారు. కనుక వార్తలు స్వేచ్ఛగా రాసే పరిస్థితి కల్పించాలని కోరారు.

**ఏపీయూడబ్ల్యూజే 2025 డైరీని ఆవిష్కరించిన ఎస్పీ:** ఆంధ్ర ప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఏపీయూడబ్ల్యూజే) 2025 డైరీని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆవిష్కరించారు. జర్నలిస్టులు అంతా ఐక్యంగా ఉండాలని సూచించారు. జర్నలిస్టులకు ఏ సమస్య వచ్చినా నేరుగా వచ్చి కలవచ్చు అన్నారు. పోలీసులు తప్పకుండా జర్నలిస్టులకు అండగా ఉంటారని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీఐ లు గౌస్, శ్రీనివాస్ నాయక్, 99టీవీ స్టాఫ్ రిపోర్టర్ మస్తాన్, భాస్కర్, సిరిగిరి మద్దిలేటి, గుండ్ల మల్లపురం మధు, వీడియో జర్నలిస్టు దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉయ్యాలవాడ నరసింహా రెడ్డి వర్ధంతి

**గుంతకల్లు/గుత్తి ఫిబ్రవరి 22 సూర్య న్యూస్ :** పట్టణంలో ని శ్రీసాయి కళాశాలలో వేమన కమిటీ ఆధ్వర్యంలో ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ



సందర్భంగా వక్తలు మాట్లాడుతూ తొలి స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి అన్నారు. బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా పోరాటంచేసి దేశం కోసం ఎన్నోపోరాటలు చెసి స్వతంత్ర సంగ్రామంలో రాయలసీమ యువతకి మార్గదర్శనం చేశారన్నారు. తన కొన ఊపిరి వరకు దేశంకోసం పోరాటాలు చేసి చివరకు బ్రిటీషువాళ్ళ అక్రమ నిర్బంధం చేసి ఉరిశిక్ష విధించారు. కనుక ఇంతటి పొరట యోధుడి జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చాలన్నారు. ప్రతి సంవత్సరం ప్రభుత్వంమె ఆయన జయంతి వర్ధంతి వేడుకలు జరిపి సెలవుదినంగా ప్రకటించాలన్నారు. త్వరలోనే నరసింహారెడ్డి విగ్రహాన్ని నెలకొలెపుతాం అన్నారు. ఈ కార్యక్రమంలో వేమన కమిటీ రాయలసీమ విమోచన సమితి అధ్యక్షుడు వై.రాజశేఖర్ రెడ్డి, వేమన కమిటీ గౌరవ అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి ,జయరామిరెడ్డి, ప్రిన్సిపాల్ సుంకన్న,పెద్దన్న,నూర్జహాన్, శ్రీలక్ష్మి, సీతారామిరెడ్డి ,హరినాథ్ రెడ్డి, సుభాష్ రెడ్డి ,విష్ణు ,వర్షన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### సోలార్ కంపెనీలతో ప్రభుత్వం కుదుర్చుకున్న

# ఒప్పందాన్ని రద్దు చేయాలి

**రైతులకు మోసపూరిత ఒప్పందంతో సోలార్ కంపెనీల పన్నాగం**

**ఆలూరు (రూరల్) ఫిబ్రవరి 22 సూర్య న్యూస్:** సోలార్ కంపెనీలతో ప్రభుత్వం కుదుర్చుకున్న ఒప్పందాన్ని వెంటనే రద్దు చేయాలని అలాగే కారు చౌకగా రైతుల భూములను కొట్టేసిన





సోలార్ కంపెనీల ఒప్పందాన్ని కూడా రద్దు పరచి రైతులకు సోలార్ కంపెనీలకు మధ్య ప్రభుత్వమే మధ్యవర్తిత్వాన్ని వ్యవహరించాలని రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆలూరు లోని జ్యోతి బస్సు భవన్లో మీడియా సమావేశంలో ఏపీ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కే ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ రాయలసీమ జిల్లాల్లోని సోలార్ కంపెనీలతో ప్రభుత్వం ఏర్పరచుకున్న ఒప్పందాన్ని రద్దు చేస్తూ రైతులకు సరైన ధరలతో నేటి మార్కెట్ ధరలకు అనుగుణంగా రైతులకు నష్టపరిహారాన్ని చెల్లించి సోలార్ కంపెనీలు తమ ఒప్పందాన్ని కుదుర్చుకోవాలని వారు అన్నారు. ముఖ్యంగా ఆలూరు నియోజకవర్గంలో ఆస్పరి జొహరాపురం మొలగవల్లి ముద్దనగేరి హొాలగుంద తదితర ప్రాంతాలలో రైతు సంఘం రాష్ట్ర జిల్లా బృందం పర్యటించి సోలార్ కంపెనీలు రైతులతో సేకరిస్తున్న భూముల కొనుగోలు లీజు ఒప్పందాలపై రైతులను అడిగి తెలుసుకున్నామని ఇందులో సోలార్ కంపెనీలు కర్నూలు నంద్యాల అనంతపురం సత్యసాయి కడప జిల్లాలలో సోలార్ ప్రాజెక్టు నిర్మాణం కోసం కుదుర్చుకున్న ఒప్పందం వెనకాల కంపెనీలకు మేలు చేసేందుకు గాను రైతులకు లబ్ధి చేకూర్చే ఆలోచన ప్రభుత్వం చేయలేదని మండిపడ్డారు. కరువు ప్రాంతంలో ఉన్న ఆలూరు నియోజకవర్గంలోని ఆరు మండలాలలో సోలార్ కంపెనీల ద్వారానైనా రైతులకు మంచి జరుగుతుందన్న ఆశ ఉంటే ప్రభుత్వం 11 నెలలు కౌలు ఒప్పందాన్ని పెట్టి సోలార్ కంపెనీకి రైతుకు 30 సంవత్సరాలు లీజు ఒప్పందాన్ని కుదుర్చుకోవడం ఏమిటని ప్రశ్నించారు. అందుకే సోలార్ ఓపెన్ దాన్ని రద్దు పరచి రైతులకు మేలు కలిగేలా తిరిగి ప్రభుత్వమే మధ్యవర్తిత్వాన్ని చేకూర్చి రైతులకు మేలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం నాయకులు జి రామకృష్ణ సహయ కార్యదర్శి హనుమంతు సూరి ఈరన్న ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

# మయూర వాహనంపై మల్లన్న వైభవం

**శ్రీగిరిలో ఆధ్యాత్మికంగా సాగుతున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు**

**స్వామిఅమ్మవార్లను దర్శించుకుని పరవశించిన భక్తులు..టీటీడీ తరుపున మల్లన్నకు పట్టువస్త్రాల సమర్పణ**

**నేడు రావణవాహన సేవలో దర్శనమివ్వనున్న స్వామిఅమ్మవార్లు**

**శ్రీశైలం(దేవస్థానం) ఫిబ్రవరి 22 సూర్య న్యూస్ :** శ్రీగిరి క్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో నాల్గవరోజు శనివారం రోజున శ్రీభ్రమరాంబా సమేత మల్లికార్జునుడు మయూర వాహనంపై ఊరేగుతూ భక్తులకు



దర్శనమిచ్చారు. ముందుగా ఉభయ దేవాలయాల ప్రాంగణంలోని అలంకార మండపంలో మయూర వాహనాన్ని సుగంధ పుష్పాలతో ముస్తాబు చేశారు. ఆనంతరం స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను తోడ్కొనివచ్చి మయూర వాహనంపై ఆశీనులను చేశారు. ఉభయ దేవాలయాల ప్రధాన అర్చకులు, వేదపండితులు ఆర్చనలు, ప్రత్యేక హారతులు ఇచ్చారు. మయూర వాహన సేవ పూజా కార్యక్రమంలో దేవస్థాన ఈఓ ఎం. శ్రీనివాసరావు దంపతులు పాల్గొన్నారు. స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను మంగళవాయిద్యాలు, కళాకారుల సంగీత, జానపద నృత్యాల నడుమ ఆలయ ప్రదక్షిణ చేయించారు. ఆలయంలోని పరివార దేవతామూర్తులకు ప్రత్యేక పూజారికాలు నిర్వహించి గ్రామోత్సవానికి తరలించారు. గంగాధర మండపం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి క్షేత్రపుర వీదుల్లో గ్రామోత్సవం జరిపారు. గ్రామోత్సవంలో నాదస్వరం, కోలాటం, చెక్కభజన, రాజభటులవేషాలు, కేరళ చండీమేళం, కొమ్ముకొయ్య నృత్యం, ముంబాయ్ డోల్ థేష్, విళక్కు, స్వాగత నృత్యం, వీరభద్రడోలు కుణిత, జాంజ్ పథక్ ( కర్ణాటక డోలు) కాళికా నృత్యం, జానపద పగటి వేషాలు, నందికోలు సేవ, గొరవనృత్యం, తప్పెటచిందు, బీరప్పడోలు, నందికోలసేవ, డమరుకం, చిడతలు, శంఖం, పిల్లనగ్రోవి. డోలు విన్యాసం, గిరిజన చెంచు నృత్యం తదితర కళారూపాలను గ్రామోత్సవంలో కళాకారుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

**శ్రీశైలంలో నేడు..**మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం శ్రీభ్రమరాంబా మల్లికార్జున స్వామిఅమ్మవార్లకు రావణవాహన సేవ నిర్వహిస్తారు. అనంతరం గ్రామోత్సవం నిర్వహిస్తారు.

# సంపూర్ణ సురక్ష కేంద్రం ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంపు

**మహబూబాబాద్ ఫిబ్రవరి 22 సూర్య న్యూస్:** మండల పరిధిలో గల గంధం పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,కొత్తపేట సబ్ సెంటర్ పరిధిలోని నామాలపాడు, సమ్మక్క సారక్క టెంపుల్ ఆవరణంలో సంపూర్ణ సురక్ష కేంద్రం వారి ఆధ్వర్యంలో మేనేజర్ రమేష్ అధ్యక్షతన మెగా హెల్త్ క్యాంపు నిర్వహించారు. జిల్లా హెచ్ఐవి, ఎయిడ్స్, టీ బి ,ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ విజయకుమార్ మాట్లాడుతూ, దాదాపు 284 మందిని ఓపి చూశారు. ఇందులో అందరికీ జనరల్ చెకప్ తో పాటు బీపీ షుగర్, చెవి ముక్కు గొంతు, స్త్రీ వైద్య నిపుణులచే స్త్రీలను కూడా పరీక్షలు చేయడం జరిగింది, అదేవిధంగా కంటి సంబంధించిన ఐస్క్రీనింగ్, చెవి ముక్కు గొంతు పరీక్షలు కూడా చేయడం జరిగింది, రెండు వారాల నుంచి దగ్గు ఉన్న వాళ్ళందరికీ,






క్షయ వ్యాధికి సంబంధించిన తెమడ పరీక్ష తీసుకోవడం జరిగింది, హెచ్ఐవి,ఎయిడ్స్, సుఖలైంగిక వ్యాధుల పై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ శ్రవణ్ కుమార్,స్త్రీ వైద్య నిపుణులు డాక్టర్ కీర్తి,డాక్టర్ సతీష్,డాక్టర్ ఉస్మాన్, డాక్టర్ సాగర్, డాక్టర్ వరుణ్, డాక్టర్ శివ, డాక్టర్ పృథ్వి,, హెల్త్ ఎడ్యుకేటర్స్ కెవి రాజు,పురుషోత్తం సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ,దిశా క్లస్టర్ ఆఫీసర్ సారయ్య సంపూర్ణ సురక్ష కేంద్ర మేనేజర్ రమేష్ ఎన్ టి ఈ పి కోఆర్డినేటర్ నీలిమ శ్వేత, అశోక్,ఐసీటీసీ కౌన్సిలర్ రమేష్ ఎల్ టీ రమేష్, నూతన్, ఫార్మసిస్ట్ ప్రసాద్ సూపర్వైజర్ కృష్ణ చైతన్య, శ్రీ సత్య లైన్స్ ఐ హాస్పిటల్స్ సహాయ సహకారంతో, ఉచిత కంటి పరీక్షలు చెసి రోగులకు ఉచిత మందులు పంపిణీ చేశారు.